తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విజయవాడ
epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
30-11-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 299 పేజీలు: 10+4 వెల: 8.00

ఫాలుల్ సర్ వరపటీపల్లె వెట్స్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

# ఇక 3 ప్రాంతీయ జోన్లు

## రాష్ట్రంలోని మూడు ప్రాంతాల అభివృద్ధికి సమప్రాధాన్యం

## సిఆర్‌డిఎ అధికారులపై వస్తున్న ఫిర్యాదులపై తగిన చర్యలు

## గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తయ్యేలా కృషి

## మీడియాతో సిఎం చంద్రబాబు




**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధి సమాంతర ప్రాధాన్యతను ఇస్తున్నట్లు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.ఇందుకు అనుగుణంగా 3 ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తామని శనివారం నాడు మీడియాతో సీఎం ఇష్టాగోష్టి నిర్వహించారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తు న్నామని స్పష్టం చేశారు. రాజధాని రైతులంతా ఇక ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కింద అంతా ఒకే జేఏసీగా ఏర్పడితే వారితో సంప్ర దిస్తూ అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థికమంత్రికి వివరించామని, కేంద్రంతో చర్చించి నిర్ణయం తీసుకుం టామన్నారని తెలిపారు. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశల వారీగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లే రాజధాని రైతుల నుంచి సిబ్బంది డబ్బులు అడిగితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సీఆర్డీఏ అధికారులు, సిబ్బందిపై వస్తున్న ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలి పారు. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. త్వరలోనే ఆ దిశగా కార్యచరణ రూపొందిస్తామని ప్రకటించారు. రైతు సమస్యల పరిష్కారంలో తొలుత కొంత గ్యాప్ వచ్చిందని, అయితే తనతో సమావేశం తర్వాత అన్నింటిపైనా స్పష్టత వచ్చిందని వెల్లడించారు. రైతులు కూడా ఆనందంగా ఉన్నారన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలపై రైతులకు వివరించినట్లు చెప్పారు. మునిస్పాలిటీగా అమరావతి మిగిలిపో కుండా మహానగరంగా అభివృద్ధి చెందితే ఎలాంటి ఫలితాలు ఉం టాయో రైతులు అర్థం చేసుకున్నారన్నారు. త్రిసభ్య కమిటీ నిరం తరం రైతులతో సంప్రదింపులు జరుపుతోందన్నారు. రాజధాని అబి వృద్ధి ఇక అన్ స్టాపబుల్ అని స్పష్టం చేశారు. రాజధాని చుట్టపక్కల ప్రాంతాల్లో లేఅవుట్లకు అనుమతుల సమస్యను త్వరలోనే పరిష్కరి స్తామన్నారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు చేరుకున్న సీఎం ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అలాగే కొందరికి అక్కడి కక్కడే పరిష్కారాలు చూపారు. సీఎంకు వినతులు ఇచ్చేం దుకు భారీగా ప్రజలు తరలివచ్చారు. దీంతో ఎవరికీ >>2

# దక్షిణ కోస్తా, సీమలో భారీ వర్షాలు

## నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు రెడ్ అలర్ట్



తుఫాన్ కదలికలపై వాతావరణశాఖ విడుదల చేసిన సాంకేతిక చిత్రం

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలోని శ్రీలంక తీరంలో ఏర్పడిన దిత్వా తుపాను ఉత్తర వాయువ్య దిశగా వేగంగా కదులుతోంది. ప్రస్తుతం ట్రికోమలికి వాయువ్యంగా 80 కి.మీలు, పుదుచ్చేరికి దక్షిణ ఆగ్నేయంగా 330 కి.మీలు, చెన్నైకి దక్షిణంగా 430 కి.మీల దూరంలో కేంద్రీకృతమై ఉంది. తుపాను ప్రభావంతో రాగల 24గంటల్లో దక్షిణ కోస్తాలో నెల్లూరు, రాయలసీమలోని చిత్తూరు, కడప జిల్లాలు ఆకస్మిక వరదల హెచ్చరికలు జారీ చేశారు.తుఫాను ప్రభా వంతో రాబోయే మూడు రోజుల్లో ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమ లోని కొన్ని ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముందని, >>2

### సిఎస్ విజయానంద్ పదవీ కాలం

## 3నెలలు పొడిగింపు

**విజయవాడ,నవంబరు 329,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పదవీ కాలాన్ని మరో మూడు మాసాలు పొడిగించారు. అనగా 2026 ఫిబ్ర వరి 28 వరకూ పొడిగించేందుకు కేంద్రం ప్రభు త్వం ఆమోదం తెలిపింది.వాస్తవానికి ఈనెల 30న సిఎస్ విజయానంద్ పదవీ విరమణ చేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆయన పదవీ కాలాన్ని >>2

**2026 మార్చి నుంచి కొత్త సిఎస్‌గా సాయిప్రసాద్** 2లో


శనివారం కొలంబోలో భారీ తుఫాన్‌తో జలమయమైన ప్రధాన రహదారులు

# 3 దేశాల్లో జల కల్లోలం

## శ్రీలంకను ముంచేసిన దిత్వా తుఫాన్

## 132 మంది మృతి, 176 మంది గల్లంతు

## థాయ్‌లాండ్‌లోను పరిస్థితి ఘోరం

## ఇండోనేసియాలో 303కు పెరిగిన మృతులు

**కొలంబో,జకార్తా,బ్యాంకాక్, నవంబరు 29:** ప్రపంచంలోని మూడుదేశాలను ప్రకృతి భీభత్సం సృష్టిస్తోంది. ద్వీపకల్పదేశం అయిన శ్రీలంకలో రోజురోజుకూ మృతులసంఖ్యపెరుగుతోంది. మొత్తం 132 మంది చనిపోగా 176 మందికిపైగా ఆచూకీ గల్లంతయిందని శ్రీలంక అధ్యక్షుడు అనురకుమార దిస్సనాయకే ప్రకటించారు. వీధులన్నీ నదీప్రవాహంలా మారి ప్రజలు అత లాకుతలం అవుతున్నారు. 15వేలకుపైగా ఇళ్లు దెబ్బతినడంతో 78 వేలమందికిపైగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన షెల్టర్లలో కాలం గడుపుతున్నారు. ప్రకృతి విలయానికి శ్రీలంకలో అపారనష్టం సంభవించడంతో పరిస్థితి రోజురోజుకూ మరింత మారుతున్నందున దేశాధ్యక్షుడు అత్యవసర పరిస్థితిని విధించారు. కుంభవృష్టి వర్షాలు వారం మొత్తం శ్రీలంకను ముంచివేయడంతో జనజీవనం అస్తవ్యస్తం అయిపోయింది. అలాగే ఇండోనేసియాలో కూడా వరదలకు 303 మంది చనిపోగా 279 మంది ఆచూకీ గల్లంతయింది. ఒక్క నార్త్ సుమత్రాలోనే 166 మందిచని పోయారు. ఇప్పటికీ 143 మంది ఆచూకీ గల్లంతయింది. పశ్చిమసుమత్రలో 90 మంది చని పోగా 85 మంది అదృశ్యం అయ్యారు. ఏస్ ప్రాంతంలోనే 47 మంది >>2








శనివారం శ్రీలంకలో వరదబాధితులను పడవలో తరలిస్తున్న దృశ్యం

# 3 దేశాల్లో జల కల్లోలం

>> చనిపోయారు. 51 మంది ఆచూకీ తెలియడంలేదని ప్రభుత్వమే నేరుగాప్రకటించింది. ఇదిలా ఉంటే థాయిలాండ్‌లోకూడా 150మందికిపైగా చనిపోయారు. ఎనిమిది దక్షిణాది ప్రాదేశికాల్లో కూడా వరదల భీభత్సం పరిగిందని ప్రభుత్వం ప్రకటించింది. సోంఖ్లా ప్రాంతంలోనే 110 మందికిపైగా చనిపోయినట్లు అదికారులు వెల్లడించారు. ఇప్పటివరకూ వరదల పీడితప్రాంతాల్లో 3.54 మిలియన్ల ప్రజానీకం దెబ్బతిన్నారని, నీటిప్రవాహాలు చాలాప్రాంతాల్లో తగ్గినప్పటికీ రాకపోకలు, విద్యుత్ సరఫరాలు నేటికీ పునరుద్ధరణ కాలేదు. గతంలో కూడా 2017లో ఏర్పడిన ప్రకృతి విలయానికి 200 మందికిపైగా చనిపోగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు.

**చెన్నై ఎయిర్‌పోర్టులో విమానాలరద్దు:** శ్రీలంకలో ఏర్పడిన ధిత్వ తుపాను భీభత్సం ప్రభావం దక్షిణభారత్‌ను తాకింది. శ్రీలంక దిత్వ రానురాను తమిళనాడు కోస్తాదిశగా మారుతున్నట్లు గుర్తించిన అధికారులు అప్రమత్తం అయ్యారు. వాతావరణపరిస్థితులు అనుకూలించకపోవడంతో 54 విమానాలను చెన్నై ఎయిర్‌పోర్టు అధికారులు రద్దుచేసారు. శ్రీలంక పరిస్థితిని పరిశీలించిన భారత్ మానవతా సాయం అందించింది. నౌకద్వారా మొత్తంనిత్యావసరాలను సరఫరాచేసింది. ఇలాంటి విపత్కరపరిస్థితిలో శ్రీలంకకు తమవంతుగా చేయూతనిస్తామని,ఆపత్‌సమయంలో ద్వీపదేశానికి అండగా నిలుస్తామని ప్రధాని మోడీ ప్రకటించారు. **శ్రీలంకలో అత్యవసర పరిస్థితి ప్రకటించిన సర్కారు:** శ్రీలంకలో మరోసారి అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. గతంలో ఆర్థిక మాంద్యం కారణంగా ఎమర్జెన్సీ విధించిన సంగతి తెలిసిందే. తాజాగా దిత్వా తుఫాన్ కారణంగా అత్యవసర పరిస్థితిని అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. దిత్వా తుఫాను కారణంగా శ్రీలంక చిగురుటాకులా వణికింది. ఈ ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటి వరకు 123 మంది మరణించగా అనేకమంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో దేశంలో అత్యవసర పరిస్థితిని శ్రీలంక ప్రభుత్వం ప్రకటించింది. వరదల వల్ల ఏర్పడిన విధ్వంసం కారణంగా తలెత్తిన అత్యవసర పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే దేశమంతటా అత్యవసర పరిస్థితి ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. శనివారం శ్రీలంకను దాటిన దిత్వా తుఫాన్ 123 మందికిపైగా ప్రాణాలను బలిగొందని, విధ్వంసం, మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లిందని ఆ దేశ అధికారులు తెలిపారు. 'దిత్వా శ్రీలంక నుండి భారత్ తీరం వైపు వెళ్లింది. ఈ క్రమంలో భారీ వర్షం, అధిక వేగంతో కూడిన గాలులు వీచాయి. ఈ తుఫాన్ కారణంగా ఇప్పటికే అనేక ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయి. ఎంతోమంది జీవనం అస్తవ్యస్తంగా మారింది' అని వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ అతుల కరుణనాయకే మీడియాతో తెలిపారు. ఇదే సమయంలో విపత్తు నిర్వహణ కేంద్రం (డిఎంసి) శనివారం ఓ ప్రకటనలో పలువిషయాలు వెల్లడించింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయని తెలిపింది. 43వేల మందికిపైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని డిఎంసి జనరల్ డైరెక్టర్ సంపంత్ తెలిపారు. పోలీసులు, అధికారులు రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. వందల మందిని తాత్కాలిక పునరావాసాలకు తరలించామని డిఎంసి జనరల్ డైరెక్టర్ వెల్లడించారు.



శనివారం శ్రీలంకలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న ఆపత్కాల బృందాలు

## దిత్వా తుఫాను నేపథ్యంలో హోం మంత్రి అనిత సమీక్ష

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** దిత్వా తుఫాను కారణంగా ఆస్తి, ప్రాణ నష్టాలు జరుగకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. తుఫాను తీవ్రతను బట్టి ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలర్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాలన్నారు. రేపు, ఎల్లుండి ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్ష సూచన ఉందని హోంమంత్రికి అధికారులు వివరించారు. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లతో అనిత ఫోన్లో మాట్లాడారు. ముందస్తు



దిత్వా తుఫాను తాజా పరిస్థితులపై అధికారులను ఆరా తీస్తున్న హోంమంత్రి అనిత

జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులకు, ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కంట్రోల్ రూమ్‌లను 24/7 కొనసాగించాలని ఆదేశించారు. విపత్తుల సంస్థ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రందించాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళల్లో ఉండే వారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు.అవసరమైతే ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. విరిగిన చెట్లు తొలగించడం , విద్యుత్తు అంతరాయం జరిగితే పునరుద్ధరణ పనులు వెంటనే జరిగేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్నపుడు వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని హోంమంత్రి సూచనలు చేశారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బలమైన ఈదురుగాలుల వీచేప్పుడు చెట్లు, హోర్డింగ్స్ వద్ద ఉండవద్దని ప్రజలు హోంమంత్రి అనిత కీలక సూచనలు చేశారు.

## దేశానికే ఓ దిక్సూచి సంజీవని ప్రాజెక్టు

### ఏప్రిల్ 1 నుంచి యూనివర్సల్ హెల్త్ పాలసీ అమల్లోకి

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజారోగ్యంలో సంజీవని ప్రాజెక్టు దేశానికే ఓ దిక్సూచి వంటిదని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.మెడికల్ కాలేజీలను పీపీపీ పద్దతిన చేపడుతున్నా, పర్యవేక్షణ, అజమాయిషీ మాత్రం ప్రభుత్వం చేపడుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పేదలకు ఉచితంగా మెరుగైన సేవలు అందించేందుకు మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడుతున్నట్టు వెల్లడించారు.కుప్పంలో పైలట్ గా అమలు చేస్తున్న డిజినెర్వ్ సెంటర్ సంజీవని ప్రాజెక్టు రాష్ట్రానికి ఓ గేమ్ చేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైద్యారోగ్య రంగంలో దేశం మొత్తానికి ఓ దిక్సూచిగా ఈ ప్రాజెక్టు నిలిచే అవకాశం ఉంటుందని అన్నారు. డిజిటల్ హెల్త్ రికార్డులను ద్వారా ప్రజారోగ్యాన్ని పర్యవేక్షిస్తామని అన్నారు. ప్రస్తుతం కుప్పంలో పైలట్ గా చేస్తున్న సంజీవని ద్వారా 3.38 లక్షల మందికి సంబంధించిన ఆరోగ్య వివరాలను సేకరించాలని సూచించారు. కుప్పంలో రిజిస్టర్ అయిన ప్రజలకు పరీక్షలు నిర్వహించి వ్యాధుల ప్రొఫైల్స్ ను సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

## 3నెలలు పొడిగింపు

>> మరో మూడు మాసాలు అనగా డిశంబరు 1నుండి 2026 ఫిబ్రవరి 28వ తేదీ వరకు పొడిగిస్తూ కేంద్ర డిపార్టుమెంట్ ఆఫ్ పెర్సనల్ అండ్ ట్రైనింగ్ (డిఓపిటి) ఈమేరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసింది. వివాదాలకు తావులేని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ గుర్తింపు పొందారు.

## 2026 మార్చి నుంచి కొత్త సిఎస్‌గా సాయిప్రసాద్

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ నూతన సీఎస్‌గా జి.సాయిప్రసాద్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. 2026 మార్చి ఒకటో తేదీ నుంచి సాయిప్రసాద్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత సీఎస్ కె. విజయానంద్ పదవీకాలాన్ని మరో మూడు నెలలు (మార్చి 28, 2026) పొడిగిస్తూ ఉత్తర్వులు ఏపీ సర్కార్.జారీ చేసింది,ఈ మేరకు జీవో నంబర్ 2230ను విడుదల చేసింది ప్రభుత్వం. పదిమంది డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు జీవో ఆర్టీ నెంబర్ 2228 సిఎస్ విజయానంద్ జారీ చేశారు.

### కేబినెట్‌లో తప్పుడు ప్రెజెంటేషన్

## మున్సిపల్ సెక్షన్ అధికారి సస్పెన్షన్

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** మంత్రిమండలి సమావేశానికి తప్పుడు సమాచారమిచ్చిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖసెక్షన్ ఆఫీసర్ కె.విజయ్‌కుమార్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. శుక్రవారం నాటి క్యాబినెట్ ఎజెండాలో నగరాలు,పట్టణాల్లో హోర్డింగ్‌ల ప్రదర్శనకు లైసెన్సులు తప్పనిసరి చేస్తూ సవరించిన నిబంధనలు చర్చకు రావాలి. ఇందుకు బదులుగా సెక్షన్ ఆఫీసర్ నిర్లక్ష్యం,భాధ్యతారాహిత్యం కారణంగా మరో ప్రెజెంటేషన్ వచ్చింది.దీనిపై సిఎంతో పాటు మంత్రుల తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. తప్పు జరిగిన విషయాన్ని గుర్తించిన ఉన్నతాధికారులు సవరించిన నిబంధనల వివరాలను అప్పటికప్పుడు మళ్ళీ మంత్రిమండలి ముందు పెట్టి ఆమోదం పొందారు. విజయ్‌కుమార్ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణించి, విధుల్లోంచి సస్పెండ్ చేస్తున్నట్లు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఆదేశాలిచ్చారు.

## శ్రీలంకలో చిక్కుకున్న తెలుగు పర్యాటకులను రప్పించేందుకు మంత్రి లోకేష్ చర్యలు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీలంకలో దిత్వాతుపాను ప్రభావంతో చిక్కుకున్న తెలుగు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమను భారత్‌కు తీసుకురావాలంటూ ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏడు రోజుల పర్యటన నిమిత్తం 25 మంది తెలుగు ప్రజలు శ్రీలంక వెళ్లారు. శ్రీలంకలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఏపీ ప్రజలు లోకేశ్‌కు తెలిపారు. దీంతో కొలంబోలో చిక్కుకున్న తెలుగువారిని ఆంధ్రప్రదేశ్ కు రప్పించేందుకు విద్య, ఐటీ శాఖ శాఖల మంత్రి నారా లోకేశ్ చర్యలు చేపట్టారు. కొలంబో, చెన్నై అధికారులతో తక్షణ సమన్వయం చేసి, చిక్కుకున్న ప్రయాణికులకు అవసరమైన సహాయాన్ని అందించాలని ఆదేశించారు. ప్రయాణికులు సురక్షితంగా, త్వరితగతిన స్వదేశానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని తన కార్యాలయానికి స్పష్టం చేశారు. తెనాలి, హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, విశాఖ నుంచి 25 మంది బృందం కొలంబో వెళ్లింది. వెంటనే స్పందించిన లోకేశ్ చర్యలు చేపట్టారు.

## విజయవాడ నుంచే త్వరలో తొలి వందే భారత్ స్లీపర్ రైలు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** భారత్ రైల్వే శాఖ వందే భారత్ ట్రైన్ స్లీపర్ వెర్షన్‌ను విజయవాడలో ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టబోతుంది. ట్రయల్స్ అనంతరం సీట్లు, బోగీలకు సంబంధించి పలు మార్పులను చేశారు. ఈ రైళ్ల విజయవాడ డివిజన్ మీదుగా నడిపేందుకు అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. ముందుగా రద్దీ ఎక్కువగా ఉండే విజయవాడ సికింద్రాబాద్, విజయవాడ విశాఖకు తొలి రైళ్లు నడపనున్నారు. అన్నీ అనుకూలిస్తే డిసెంబర్‌లో ప్రారంభించేందుకు రైల్వే శాఖ సన్నాహాలు చేస్తోంది. చెన్నై సెంట్రల్ విజయవాడ మధ్య నడుస్తున్న వందే భారత్ (నంబరు 20677/20678) రైలును నరసాపురం వరకు పొడిగిస్తూ రైల్వే బోర్డు ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. త్వరలో ఈ సర్వీసు మొదలుకానుంది. ప్రస్తుతం చెన్నై సెంట్రల్‌లో ఉదయం 5.30 గంటలకు బయలుదేరే వందే భారత్ రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి స్టేషన్ల మీదుగా విజయవాడకు 12.10కి చేరుతోంది. పొడిగించిన సర్వీసు 11.45 గంటలకు విజయవాడకు చేరుకొని, అక్కడి నుంచి 11.50కి బయల్దేరి మధ్యాహ్నం 12.25కుగుడివాడ, 1.30కి భీమవరం, 2.10కి నరసాపురం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 2.50 గంటలకు నరసాపురంలో బయలుదేరి 3.20కి భీమవరం, 4.10కి గుడివాడ, 4.50కి విజయవాడకు చేరుతుంది.



శనివారం ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న సిఎం చంద్రబాబు

# ఇక 3 ప్రాంతీయ జోన్లు

>>ఎలాంటి ఇబ్బంది లేకుండా కార్యాలయ సిబ్బంది సీటింగ్ ఏర్పాటు చేశారు. సీఎం చంద్రబాబుఎంతో ఓపిగ్గా ఒక్కొక్కరి వద్దకు వెళ్లి సమస్య తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలపై రైతులకు వివరించానన్నారు. అమరావతి నగర విస్తరణకు ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతోంది. దీని కోసం ఇప్పటికే కొన్ని గ్రామాలనుంచి భూసమీ కరణ చేసింది. తొలిదశలో 29 గ్రామాల నుంచి భూమిని సమీకరించగా తాజాగా మరో సారి ప్రభు త్వం దీనిపై కీలక నిర్ణయం తీసుకుంది. మరోసారి అమరావతికి దగ్గరగా ఉన్న 7 గ్రామాల పరిధిలో భూసమీకరణకు ప్రణాళిక రూపొందించింది. మొత్తం 16,666 ఎకరాల భూమిని సేకరించ నుంది.రెండో విడతలో సేకరించిన భూములలో ప్రధా నమైనవి నిర్మించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అవి అంత ర్జాతీయ విమానాశ్రయం, రైల్వేస్టేషన్, రైల్వేలైన్ నిర్మాణాలు చేయనున్నారు. వీటన్నింటికి మార్గం సుగమమైంది. దీనితోపాటు రాజధాని ప్రాంతంలో నిర్మిస్తున్న ఉత్తరదక్షిణం, తూర్పు, పడమర రహదారులు ఇన్నర్‌రింగ్‌రోడ్డుతో అనుసంధానం కానున్నాయి. అమరావతి నగర పరిధి విస్తరిస్తుండటం వల్ల పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలకు భూముల కేటాయింపుకు స్థలాలు అందు బాటులోకి రానున్నాయి. దీని వల్ల పెట్టుబడులు పెట్టడానికి వ్యాపా రవేత్తలు ముందు కొస్తున్నారు. అదేవిధంగా రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలతో పాటు ఉపాధి అవకాశాలు పెరగుతాయని చర్చ జరుగుతోంది. ఈ విధంగా అమరావతిని నవ్యాంధ్ర రాజధానిగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది.

## సాంకేతిక లోపం వల్ల మొరాయించిన ఇండిగో విమానం





**రేణిగుంట, నవంబరు 29 ప్రభాతవార్త:** రేణిగుంట విమానాశ్రయం నుండి మధ్యాహ్నం 11.45 నిమిషాలకు హైదరాబాద్ వెళ్లవలసిన ఇండిగో విమానం శనివారం సాంకేతిక లోపం వల్ల మొరాయించడంతో టేక్ ఆఫ్ కాలేదు. హైదరాబాద్ నుండి మధ్యాహ్నం ఇండిగో విమానం రేణిగుంటకు చేరుకుంది. తిరిగి 179 మంది ప్రయాణికులను ఎక్కించుకొని టేక్ ఆఫ్ అవుతున్న సమయంలో సాంకేతిక లోపం ఏర్పడడంతో రన్వేపై దాదాపు గంటలపాటు ఉండిపోయింది. సాంకేతిక లోపాన్ని గుర్తించిన పైలట్ చాకచక్యంగా వ్యవహరించి విమానాన్ని టేక్ ఆఫ్ చేయలేదు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురయ్యారు. మరోసారి రన్వపై ప్రయాణించి వెనుకకు వచ్చినట్లు సమాచారం. అయితే ఈ విషయాన్ని విమానాశ్రయ అధికారులు ధ్రువీకరించలేదు. రాత్రి వరకు విమానం ఎయిర్పోర్ట్ లోనే ఉంది. విమానంలో వెళ్లాల్సిన ప్రయాణికులను ఇండిగో విమానయాన సంస్థ బొంబాయి నుంచి విమానాన్ని పిలిపించి కొంతమంది ప్రయాణికులను అందులో గమ్యస్థానాలకు చేర్చే ప్రయత్నాలు చేశారు. మరి కొంతమంది ప్రయాణికులు విమాన టికెట్లను రద్దు చేసుకొని వేరే విమానాల్లో వెళ్లారు. ఈ మధ్యకాలంలో తరచూ ఇండిగో విమానాల్లో సాంకేతిక లోపాలు ఏర్పడుతున్నాయని ప్రయాణికులు భయాందోళనలు వ్యక్త పరుస్తున్నారు.

### నందిగం రాణికి హైకోర్టులో ఎదురుదెబ్బ

## సొమ్ము వసూలులో ఆమెది కీలక పాత్ర

### ముందస్తు బెయిలు ఇచ్చేందుకు నిరాకరణ

### మిగిలిన నిందితులకు షరతులతో బెయిలు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** హర్షిత పాఠశాల ఏర్పాటు పేరుతో రూ.కోట్లు వసూలు చేసి మోసానికి పాల్పడిన వ్యవహారంలో నందిగం రాణికి ముందస్తు బెయిలివ్వడానికి హైకోర్టు నిరాకరించింది. నిందితులు దర్యాప్తునకు అడ్డంకులు సృష్టించి సాక్ష్యాలను తారుమారు చేసే ప్రమాదం ఉందని పేర్కొంది. ఆర్థిక నేరాలు దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతాయని ఆ నేరాలతో దేశ ఆర్థిక స్థిరత్వానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని వెల్లడించింది. సొమ్ము వసూలులో నందిగం రాణి కీలకపాత్ర పోషించారనే ఆరోపణలున్నాందున ఆమెకు ముందస్తు బెయిలు ఇవ్వలేమని తేల్చిచెప్పింది. ఇదే కేసులో నిందితులుగా ఉన్న నందిగం లక్ష్మిహర్షిత,గవిర్ని కృష్ణారావు,గవిర్ని రమేష్,గవిర్ని సురేష్,గవిర్ని యజ్ఞవల్లికి షరతులతో కూడిన ముందస్తు బెయిలిచ్చింది. ఒక్కొక్కరు రూ.2 లక్షల చొప్పున మూడు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. అభియోగపత్రం దాఖలు చేసే వరకు నిందితులు ప్రతి శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య ఎస్‌హెచ్‌వో ముందు హాజరుకావాలని,సాక్షులను బెదిరించడం,ప్రలోభాలకు గురిచేయడానికి వీల్లేదంది.దర్యాప్తు అధికారి వద్ద పాస్‌పోర్టును జమచేయాలని,పాస్‌పోర్టు లేకపోతే ఆ మేరకు అఫిడవిట్ ఇవ్వాలని స్పష్టం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వై.లక్ష్మణరావు ఇటీవల ఈ మేరకు తీర్పు ఇచ్చారు. పాఠశాల ఏర్పాటు పేరుతో అధిక వడ్డీ చెల్లిస్తామని, లాభాల్లో వాటా ఇస్తామని ఆశ చూపి ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడిలో శ్రీ హర్షిత ఇంగ్లీష్ మీడియం స్కూల్ జూనియర్ కళాశాల చైర్‌పర్సన్ నందిగం రాణి,ఆమె భర్త పలువురి నుంచి రూ.33 కోట్లకు పైగా వసూలు చేసి మోసగించారని కొర్రపాటి చంద్రశేఖర్ మంగళగిరి సీఐడీకి ఫిర్యాదు చేశారు. హర్షిత ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో భారీగా డిపాజిట్లు సేకరించారన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా సీఐడీ అధికారులు రాణితో పాటు ఆమె భర్త ధర్మరాజు,కుమార్తె లక్ష్మి హర్షిత,ఆమె తండ్రి గవిర్ని కృష్ణారావు సోదరులు రమేష్,సురేష్,వదిన యజ్ఞవల్లిపై గతేడాది ఆగస్టులో ఏపీ డిపాజిటర్ల చట్టంతో పాటు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో నందిగం రాణి,తదితరులు హైకోర్టులో ముందస్తు బెయిలు పిటిషన్ వేశారు. సీఐడీ తరపున సహాయ పీపీ నీలోత్పల్ వాదనలు వినిపిస్తూ నిందితుల కస్టోడియల్ ఇంటరాగేషన్ అవసరమని బెయిలిస్తే దర్యాప్తునకు సహకరించరని చెప్పారు.ఫిర్యాదుదారుడు కొర్రపాటి చంద్రశేఖర్ తరపున న్యాయవాదులు ఉన్నం అఖిల్ చౌదరి, దండ్లమూడి రాజశేఖర్ వాదనలు వినిపిస్తూ, నందిగం రాణి, ఆమె భర్త,కుటుంబ సభ్యులు ప్రజల ననుంచి రూ.33 కోట్లు వసూలు చేశారన్నారు. దర్యాప్తునకు సహకరించకుండా పోలీసులను అడ్డుకునేందుకు రాణి పాఠశాల విద్యార్థులను వినియోగించుకునే స్థాయికి వెళ్ళారన్నారు. నేరతీవ్రతను దృష్టిలో పెట్టుకొని బెయిలు పిటీషన్‌ను కొట్టేయాలని కోరారు. ఇటీవల జరిగిన విచారణలో ఇరువైపుల వాదనలు ముగియడంతో తీర్పును వాయిదా వేసిన న్యాయమూర్తి ఇటీవల నిర్ణయాన్ని ప్రకటించారు. నేరారోపణల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని రాణికి బెయిలివ్వడానికి నిరాకరించారు.

# దక్షిణ కోస్తా, సీమలో భారీ వర్షాలు

>> అందువలన ముందస్తుగా అప్రమత్తం చేస్తున్నట్లుఅమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆదివారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అదే విధంగా తుపాను ప్రభావం చూపే అవకాశమున్న ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల యంత్రాంగాలను అప్రమత్తం చేసినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని ఈ సందర్భంగా వెల్లడించింది. ఆదివారం తెల్లవారుజామున నైరుతి బంగాళాఖాతం ఆనుకుని తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఏపీలోని అన్ని ఓడరేవుల్లో 2వ నంబరు ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఈనెల 30వ తేదీన ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశముందని రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఈ రోజు మధ్యాహ్నం నుంచి కోస్తాంధ్ర తీరం వెంబడి గంటకు 50 కి.మీల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. దిత్వా తుపాను శ్రీలంకలో బీభత్సం సృష్టిస్తోంది. దీని ప్రభావంతో అక్కడ భారీ నుంచి అత్యంత భారీవర్షాలు కురుస్తున్నాయి. తుపాను శుక్రవారం సాయంత్రానికి ట్రింకోమాలి(శ్రీలంక)కి 40 కి.మీ., బట్టికాలోవా (శ్రీలంక)కు 140 కిలోమీటర్లు, కరైకల్ (భారత్)కు 270, పుదుచ్చేరికి 380, చెన్నైకి 490 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. తుపాను ఉత్తరవాయవ్య దిశగా కదులుతూ శనివారం అర్ధరాత్రి నాటికి లేదా ఆదివారం తెల్లవారుజాములోపు ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తా (ఏపీ) తీరాలను సమీపించే అవకాశముంది.తీవ్ర వాయుగుండంగా బలహీనపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. అంతేకాకుండా ఆయా జిల్లాల్లో సైతం 20సెం.మీకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశముందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## వారం - వర్జ్యం

30-11-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
దశమి రా.9.29
ఉత్తరాభాద్ర రా.1.11, అనూరాధ కార్తె
వర్జ్యం : రా.2.24-తె.5.10
దు.సా.4.00-4.45
శుభసమయం: ఉ.6.30-7.30, సా.7.15-8.00
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** తండ్రి తరపు నుండి ఆస్తి లాభం పొందుతారు. కోర్టు వివాదాలు పరిష్కారమవుతాయి.శ్రమకు తగిన ఫలితం అందుతుంది.

**వృషభం:** వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. పరిశ్రమలు, సంస్థల ఏర్పాటులో ఆటంకాలు తొలగుతాయి.

**మిథునం:** ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ ఆర్థికపరమైన సర్దుబాట్లను నేర్పుగా చేసుకోగలుగుతారు.అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**కర్కాటకం:** మిమ్మల్ని మాయమాటలతో మోసగించాలనుకునే వారు భంగపడతారు, సహనాన్ని, ఓర్పును కలిగి ఉండండి.

**సింహం:** ప్రయాణాలలో వస్తు భద్రత పట్ల జాగ్రత్తలు అవసరం. ముఖానికి చిరునవ్వు ఇచ్చిన అందం చికాకు ఇవ్వదు.

**కన్య :** సాంప్రదాయ కార్యక్రమాలను ఉపసాగిస్తారు. అర్థం లేని రాజకీయాలు చోటు చేసుకుంటాయి. పని ఒత్తిడి పెరుగుతుంది.

**తుల :** విరుద్ధమైన ఆలోచనలు మానసిక సంతోషానికి గురి చేస్తాయి. వీసా పాస్‌పోర్ట్ వంటి అంశాలు సానుకూల పడతాయి.

**వృశ్చికం:** ఆర్థిక వ్యవహారాలలో ఒడిదుడుకులు ఏర్పడినా అధిగమిస్తారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**ధనుస్సు:** మీరు చేసే ప్రయత్నాలు నిదానంగా సాగుతాయి. వివాదాలు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు చోటుచేసుకుంటాయి. పోటీ పరీక్షలు ఇంటర్వ్యూలకు హాజరవుతారు.

**కుంభం:** బంధువుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు.భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మీనం:** సభలు, సమావేశాలు నిర్వహిస్తారు. చెవి, ముక్కు, గొంతు సంబంధిత ఇబ్బందులు చోటు చేసుకుంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు

## రాజధాని రైతుల లేఖ

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధానికి భూములు ఇచ్చిన తమకు కేంద్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన మూలధనంపై పన్ను మినహాయింపును పొడిగించాలని రాజధాని రైతులు కోరుతున్నారు. ల్యాండ్ పూలింగ్ చట్టం ప్రకారం భూములు ఇచ్చిన రైతులకు సిఆర్డీఏ అభివృద్ధి చేసి తిరిగి ఇచ్చిన ప్లాట్లను అమ్ముకునే సమయంలో వచ్చే మూలధనంపై పన్ను భారం పడకుండా 2017లో కేంద్ర ప్రభుత్వం రెండేళ్ళపాటు మినహాయింపు లభించింది. వైకాపా ప్రభుత్వం రైతుల ప్లాట్ల కేటాయింపులో ఆలస్యం చేయడం,అభివృద్ధి పనులు నిల్చిపోవడంతో ప్లాట్లు పొందని రైతులు మూలధన పన్ను మినహాయింపును వినియోగించుకోలేక పోయారు. ఈ నేపథ్యంలో ఆ రాయితీని మరో 3 సంవత్సరాల పాటు కొనసాగించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు నిన్న ఆమె అమరావతి పర్యటన సందర్భంగా రైతులు లేఖ అందించారు.

## మంత్రి సంధ్యారాణి అనధికార పిఎ సతీష్ తొలగింపు

### ఆయనపై కేసు నమోదు చేయాలని ఆదేశించిన సిఎంఓ

**విజయవాడ,నవంబరు 29,పభాతవార్త ప్రతినిధి:** గిరిజనసంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అనధికార పీఎ సతీష్ ఓ మహిళను వేధించారనే ఆరోపణలు రావడంతో అతడిని తక్షణమే విధుల్లోంచి తొలగించాలని ముఖ్యమంత్రి కార్యాలయం(సిఎంఓ) ఆదేశించింది. ఆయన ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ భాధ్యతల్లో కొనసాగేందుకు వీల్లేదని పేర్కొంది. అలాగే అతనిపై కేసు నమోదు చేయాలని కూడా ఆదేశించింది. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరుకు చెందిన ఓ మహిళ సతీష్ తనను వేధిస్తున్నారని ఆరోపించడంతో సిఎంఓ తీవ్రంగా స్పందించింది. మరోవైపు, ఆ మహిళ ఆరోపణలు ఎంత వరకు వాస్తవమనేది కూడా విచారణ జరపాలని, వాటిలో వాస్తవం లేకపోతే ఆమె పైనా చర్యలు తీసుకోవాలని సీఎంఓ ఆదేశించింది.



# నేరచరితులపై పిడి యాక్టు

**తిరుపతి ఎస్పీ లంకెల సుబ్బరాయుడు**

**తిరుపతి,నవంబర్29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లాను డ్రగ్స్,గంజాయి రహితంగా తీర్చిదిద్దడంలో భాగంగా పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పనితీరు సాగిస్తున్నారు. జిల్లాలో పలు రకాల నేరాలకు పాల్పడిన వారిపై పిడియాక్టు క్రింద కేసులు నమోదు చేస్తున్నారు. వారిపై మరింత కఠినంగా నిఘా ఉంటుందని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపు ఎస్పీ రవిమనోహర చారి తెలిపారు. శనివారం ఆరుమందిపై పిడియాక్టు కేసు వివరాలు వెల్లడించారు. గంజాయి, డ్రగ్స్ నేరాలకు వరుసగా పాల్పడుతున్న తిరుచానూరు, శ్రీకాళహస్తిటౌన్, తడ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులను పరిశీలించి నిందితుల నేరచరిత్రను పరగణనలోనికి తీసుకుని పిఐటి-ఎన్‌డిపి ఎస్,పిడి యాక్టు అమలు చేయడం జరిగిందన్నారు. వారిపై నిరంతర నిఘా ఉంటుందన్నారు. శ్రీకాళహస్తి శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన కరణి సాయికుమార్‌అనే స్పార్కిల్‌సాయి, బృందమ్మకాలనీకి చెందిన చెరుకుర్తి వంశీ, విఎంపల్లికి చెందిన వైపూరి వేణుగోపాల్, పి.పరంధాము, తిరుపతి పద్మావతిపురంకు చెందిన హరి, తడకు చెందిన ఎన్.మురళిలపై ఈ పిడి యాక్టు నమోదైంది.

## సైన్స్‌ఫేర్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిర్మల స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని నిర్మల హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన సైన్స్ ఫేర్ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి పటమట సీఐ పావన కిషోర్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథిగా రెవరెండ్ సిస్టర్ బ్లాంచ్ డిమెల్లో పాల్గొనగా, ప్రిన్సిపాల్ సిస్టర్ గిబి ఆంటోని విద్యార్థుల సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనా శక్తిని అభినందించారు. సైన్స్, గణితం, సోషల్ స్టడీస్, కంప్యూటర్, ఆర్ట్ , క్రాఫ్ట్ విభాగాల ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని, ప్రతి విభాగం నుంచి విద్యార్థులు అనేక వర్కింగ్ మోడల్స్‌ను సిద్ధం చేశారు. ఆర్ట్ గ్యాలరీలో విద్యార్థుల కళాత్మక ప్రతిభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో ఫేర్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు కరస్పాండెంట్ సిస్టర్ రోబిల్ మాథ్యూ అభినందించారు.

## ఇ స్టాంప్ కుంభకోణంపై పిల్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఇ స్టాంప్ కుంభకోణంపై పిల్‌ను విచారణకుహైకోర్టు స్వీకరించింది. ఈ కేసులో హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం అమిలినేని సురేంద్రబాబు ఇ'స్కాంచేశారంటూ పిల్ హైకోర్టులో దాఖలైంది ఈకేసును సీబీఐకి అప్పగించాలంటూ ఫిర్యాది దారులు దాఖలు చేసిన పిల్‌లో కోరారు,

ఈ క్రమంలో విచారణకు హాజరైన ఈడీ అధికారులు ఈ కేసుకు సంబంధించి కౌంటర్ దాఖలు చేస్తామని వెల్లడి పిల్ దాఖలు చేసిన అనంతపురం మాజీ ఎంపీ తలారి రంగయ్య పిటిషనర్ తరఫున పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు.

## కర్లంలో స్క్రబ్ వైరస్‌తో మహిళ మృతి

**భయాందోళనలో మండల ప్రజలు**

**చీపురుపల్లి (విజయనగరం) నవంబర్ 29 ప్రభాతవార్త** విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం కర్లాం గ్రామంలో రాష్ట్రంలో సంచలనం రేపుతున్న స్క్రబ్ టైపస్ వైరస్ గురై చందక రాజేశ్వరి 36 అనే మహిళ రెండు రోజుల క్రితం మృతి చెందడంతో చీపురుపల్లి మండలంలో పలు ప్రాంతవాసులు ఆందోళన గురవుతున్నారు. మృతురాలి భర్త కథనం మేరకుక కర్లాం గ్రామానికి చెందిన చందక రాజేశ్వరి మెడ పైన ఇటీవల ఓ పురుగు కొట్టడంతో ఆ భాగంలో దురద ఏర్పడడంతో ఆ ప్రాంతంలో చేతితో గోకారు, అనంతరం ఆమెకు జ్వరం రావడంతో చీపురుపల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సలు అందజేశారు, స్థానిక వైద్యులు టైఫాయిడ్ జ్వరముగా భావించి వైద్యం అందజేసినప్పటికీ జ్వరం తగ్గిన తర్వాత వాంతులు ప్రారంభమయ్యాయి, తరువాత అదే ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందజేసినప్పటికీ ఆమెకు నయం కాకపోగా ఆయాసం ప్రారంభం కావడంతో స్థానిక ప్రైవేటు వైద్యుల సలహా మేరకు విజయనగరంలోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి చికిత్స పొందుతున్న ఆమెకు ఇటీవల ఏవైనా పురుగులు కరిసాయని ప్రశ్నించారన్నారు.

# రైతుల ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టాలి

**రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల కలెక్టర్లతో సిఎస్ విజయానంద్ టెలికాన్ఫరెన్స్**

**విజయవాడ,29 నవంబరు, ప్రభాతవార్తప్రతినిధి:** దిత్వా తుఫాన్ కారణంగా పంట నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులకు సూచించారు. బాపట్ల,పల్నాడు, కర్నూలు, నంద్యాల,అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. దిత్వా తుఫాను నేపథ్యంలో శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చిత్తూరు, తిరుపతి,అన్నమయ్య,శ్రీసత్య సాయి,నెల్లూరు, బాపట్ల,ప్రకాశం జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాను కారణంగా వచ్చే మంగళవారం వరకు మత్స్యకారులు ఎవరూ సముద్రం లోనికి చేపల వేటకు వెళ్లకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.అదే విధంగా ఆయా జిల్లాల పరిధిలోని ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండే విధంగా విపత్తుల నిర్వహణ సంస్థ, ఆర్టీజిఎస్ ద్వారా తుఫాను సమాచారాన్ని ఎస్ఎంఎస్ లు ద్వారా తెలియజేయాలని చెప్పారు.రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకుని ధాన్యం తడవకుండా చర్యలు తీసుకునేలా రైతులను అప్రమత్తం చేయాలన్నారు. శిధిలా వస్థలో ఉండే ఇళ్ళల్లోని వారిని గుర్తించి ముందుగానే సురక్షి త ప్రాంతాలకు తరలిం చాలని అన్నారు. అవసరమైతే ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడానికి తగిన ముందుస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తుఫాను వల్ల ఎక్కడైనా చెట్లు విరిగితే వెంటనే తొలగించడం, ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యుత్తు అంతరా యం జరిగితే యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలన్నారు. భారీవర్షాలు కురుస్తున్నపుడు వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే సురక్షి తంగా ఉండేలా ప్రజలందరినీ అప్రమత్తం చేయాలని సూచించారు. బలమైన ఈదురుగాలుల వీచేప్పుడు చెట్లు,హోర్డింగ్స్ వద్ద ఉండకుండా ముందుస్తు హెచ్చరికలు జారీ చేయాలని సిఎస్ విజయానంద్ కలెక్టర్లను ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్, పౌర సరఫరాల సంస్థ ఎండి ఢిల్లీ రావు, అమరావతి భారత వాతావరణ కేంద్రం డైరెక్టర్ స్టెల్లా, ఎన్డిఆర్ఎఫ్ డైరెక్టర్,జలవనరులు, రక్షి త మంచినీటి సరఫరా శాఖల ఇఎన్సిలు, ఎస్పిడ 'సిఎల్, సిపిడిసిఎల్

## పరకామణి చోరీ కేసు లబ్ధి యవ్వారం ఎందరి మెడకో?

**- టిటిడి, పోలీస్, విజిలెన్స్ వర్గాల్లో అంతర్మథనం**

**తిరుపతి,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకలుగా హుండీకి సమర్పించుకునే కరెన్సీ నోట్లు,నాణేలు వేరుచేసి లెక్కించే పరకామణిలో 2023లో జరిగిన చోరీ ఉదంతం ఇప్పుడు తుదిదశలో ఎవరికి గుదిబండగా మారనుందనే ఆందోళన సర్వత్రా చర్చ మొదలైంది. ఈ వ్యవహారంలో తొలినుండి అటు టిటిడి విజిలెన్స్,గత టిటిడి బోర్డుపెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొందరు పోలీసు అధికారులు కలసి కేసును లోక్‌అదాలత్‌లో మధ్యవర్తిత్వం జరిపి రాజీకుదుర్చడం వెనుక పెద్ద తతంగమనే నడిచిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాదాపు వందకోట్ల రూపాయలుపైగానే పరకామణిలోనుండి అమెరికా విదేశీ డాలర్లు చోరీ చేసి అక్రమంగా ఆస్తులు కూడగట్టినట్లు ఆరోపణలు వినిపించడం, ఇందులో కేవలం 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను నేరస్తుడి నుండి వేంకటేశ్వర స్వామికివిరాళంగా అందించామని బోర్డులో తీర్మానం చేయడం వంటివి ఇప్పుడు సిఐడి వివరాలు రాబట్టింది. అయితే 2023లో తిరుమలలో విజిలెన్స్ విభాగం కూడా అప్పటి చోరీ కేసు సిసిపుటేజీలు మాయం చేశారనేది ఇప్పుడు గుప్పుమంటోంది. అంతేగాక ఇప్పటికే మాజీ ఛైర్మన్లు వైవి సుబ్బారెడ్డిని, భూమన కరుణాకర్‌రెడ్డిని,మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డిని, మాజీ సివిఎస్ఒ నరసింహకిశోర్‌ను, మాజీ విజిఒ గిరిధర్‌ను సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ లోతైన విచారణ చేసి వివరాలు రాబట్టారు. నిందితుడు రవికుమార్‌ను విచారణ చేసి కీలక సమాచారం సేకరించారు. ఈ నేపథ్యంలో తిరుమల మాజీ పోలీసు అధికారులను కూడా విచారణ చేసిన సిఐడి డిసెంబర్ 2వతేదీ హైకోర్టుకు నివేదించే నివేదికల తరువాత ఎలాంటి ఆదేశాలు వెలువడ నుందనేది సర్వత్రా సంచనం కలిగిస్తోంది. పరకామణి కుంభకోణంపై తొలినుండి వివాదమే రగులుతున్నా గత వైసిపి ప్రభుత్వంలో, టిటిడి బోర్డులో పెద్దల అండతో ఏమీ పట్టించుకోలేదనేది ప్రధాన ఆరోపణలు. నిజంగా దేవుని సొమ్ము కాజేసిన రవికుమార్‌కు చట్టప్రకారం శిక్షించాల్సి న పోలీసులు వత్తాసు పలికిన టిటిడి వర్గాలు, అధికారులపై వేటు తప్పదనేది తెలుస్తోంది.

పలురకాలుగా విభిన్న వాదనలు వినిపించిన ప్రముఖులు వారి పాత్ర తేల్చేసేందుకు సిఐడి హైకోర్టు ఆదేశాల తరువాత ఎంతవరకు ఎలాంటి చర్యలు తీసుకుంటుందో కాలమే నిర్ణయించనుంది.

## నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్లీపర్ బస్సులను పక్కన పెట్టండి

**- మానవ హక్కుల కమిషన్**

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్లీపర్ బస్సులను పక్కన పెట్టాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.ఇటీవల స్లీపరు బస్సులు ఎక్కువగా వరుస ప్రమాదాలకు గురవుతున్నాయి.దాంతో భారీగా ప్రయాణికులు మరణిస్తున్నారు.కొన్ని ఘటనల్లో ఒకే కుటుంబానికి చెందిన అక్కచెల్లుళ్ళు, మొత్తం కుటుంబ సభ్యులు,ముక్కపచ్చలారని బిడ్డలను దిక్కులేని వారిని చేస్తూ ప్రమాదాల్లో మరణించారు.హృదయ విధారకమైన ఈ ప్రమాదాల నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా స్పందించింది.ఇష్టానుసారంగా బస్సులకు మార్పులు, చేర్పులు చేసి నడపడం, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, అత్యవసర ద్వారాలు మూసివేయడం, తనిఖీలు చేయకపోవడం, అగ్నిప్రమాదం నియంత్రించే పరికరాలు లేకుండా నడవడం వల్లే బస్సు ప్రమాదాలు జరుగుతున్నాయని ఫిర్యాదులను కమీషన్ అందుకంది. దీంతో ఇటువంటి బస్సులను వెంటనే పక్కన పెట్టాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసిన మానవ హక్కుల కమిషన్.

## ఆదాయపు పన్ను అధికారులమని నమ్మించి ట్రాన్స్‌కో డిఇఇ నుంచి రూ.34.66 లక్షలు దోచుకున్న సైబర్ నేరగాళ్లు

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆదాయపు పన్ను అధికారులమని నమ్మించి విజయవాడ నగర శివారులకు చెందిన ఓ ప్రభుత్వ అధికారిని సైబర్ నేరగాళ్లు బెదిరించి రూ. 34.65 లక్షలు కాజేశారు. ఎనికేపాడుకు చెందిన ట్రాన్స్‌కో డీఈఈ విషయంలో జరిగిన ఈ ఘటన నగరంలో సంచలనం సృష్టిస్తుంది.పోలీసులు వర్గాలు అందించిన వివరాలను అనుసరించి బాధితుడు విజయవాడ గుణదలలోని విద్యుత్ సౌధలో డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (డీఈఈ)గా పని చేస్తున్నారు. ఈ నెల 20న ఆయనకు ఒక ఫోన్ వచ్చింది. అవతలి వ్యక్తులు తాము ఖఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్ఖ అధికారులమని పరిచయం చేసుకున్నారు.మీ పేరుతో ఉన్న సిమ్ కార్డు నుంచి యువతులు, మహిళల నగ్న చిత్రాలు వెళ్లాయి. దీనిపై బెంగళూరులో 18 మంది ఫిర్యాదు చేశారు. కేసు నమోదైంది. మీరు అర్జంటుగా రెండు గంటల్లో బెంగళూరు రావాలిఖ అని హుకుం జారీ చేశారు. భయంకరమైన కట్టుకథలు: ఈ మాటలతో డీఈఈ కంగారుపడ్డారు. ఇదే అదనుగా నేరగాళ్లు కథను రక్తి కట్టించారు. మీ ఆధార్ నంబరును పరిశీలిస్తే, ముంబయిలో మానవ అక్రమ రవాణా, మనీలాండరింగ్ కేసులు ఉన్నట్లు తేలింది అని బాంబు పేల్చారు. కెనరా బ్యాంకులో మీ పేరుతో ఉన్న ఖాతాలో రూ. 3 కోట్ల లావాదేవీలు జరిగాయి. ఆ డబ్బుతో ఫిలిప్పైన్స్, కంబోడియా, మయన్మార్ దేశాలకు విమాన టిక్కెట్లు బుక్ అయ్యాయి. రూ. 600 కోట్ల భారీ కుంభకోణంలో మీరు ఇరుక్కున్నారు. ఇందులో బడా నాయకులు, బ్యాంకు మేనేజర్ల పాత్ర ఉంది. ఇప్పటికే అరెస్టయిన సదాఖాన్ అనే నేరస్తుడితో మీకు సంబంధాలున్నాయిఖ అంటూ హడలెత్తించారు. సుప్రీంకోర్టు పేరుతో గ్యాగ్ ఆర్డర్: బాధితుడు ఎవరినీ సంప్రదించకుండా ఉండేందుకు నేరగాళ్లు పక్కా ప్లాన్ వేశారు. ఈ నెల 20 నుంచి 23 వరకు నిత్యం డీఈఈతో మాట్లాడుతూనే ఉన్నారు. ప్రతి రెండు గంటలకు తమకు అప్‌డేట్ ఇవ్వాలని ఆదేశించారు. 24న ఫోన్ చేసి కేసు సీబీఐకి బదిలీ అయ్యింది. అరెస్టు వారెంట్ కూడా వచ్చేసిందిఖ అని చెప్పారు. ఖఇది జాతీయ భద్రతకు సంబంధించిన విషయం. ఈ విషయం మీ కుటుంబ సభ్యులకు గానీ, మిత్రులకు గానీ చెబితే సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం 3 ఏళ్ల జైలు శిక్ష, రూ. 5 లక్షల జరిమానా పడుతుందిఖ అని తీవ్రంగా భయపెట్టారు. అప్పు చేయించి మరీ దోపిడీ: బాధితుడు పూర్తిగా లొంగిపోయాక అసలు విషయం బయటపెట్టారు. ఖమీ ఖాతాలో జరిగిన రూ. 3 కోట్ల లావాదేవీల్లో పది శాతం, అంటే రూ. 30 లక్షలు వెంటనే డిపాజిట్ చేయాలి. విచారణ పూర్తయ్యాక తిరిగి ఇచ్చేస్తాంఖ అని నమ్మించారు. తన దగ్గర అంత డబ్బు లేదని డీఈఈ ప్రాధేయపడ్డారు. అయితే బ్యాంకు లోన్ తీసుకోండి అని ఉచిత సలహా ఇచ్చారు. భయంతో వణికిపోయిన డీఈఈ, వెంటనే ఎస్బీఐకి వెళ్లి రూ. 35 లక్షలు వ్యక్తిగత రుణం తీసుకున్నారు. ఈ నెల 26న నేరగాళ్లు సూచించిన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ బ్యాంకు ఖాతాకు ఆర్టీజీఎస్ ద్వారా రూ. 34.65 లక్షలు బదిలీ చేశారు. నకిలీ రసీదుతో నమ్మకం: డబ్బు పంపిన తర్వాత డీఈఈ రసీదు అడిగారు. నేరగాళ్లు ఏమాత్రం తడబడకుండా ఆదాయపు పన్ను శాఖ పేరుతో నకిలీ రసీదును వాట్సాప్‌లో పంపించారు.

ఆ తర్వాత వారి ఫోన్లు పని చేయకపోవడంతో తాను మోసపోయానని డీఈఈ గ్రహించారు. వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పరకామణి దోపిడీ కేసులో భూమన, వై వి సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి జైలుకు పోవడం ఖాయం

**- మాజీ ఎవిఎస్ఒ సతీష్ కుమార్‌ని చంపింది వైసిపినే - త్వరలో అందరి బండారు బయట పెడతాం**

**- మీడియా సమావేశంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి**

**తిరుపతి హెల్త్, నవంబర్ 29, ప్రభాతవార్త :** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి భక్తులు భక్తితో సమర్పించే కానుకలు లెక్కించే పరకామణిలో జరిగిన డాలర్ల చోరీ కేసుకు మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిలకు సంబంధం ఉందని, బోర్డు తీర్మానం లేకుండా డాలర్లను దొంగలించిన రవికుమార్ ఆస్తులను ఎస్టేట్ కమిటీ సిఫార్సు లేకుండానే రాయించుకున్నారని ఇందుకు సంబంధించిన బోర్డు తీర్మాన ప్రతులను మీడియాకు చూపించారు. టిడిపి జాతీయ అధికార ప్రతినిధి, స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ మన్నూరు సుగుణమ్మలతో కలిసి పట్టాభిరామ్ మాట్లాడారు. 2023 ఏప్రిల్ 29వ తేదీన శ్రీవారి పరకామణిలో రవికుమార్ డాలర్లు దొంగతనం చేయడం, అక్కడి విధుల్లో ఉన్న ఏవీఎస్ఓ సతీష్ కుమార్ దీనిని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, అయితే సతీష్ కుమార్ టిటిడి ఈవోకు, బోర్డు ఛైర్మన్ కు ఎటువంటి రిపోర్టు ఇవ్వకుండా అప్పటి తిరుమల వన్ టౌన్ సిఐ జగన్మోహన్ రెడ్డికి ఫిర్యాదు చేశారా?, కరుణాకర్ రెడ్డికి, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, వైవి సుబ్బారెడ్డికి పరమ భక్తుడైన సీఐ జగన్మోహన్ రెడ్డి చోరీ కేసులో నిందితుడిగా గుర్తింపబడిన రవికుమార్ పై కేసును నీరుగార్చే ప్రయత్నం చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 2023 జూన్ 19న బోర్డు సమావేశంలో రవికుమార్ ఆస్తుల జప్తు అంశాన్ని టేబుల్ అజెండాగా తీసుకువచ్చారని, కానీ మే 12వ తారీకునే రవికుమార్ కు సంబంధించిన స్థిర ఆస్తులను గిఫ్ట్ డీడ్‌గా తీసుకున్నారన్నారు. టీటీడీ నిబంధనల ప్రకారం




టీటీడీకి ఒక ఆస్తిని ఇవ్వాలంటే ఎస్టేట్ కమిటీ ఉంటుందని, ఆ ఎస్టేట్ కమిటీకి ఏదైతే ఆస్తి ఇవ్వదలుచుకున్నారో ఆ ఆస్తికి సంబంధించి 30 రోజుల ముందే పత్రికా ప్రకటన ఇవ్వాల్సి ఉందన్నారు. ఎస్టేట్ కమిటీలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ప్రధాన అనుచరుడైన పోకల అశోక్ కుమార్ అప్పుడు సభ్యుడుగా ఉండి, పరకామణి చోరీ కేసును పగడ్బందీ ప్రణాళికతో ముగింపు చెయ్యాలని ఓవైపు సిఐ జగన్మోహన్ రెడ్డి కేసును నీరుగార్చడానికి సెక్షన్లు మార్పు చేయడం, మరోవైపు టీటీడీ బోర్డు ముందుకు సభ్యులందరికీ తెలియకుండా టేబుల్ అజెండాగా రవికుమార్ ఆస్తుల గిఫ్ట్ డిడ్ విషయాలను చేర్చి అంతా ముగిసిపోయిందని, అందిన కాడికి దోచుకున్నారు కరుణాకర్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిలు. మళ్ళీ రవికుమార్ ఆస్తుల గిఫ్ట్ డీడ్ విషయాన్ని చర్చించడానికి 2023 ఆగస్టు 7వ తేదీన జరిగిన బోర్డు సమావేశంలో, అటు తర్వాత భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ ఛైర్మన్ అయిన తర్వాత 2023 సెప్టెంబర్ 5వ తేదీన బోర్డు సమావేశంలో రవికుమార్ ఆస్తుల గిఫ్ట్‌డిడ్ అంశాన్ని చర్చలు ఉంచారన్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి దర్శనం చాలా సంతోషం: టిడిపి నేత వర్మ

**తిరుమల,నవంబర్29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని పిఠాపురం టిడిపి నేత ఎస్‌విఎస్ఎన్ వర్మ తెలిపారు.శనివారం ఉదయం వర్మ దంపతులు ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అది కారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. తీర్థప్రసాదాలు అందజేశారు.



## సామాన్యునికి అందనంత ఎత్తున సినిమా!

**డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై.రాము**




డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చర్చ గోష్టిలో ప్రసంగిస్తున్న డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై.రాము

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** సినిమా ఇప్పుడు సామాన్యుడికి అందనంత ఎత్తులో ఉందని, సినిమాను అందరికీ అందుబాటులోకి తీసుకోరావాల్సిన అవసరం ఉందని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న, తెలుగు షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వి. కళింగ అన్నారు. శనివారం సినిమా - పైరసీ - ప్రేక్షకుల పై భారాలు అనే అంశంపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చర్చ గోష్టి డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై.రాము అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సామాన్యుడు నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరలు, ఇతర అనేక సమస్యలతో సతమతమవుతూ వినోదం కోసం రెండు గంటల సినిమాకు వెళ్ళితే అక్కడ ఉన్న సినిమా టికెట్ ధరలు, తినిబండరాల ధరలు చూసి విషాధమే మిగుతుందని అన్నారు. సినిమా అంటే హీరో కోసమే అన్నట్టు తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. బెనిఫిట్ షో పేరుతో చేస్తున్న దోపిడీ అంత ఇంత కాదన్నారు. దేశానికి అన్నం రైతుకు మద్దతు ధర ఇవ్వని ప్రభుత్వాలు సినీ నిర్మాతలకు మాత్రం టికెట్ పెంచుకునే వెసులుబాటు, బెనిఫిట్ షో పేరుతో డబ్బులు దండుకునే వెసులుబాటు ఎందుకు ఇస్తుందని నిలదీశారు. కుటుంబంతో కలిసి సినిమా చూసే పరిస్థితి లేకుండా చేశారని అన్నారు. సినిమాకు సమాజం పట్ల బాధ్యత ఉండాలన్నారు. పైరసీని ఆరికట్టాలని డిమాండ్ చేశారు. సినిమా ప్రజలకు అందుబాటులో లేని కారణంగానే పైరసీలు పుట్టుకోస్తాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఇండస్ట్రీ పెద్దలు దాని పై దృష్టి పెట్టాలని కోరారు. సినిమా ప్రొడక్షన్ ధర పెంచడానికి కారణం కేవలం హీరోల పారితోషికం కోసం అన్నారు. ప్రజల్లో ఐ బొమ్మ రవికి మద్దతు పెరగడానికి కారణం ప్రజలకు సినిమా అందుబాటులో లేకపోవడం, ఇండస్ట్రీ మొత్తం ఐదుగురి చేతిలో ఉండటం వారి గుత్తాధిపత్యం ప్రధాన కారణం అన్నారు. చిన్న సినిమాల పరిస్థితి అధ్వానంగా ఉందని, చిన్న సినిమా బ్రతికే పరిస్థితి లేదన్నారు. కొత్త హీరోలకు అవకాశం రాకుండా కొన్ని కుటుంబాలు వారసులు మాత్రమే వస్తున్న పరిస్థితి ఉందన్నారు. సినిమా థియేటర్లలో పార్కింగ్ చార్జీలు వసూలు చేయరాదని, త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు . రాజేష్, గోళ్ల నారాయణరావు, షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్స్ తేజ, భార్గవ్, కిరణ్, విఠల్, లక్ష్మణ్, వి. నాగరాజు, జాషువా సంస్కృతి వేదిక నాయకులు గుండు నారాయణ, మహిళ నాయకులు రెహ్మత్ నూషియా, సుభాషిని, శ్రీ విద్య, క్రీడా సంఘం నాయకులు కె.స్వామి, ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు ఎం.సూర్యారావు, సిఐటియు నాయకులు డి.రమాదేవి, సోమేశ్వర్రావు, గిరిజన సంఘం నాయకులు అశోక్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు శోభన్ కుమార్ పాల్గొన్నారు.

## రాజధాని పేరుతో సేకరించిన తొలివిడత 54 వేల ఎకరాల్లో రాజధాని ఎక్కడ?

**- పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**




:మీడియా సమావేశంలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,నవంబరు 29,ప్రభాత వార్తప్రతి నిధి:** అమరావతి పేరుతో రియల్ ఎస్టేట్ లూటీ జరుగుతుందని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు.విజయవాడలో శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అమరావతికి రెండో విడత భూసేకరణకు తాము వ్యతిరేకమని స్పష్టం చేసారు.ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధిస్తూ మాట్లాడారు. మొదటి దశలో 25 గ్రామాల నుంచి 34 వేల ఎకరాలు తీసుకున్నారు29 వేల మంది రైతులు భూములు ఇచ్చారు ఇది కాకుండా ప్రభుత్వ భూములు కలుపుకునే 54 వేల ఎకరాలు ఉ 11 ఏళ్లుగా అమరావతికి రూపు లేదు. ఎక్కడ చూసినా పిచ్చి మొక్కలు.. 217 చదరపు కి.మీ విస్తీర్ణంలో ఒక్క కిలోమీటర్ అభివృద్ధి కూడా జరగలేదు ఆకాశ హర్మ్యాల్లో ఒక్క భవనం కట్టలేదు 54 వేల ఎకరాల్లో అమరావతి నిర్మాణం జరిగినట్లు బిల్డప్ ఇస్తున్నారు మొత్తం అభివృద్ధి జరిగి విశ్వనగరం అయినట్లు చెప్తున్నారు బెస్ట్ లెవెబుల్ సిటీ అయినట్లు కలరింగ్ ఇస్తున్నారు అంతా అభివృద్ధి జరిగి ఇప్పుడు మళ్ళీ భూములు కావాలని స్కెచ్ వేశారు ఇది ఎంతవరకు న్యాయమో చంద్రబాబు సమాధానం చెప్పాలి. తీసుకున్న 54 వేల ఎకరాల సంగతి ఏంటి ? మీరు చెప్పిన అభివృద్ధి ఎక్కడ ? రెండో విడత భూములు 16 వేల ఎకరాలు ఇప్పుడు ఎందుకు ? రెండో విడతలో 44 వేల ఎకరాలు ఏం అవసరం వచ్చింది ? అమరావతి రైతులను చంద్రబాబు బెదిరిస్తున్నార అమరావతి అంతర్జాతీయ నగరం కావాలంటే రెండో విడత కావాలని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు అమరావతి మున్సిపల్ సిటీగా కావాలా...గ్లోబల్ సిటీగా కావాలని అడగడం విడూరం అయ్యా చంద్రబాబు మొదటి విడతలో 54 వేల ఎకరాలు సేకరించినప్పుడు అమరావతి మున్సిపాలిటీ అని తెలియదా ? 54 వేల ఎకరాల్లో అద్భుత నగరం అన్నప్పుడు మున్సిపాలిటీ అని తెలియదా ? 54 వేల ఎకరాలు దగ్గర పెట్టుకున్నప్పుడు సింగపూర్,జర్మనీ,

న్యూ డిల్లీ అవ్వదు అని తెలియదా ? 54 వేల ఎకరాల్లోనే అమరావతి అన్ని రంగాలకు హబ్ చేస్తా అన్నారు.

ప్రపంచంలోనే గ్లోబల్ సిటీ అన్నప్పుడు మున్సిపాలిటీ అని అర్థం కాలేదా ? 29 వేల మంది రైతులను మీరు వెన్నుపోటు పొడుస్తున్నారు 34 వేల ఎకరాలు ఇచ్చిన రైతుల భూములకు విలువ లేనట్లు మాట్లాడుతున్నారు.

## ఆపరేషన్ చేశారు..సర్జరీ బ్లేడ్ లోపల మరిచారు

**తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సిబ్బంది నిర్వాకం**

**తుని, నవంబర్ 29, (ప్రభాతవార్త ) :** సర్జరీ కోసం ఆసుపత్రికి వచ్చిన ఓ యువకుడి కాలిలో సర్జికల్ బ్లేడు మర్చిపోయి కుట్లు వేసిన సంఘటన తునిలో వెలుగు చూసింది.వైద్యులు ఆపరేషన్ అనంతరం యువకుడికి కాలినొప్పి రావడంతో ఎక్స్ రే తీయించగా కాలి లోపల బ్లేడు కనిపించడంతో అంతా అవాక్కయ్యారు.మళ్లీ ఇంకోసారి సర్జరీ చేసి వైద్యులు ఆ బ్లేడు తొలగించారు.తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.తుని మండలం ఎస్.అన్నవరం పంచాయతీ రామకృష్ణ నగర్ ప్రాంతానికి చెందిన కొప్పిరెడ్డి చిన్న రెండేళ్ల క్రితం ప్రమాదానికి గురి కావడంతో విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కాలికి సర్జరీ చేయించుకున్నాడు. అయితే సర్జరీ సమయంలో వేసిన ప్లేట్లకు సంబంధించిన బోల్ట్ ను తీసివేయాలని వైద్యులు సూచించడంతో రెండు రోజుల క్రితం తుని ఏరియా ఆసుపత్రిలో కాలికి సర్జరీ చేయించుకున్నాడు. తుని ఏరియా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ సర్జన్ గా విధులు నిర్వహించే మహేష్ కుమార్ పదోన్నతి పై కాకినాడ వెళ్లడంతో ఆయన స్థానంలో ప్రత్తిపాడు నుంచి వచ్చిన ఆర్థోపెడిక్ సర్జన్ ఆధ్వర్యంలో చిన్నాకు ఆపరేషన్ జరిగింది. ఆపరేషన్ పూర్తయిన తర్వాత చిన్నాను వార్డుకు తరలించారు. అయితే కొద్దిపాటి నొప్పి రావడంతో చిన్న ఆస్పత్రి సిబ్బందికి తెలియజేశాడు. దీంతో వైద్యులు సూచన మేరకు కాలికి మళ్లీ ఎక్స్ రే తీయించారు. ఎక్స్ రేలో కాలు లోపల బ్లేడ్ కనిపించడంతో సిబ్బంది భయపడ్డారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రబీ (యాసంగి) సాగుపైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు. ఈసీజను మార్చి లేదా ఏప్రిల్ వరకూ కొనసాగనుంది. రెండు రాష్ట్రాల్లో ఖరీఫ్‌లో కురిసిన కుండపోత వర్షాలతో పలు పంటలు వరద ముంపు, ఇసుక మేటలకుగురై రైతులు నష్టాలపాలయ్యారు. దీనికి తగినట్లుగా ఎరువుల కొరతప్రధానంగా యూరియా కోసం రైతులు పడరానిపాట్లు పడ్డారు. ఈ విధంగా ఖరీఫ్‌లో వర్షాభావం, అప్పుడప్పుడూ కురిసిన భారీ వర్షాలతో పంట నష్టాలను చవిచూసిన అన్నదాతలు రబీసీజన్‌పైనే ఆశలు పెట్టుకున్నారు. ఖరీఫ్‌లో వేసిన పంటలు ప్రస్తుతం చివరి దశకు చేరుకోవడం, అలాగే ఏ పంటా వేయకుండా ఖాళీగాఉన్న ప్రాంతాలతో పాటు, రబీ సీజనులో నీటి వసతి ఉంటే రబీ పంటలుగా పప్పు దినుసులు, నూనెగింజల పంటలను విత్తుకుంటే మంచిది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో అపరాల సాగువిస్తీర్ణం గణనీయంగా పెరుగుతోంది. గత కొంతకాలంగా ఆకర్షణీయంగా ఉన్న మార్కెట్ ధరలు, సంప్రదాయ పంటలకన్నా స్వల్పకాలంలో అందివచ్చే పంటలే మేలని వ్యవసాయ నిపుణులు సైతం సూచిస్తుండటంతో రైతులు రబీలో వీటి సాగుకు మొగ్గ చూపుతున్నారు. మరోపక్క రబీ పంట దిగుబడులకు సకాలంలో, తగినంత వర్షాలు కీలకంగా ఉంటాయి. రబీ పంటల సాగులో అకాల వర్షాలు రావడం వంటి పరిణామాలు సంభవించి పంటలు దెబ్బతినడం సర్వసాధారణంగా జరుగుతోంది. అయితే బోర్ల కింద కూడా వరి సాగుచేపట్టడంవల్ల నీటి వినియోగంతో పాటు, విద్యుత్ వినియోగం పెరిగి యాసంగి పంట చివరిదశలో వివిధ ప్రాంతాల్లో సాగు నీరు అందక ఎండిపోవడం గత కొన్ని సంవత్సరాలుగా పరిపాటిగా మారింది. మొత్తానికి రబీపంటలకు సరియైనవర్షపాతం, నిరంతరం విద్యుత్, ఎరువుల కొరత లేకుండా ఉండటం, అకాల వర్షాలు లేకపోతే రైతులకు ఈ సీజన్ మేలు చేస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

# రబీ రైతులకు ఎరువులు వచ్చేదెప్పుడు?

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు, దేశవ్యాప్తంగా రబీ సీజను ప్రారంభమైంది. వర్షాభావ పరిస్థితులు, భారీ వర్షాల నేపథ్యంలో ఖరీఫ్ సాగుకు దూరంగా ఉన్న రైతులు రబీకి సిద్ధమయ్యారు. ప్రస్తుత యాసంగి సీజనులో తెలంగాణ వ్యాప్తంగా 68.67లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేయనున్నారు. అయితే గత యాసంగి కన్నా ఈ సారి 16.50 లక్షల ఎకరాల విస్తీర్ణం తగ్గడం విశేషం. ఇక ప్రస్తుత సీజను అంచనా విస్తీర్ణంలో వరి 51.48లక్షల ఎకరాల్లో వేస్తారని అంచనా. యాసంగిలో సాగు చేసే విస్తీర్ణంలో ప్రధానంగా వరికి అత్యంత ప్రాధాన్యత కల్పించింది. అలాగే మొక్కజొన్న 6.45 లక్షల ఎకరాలు, శనగలు 3.04 లక్షల ఎకరాలు, వేరుశెనగ 2.60 లక్షల ఎకరాల్లో వేసే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో కేంద్రం 20.10లక్షల టన్నుల ఎరువులు రాష్ట్రానికి కేటాయించింది. ఇందులో 10.40 లక్షల టన్నుల యూరియా, 1.45 లక్షల టన్నుల డిఎపి, 7 లక్షల టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 65 వేల టన్నుల ఎమ్ఒపి, 60 వేల టన్నుల ఎస్ఎస్పి ఎరువులు ఉన్నాయి. గత ఖరీఫ్‌లో యూరియా కొరత, రైతుల కష్టాలు పడిన నేపథ్యంతో రాష్ట్రానికి కేటాయించిన 10.40 లక్షల టన్నుల యూరియాలో 6 లక్షల టన్నులను అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లో నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సరఫరా చేయాల్సిందిగా కేంద్రాన్ని సర్కార్ కోరింది. రాష్ట్రానికి కేటాయించిన ఎరువుల్లో 70 శాతం వరకు ముందస్తుగా తెప్పించుకున్నట్టయితే, ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయవచ్చని భావిస్తోంది. గత నెల నుండి ఇప్పటి వరకూ 1.88 లక్షల టన్నుల యూరియా సరఫరా అయింది. ప్రస్తుతం రాష్ట్రంలో 1.43 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 58 వేట టన్నుల డిఎపి, 2.09 లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఈ బఫర్ నిల్వలు రానున్న రోజుల్లో మరింతగా పెరుగుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. రాష్ట్రంలో యూరియా వినియోగం ప్రధానంగా డిసెంబర్ మూడో వారం నుండి ఉంటుంది. కాగా పంటలకు సకాలంలో యూరియా వేస్తే పంట ఏపుగా పెరిగి దిగుబడి కూడా పెరుగుతుంది. లేదంటే సమస్యలు తప్పవని రైతుల్లో ఆందోళన ఉంది. యూరియా కొరతతో ఒకవైపు దిగుబడి తగ్గడంతోపాటు, పైరుఎర్రబారడం, చీడపీడలు వాటి నివారణ ఖర్చు పెరగనుంది. రెండురాష్ట్రాల్లో ఎకరానికి 23 నుంచి 25 క్వింటాళ్ల ధాన్యం ఉత్పత్తి అవుతున్నది. యూరియా కొరత కారణంగా దిగుబడి 30 శాతం



తగ్గితే దాదాపు ఏడు క్వింటాళ్ల దిగుబడి తగ్గే అవకాశంఉంది. అదే జరిగితే ఒక్కోరైతు ఎకరాకు సగటున రూ. 17వేలవరకు నష్టపోతాడు. ఈఏడాది ఖరీఫ్ సేద్యానికి 9.80లక్షల టన్నుల యూరియా అవసరమని రాష్ట్ర వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్రం 9.8 లక్షల యూరియా కేటాయించింది. ఆగస్టు నాటికి కేంద్రం నుంచి 8.32లక్షల టన్నులు రావాల్సి ఉండగా, 5.12 లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. అలాగే ఏప్రిల్ 1.70లక్షల టన్నులు, మే 1.60లక్షలు, జూన్‌లో 1.70 లక్షలు, జులైలో 1.60లక్షలు, ఆగస్టులో 1.70 లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ సాంకేతిక కారణాలు, రిపేర్లతో మూడు సార్లు షట్‌డౌన్ అయింది.

దీంతో ఆగస్టువరకు 1.69లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 1.06లక్షల టన్నులు మాత్రమే సరఫరా అయ్యింది. ఈ నేపథ్యంలో యూరియా కోసం రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. రాత్రి, పగలుబేధం లేకుండా, తిండి తిప్పలు కూడా లేకుండా చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకూ కుటుంబ సభ్యులు యూరియా కోసం లైన్లలో నిలబడి వేచిఉన్నా దొరకని పరిస్థితి ఏర్పడడంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆందోళనలు చేశారు. ఇదే సమయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పంటల సాగులో రసాయనిక ఎరువుల వాడకం ఏటా భారీగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. పైర్లుపచ్చగా, ఏపుగా పెరిగి అధికదిగుబడులు సాధించాలన్న ఉద్దేశ్యంతో రైతులు అధిక శాతం రసాయనాలను వాడుతున్నారు. దీంతో పంట పొలాల్లో భాస్వరం నిల్వలు భారీగా పేరుకుపోయినట్లు గుర్తించారు. తెలంగాణలో ప్రతీఏటా వానాకాలం, యాసంగి సీజన్లలో ఒక్క యూరియానే 20లక్షల టన్నులకు పైగా వినియోగిస్తున్నట్లు అంచనా. దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రసాయనిక ఎరువులు, పురుగు మందుల వినియోగం అధికంగా ఉంది. ఏడేళ్ల కాలంలో తెలంగాణలో ఏకంగా 38 శాతం డిఎపి వినియోగం పెరిగింది. రాష్ట్రంలో వానాకాలం, యాసంగిలో ఏటా 5 లక్షల టన్నులకు పైగా డిఎపిని వినియోగిస్తున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో రైతులు రబీ తమ పొలాలను సిద్ధం చేసుకుంటుండగా, వ్యవసాయశాఖ అధికారులు వారికి అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. ఈ రబీ సీజనులో 11.91 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తారని అంచనా. ఇందుకు అనుగుణంగా రైతు సేవా కేంద్రాలు, ఏపీసీడ్స్ సంస్థలు, ప్రైవేట్ వ్యాపారులు కలిసి విత్తనాలు, ఎరువులను సిద్ధం చేశారు. ప్రధానంగా వరి, మినుము, శనగలు, పప్పుధాన్యాల సాగుఎక్కువగా ఉంటుందని అంచనా. ముఖ్యంగా ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారిస్తోంది. జీలుగ, జనుము వంటి విత్తనాలను రైతులకు 50 శాతం రాయితీతో అందిస్తోంది. వరి పండించే రైతులకు ప్రభుత్వం ఎకరానికి మూడు బస్తాల యూరియా అందజేయనుంది. మినుము, ఉద్యాన పంటల సాగు చేసే రైతులకు ఒక్కోబస్తా యూరియా ఇవ్వనున్నారు. అయితే కాంప్లెక్స్ ఎరువుల వినియోగంపై ఎలాంటి పరిమితులు విధించలేదు. రైతుసేవా కేంద్రాల్లో విత్తనాల నాణ్యతను పరీక్షించి మాత్రమే అందుబాటులో ఉంచుతున్నారు. చిరుధాన్యాల విత్తనాలను రాయితీపై అందిస్తున్నారు. అయితే ఈ ఏడాది ఖరీఫ్ సీజనుకు రాష్ట్రానికి 6.22 లక్షల టన్నుల యూరియాను కేంద్రం కేటాయించింది. ఇది అంతకు ముందు సంవత్సరం కన్నా 10,138 టన్నుల తక్కువ. గత సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 4,69,297టన్నులు సరఫరా కాగా, ఈ ఏడాది 3,72,246 టన్నుల మాత్రమే కేంద్రం నుండివచ్చింది. రాష్ట్రానికియూరియా కోత 96 వేల టన్నులకు పైగా ఏర్పడింది. ఆగస్టుకి 1 లక్షా 30 వేల టన్నుల యూరియా కేంద్రం సరఫరా చేయాల్సి ఉండగా, అందింది మాత్రం 49,485 టన్నులు మాత్రమే. ఆగస్టు నెల కోటాలో ఇంకా కేంద్రం నుంచి 81 వేల టన్నులు రావాల్సిన దానిలో 53వేల టన్నులు విడుదల చేసినా ఇంకా 28 వేల టన్నులు కేంద్రం నుంచి రావాల్సి ఉంది. దీన్ని గమనిస్తే అదనంగా కేంద్రం యూరియా కేటాయింపు ఎక్కడా కనిపించడం లేదు. దీంతో ఈ రబీ సీజనులో ఎరువులు సకాలంలో ఏ మేరకు అందుబాటులో ఉంటాయనేది రెండు రాష్ట్రాల రైతాంగంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ●

# 'చండీ' రగడ!

రాష్ట్రం

పంజాబ్

రాజకీయాలలో అదిగో పులి అంటే ఇదిగో తోక అనేవారు ఎక్కువే ఉంటారు. అక్కడ పులి నిజంగా ఉండొచ్చు.. ఉండకపోవచ్చు కానీ తోకపట్టుకు ఊరేగేవారు మాత్రం తరచుగా కనిపిస్తూనే ఉంటారు. చండీగఢ్ పరిస్థితి ఇప్పుడు అలాగే ఉంది. కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్న చండీగఢ్‌లో చట్టాలు చేసే అధికారం రాష్ట్రపతి పరిధిలోకి తేవడానికి వీలుగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తున్నట్లుగా వార్తలు బయటకు రావడంతో గత వారం రోజులుగా పంజాబ్ అంతా భగ్గుమంటోంది. పంజాబ్, హర్యానాలకు ఉమ్మడి రాజధానిగా ఉన్న చండీగఢ్‌పై హక్కు తమకే ఉన్నదని ఆప్ ప్రభుత్వం వాదన. గతం లో జరిగిన ఒప్పందాల ప్రకారం చూసినా అది సబబే అనిపిస్తుంది. తమ హక్కులను హరించడానికి కేంద్రం యత్నిస్తున్నదనీ, దానిని తాము సహించబోమనీ అంటూ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ యుద్ధాన్ని ప్రకటించారు. కేంద్రం ప్రతిపాదనకు వ్యతిరేకంగా, అనుకూలంగా రెండు వర్గాలు బయల్దేరాయి. పంజాబ్‌లో ఆప్ అధికారంలో ఉండడంతో ఆ పార్టీ అధినేత కేజ్రీవాల్ కూడా వెంటనే రంగంలోకి దిగి తాను పెద్ద ఉద్యమాన్నే నిర్వహిస్తాననీ, అవసరమైతే ఇతర రాష్ట్రాల మద్దతును కూడగడతాననీ ప్రకటించడంతో చండీగఢ్ వివాదం ఉధృత రూపం దాల్చింది. చాలాకాలం నుంచి రాజకీయ ప్రకటనలకు దూరంగా ఉంటున్న కేజ్రీవాల్‌కు చండీగఢ్ వివాదం ఊతమిచ్చినట్లయింది. ఢిల్లీలో అధికారం పోయిన తర్వాత, లిక్కర్ కుంభకోణం లో చిక్కుకొన్నప్పటి నుంచి కేంద్రానికి, బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడడం ఆయన చాలావరకు తగ్గించారు. ఆయనపై నమోదైన కేసులు కావచ్చు, ఆప్‌కు ఆదరణ తగ్గుతూండడం కావచ్చు. మొత్తానికి నిశ్శబ్దంగా ఉంటున్నారు. అయితే చండీగఢ్ వివాదం మొదలు కాగానే దానిని జాతీయ సమస్యగా చేసి దాని నుంచి లబ్ధి పొందాలనుకున్నారు. కానీ కేంద్రమే కొంత వెనక్కి తగ్గినట్లు కనిపించడంతో కేజ్రీవాల్ కూడా మళ్లీ నిశ్శబ్దంగా ఉన్నారు. అయితే జరగ వలసిన నష్టం ఈలోగా జరిగిపోయింది. చండీగఢ్ కేంద్రంగా

**ఎ.వి.వి ప్రసాద్**

సెంటిమెంట్ రాజకీయాలు మొదలయ్యాయి. చట్టసభల్లేని కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ దీవులు, దాద్రానాగర్ హవేలీ తరహాలో చండీగఢ్‌ను కూడా రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి తేవడానికి కేంద్రం యోచిస్తున్నట్లుగా ప్రచారంలోకి వచ్చింది. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కేంద్రం బిల్లు ప్రవేశపెట్టనున్నదని కూడా ప్రచారమైంది. ఒకవేళ అటువంటి బిల్లును ప్రవేశపెట్టి, అది పార్ల మెంటు ఆమోదం పొందితే పంజాబ్ గవర్నర్ పర్యవేక్షణలో ఉన్న చండీగఢ్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్థాయి అధికారి స్వతంత్ర పాలకుడుగా నియమితుల వుతారు. ఆ బిల్లు వల్ల చండీగఢ్‌పై నియంత్రణ తోపాటు నేరుగా చట్టాలు చేసే



భగవంత్ మాన్

అధికారం రాష్ట్రపతికి లభిస్తుంది. ఆ కారణంగా రాష్ట్రపతి కేంద్రానికి అనుగుణమైన నిర్ణయాలు తీసుకొంటారనీ, ఫలితంగా రాష్ట్రానికి నష్టం చేకూరుతుందనీ భావిస్తూ ఆప్ సహా పలు రాజకీయ పార్టీలు వ్యతిరేకించడం ప్రారంభించాయి. ఆప్‌కు కాంగ్రెస్ కూడా వంత పాడింది. చండీగఢ్ కోసంచేసే చట్టాల ప్రక్రియను సరళం చేయడానికే తాము ఆ ప్రతిపాదన చేశామని కేంద్రం వివరణ ఇచ్చినా ఆప్ వ్యతిరేకిస్తూనే ఉంది. రాష్ట్రంలో పలుచోట్ల ర్యాలీలు నిర్వహించింది కూడా. ఆ ప్రతిపాదనపై ముందుకు వెళ్లడం లేదని కేంద్రం కూడా ప్రకటించింది. అయినా అటు ఆప్, ఇటు కాంగ్రెస్ రాష్ట్రంలో ఆందోళనలు జరుపుతూనే ఉన్నాయి. 1966లో పంజాబ్, హర్యానా రాష్ట్రాలను ఏర్పాటు చేసినప్పుడు చండీగఢ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ఉమ్మడి రాజధాని చేశారు. ఇది ప్రస్తుతం పంజాబ్ గవర్నర్ పాలనలో ఉంది. 1984కు ముందు చండీగఢ్‌కు చీఫ్ సెక్రటరీ స్వతంత్ర హోదాలో అడ్మినిస్ట్రేటర్‌గా ఉండేవారు. అయితే కొన్ని సందర్భాల్లో చండీగఢ్ పై పంజాబ్ ఎలాంటి పెత్తనం చలాయించలేక పోవడంతో ఆ ప్రాంతాన్ని రాష్ట్రంలో కలిపేయాలనే డిమాండ్ వచ్చింది. శీతాకాల సమావేశాల్లో కేంద్రం రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెడితే తాము దానిని అడ్డుకొంటామని శిరోమణి అకాలీ దళ్ కూడా ప్రకటించింది. చండీగఢ్‌ను 240వ అధికరణం పరిధిలోకి తెస్తే దానిపై సర్వాధికారాలు రాష్ట్రపతి చేతిలోకి వెళ్తాయి. దానివల్ల తాము రాజకీయంగా నష్టపోతామని పార్టీలు భావిస్తున్నాయి. ముఖ్యంగా భగవంత్ మాన్ చేస్తున్న ప్రచారం అలాగే ఉంది. చండీగఢ్‌ను కేంద్రం స్వాధీనం చేసుకొంటోందనీ, అలా జరిగితే పంజాబ్‌కు తీవ్ర నష్టం వాటిల్లుతుందనీ ప్రచారం చేస్తున్నారు. దీనికి ప్రజల్లోని కొన్ని వర్గాల నుండి తగిన స్పందనే లభిస్తోంది. నిజంగా కేంద్రం తమ హక్కులను హరించివేస్తుందనే భయం కొందరిలో ఎక్కువైంది. దీనితో ఆప్ పిలుపుమేరకు వారు రకరకాల ఆందోళనలు కొనసాగిస్తున్నారు. నిజానికి చండీగఢ్‌లో కొన్ని పాత సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయి. చండీగఢ్‌ను పూర్తిగా పంజాబ్‌కు ఇచ్చివేసి, అక్కడి కొన్నిప్రాంతాలను హర్యానాకు బదలీ చేసే విధంగా 1986 లోనే రాజీవ్ గాంధీ లోంగోవాల్ ఒప్పందం కుదిరింది. అయితే నేటికీ అది అమలు లోకి రాలేదు. ఆ ఒప్పందం అమలు జరిగి ఉంటే ఇప్పుడీ సమస్యలు వచ్చి ఉండేవి కాదు. ఉద్యోగ నియామకాలు, ఇతర పాలనా విధానాలు పెద్ద సమస్యలే సృష్టిస్తున్నాయి. ఆ ఒప్పందం అమలు జరిగితే ప్రధానంగా ఉద్యోగ నియామకాల సమస్య పెరిగి ఉండేది కాదు. చండీగఢ్ ను 240వ అధికరణం లోకి తేవడానికి బదులుగా గతంలోని లోంగోవాల్ ఒప్పందం ప్రకారం పంజాబ్ లో కలిపివేస్తే అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయి. కేంద్రం ఈ దిశగా ఆలోచించడం అవసరం. ●

# చిక్కుతెచ్చిన 'ఇమ్రాన్' భద్రత!

దేశం

పాకిస్థాన్

అంతర్గత సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న పొరుగుదేశం పాకిస్థాన్‌లో మరో చిక్కువీడని సమస్య షరీఫ్ సర్కారుకు వచ్చిపడింది. అదే తన ప్రధాన ప్రత్యర్థి పిటీఐ పార్టీ అధినేత ఇమ్రాన్‌ఖాన్ మృతి చెందారన్న ప్రచారం. ఈ ప్రచారం నుంచి బయటపడేందుకు పాక్ సర్కారు ఆపసోపాలు పడుతోంది. మిలిటరీచీఫ్ ఆసిమ్ మునీర్‌కు విశేషాధికారాలు సంక్రమించిన తర్వాతనే పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు ప్రాణహాని ఉందన్న భయాందోళనలు కుటుంబ సభ్యులు వ్యక్తంచేస్తూనే ఉన్నారు. దీనికితోడు గడచిన వారం రోజులుగా ఎవ్వరినీ జైలు అధికారులు అనుమతించకపోవడంతో ఈభయాలకు మరింత ఊతం లభించినట్లయింది. దీనికితోడు పక్కలో బల్లెంగా ఉన్న బలూచిస్తాన్ విదేశాంగశాఖ తమ అధికారిక సోషల్ మీడియాలోనే పాక్ ఆర్మీచీఫ్ ఆసిమ్ మునీర్, నిఘావిభాగం ఐఎస్ఐలు కలిసి ఆయన్ను చంపేసారని వార్తలు వస్తున్నట్లు కూడా ప్రకటించింది. ఈ వార్తలకు తోడు ఈవారంలోనే ఇమ్రాన్ సోదరీమణులను జైలులో కలిసేందుకు నిరాకరించడం, పిటిఐ పార్టీ సీనియర్ నేతలను కూడా జైలు అధికారులు అనుమతించకపోవడంపై పార్టీలోను, ఇమ్రాన్ అభిమానుల్లోను తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. రాజకీయ ఖైదీగా తన తండ్రిని 865 రోజులుగా నిర్బంధించారని, ఇప్పటికీ కేసులపేరుతో విచారణలని చెప్పి జైలుకే పరిమితం చేస్తున్నారని ఇమ్రాన్ కుమారుడు ఖాసింఖాన్ వాపోయారు. అయినా కూడా షరీఫ్ సర్కారుఇప్పటికీ క్లుప్తంగా మాత్రమే జవాబిచ్చి ఊరుకుంది. పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ (పిటిఐ)స్థాపించిన తిరుగులేని మెజార్టీతో ఎన్నికైన మాజీ క్రికెటర్ ఇమ్రాన్‌ఖాన్ తదనంతర పరిణామాల్లో పదవిని కోల్పోయారు. 13పార్టీలు కలిసి ఆయనకు మద్దతు ఉపసంహరించి పదవి నుంచి దింపేయడం ఆపైషరీఫ్‌ప్రభుత్వం పగ్గాలు చేపట్టడం, అప్పటినుంచి ఇమ్రాన్‌కు గడ్డురోజులు దాపురించడం జరిగిన సంగతి మనందరికీ తెలిసిందే. షరీఫ్‌ప్రభుత్వం తనపై సుమారు 125కి పైగా కేసులు నమోదు చేసిందని, వీటిలో ఏ ఒక్కటి కూడా ఆధారాలు చూపించలేకపోయిందని చెపుతూ వస్తున్న ఇమ్రాన్ ఖాన్‌కు తోషాఖానా కేసులోను, మరో రెండుకేసుల్లో

**గన్ని మోహన్**

జైలుశిక్షలు అనుభవించాల్సివచ్చింది. రావల్పిండిలో ఉన్న ఆడియాల జైలు నుంచి తన తండ్రిని తరలించారని భయం కూడా వ్యక్తంచేసిన వారసుడు తన తండ్రి భద్రతపై సర్కారు సమగ్ర స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్‌చేసారు. 2023 నుంచి జైలులోనే కొనసాగుతున్న పాక్ మాజీ ప్రధానికి విఐపి సౌకర్యాలు కల్పిస్తున్నామని, అయనకు సకల సౌకర్యాలు అందుతున్నాయని జైలు అధికారులు చెపుతున్నారు. రెండువేల కోట్ల రూపాయల అవినీతి కేసులోనే ఇమ్రాన్ జైలుశిక్ష అనుభవిస్తున్నారు. దీనికంతటికీ ప్రధాన కారణం మూడు వారాలుగా ఇమ్రాన్‌ను కలిసేందుకు ఎవ్వరినీ అనుమతించడంలేదు. కుటుంబ సభ్యులు,



ఇమ్రాన్‌ఖాన్

న్యాయ సలహాదారులను కూడా తిరస్కరించారు. దీనితో ఇమ్రాన్ అసలు బతికే ఉన్నారా అన్న భయాలు అటు పార్టీకేడర్‌లోను, కుటుంబ సభ్యుల్లోను వ్యక్తం అయింది. వారం రోజులుగా పాక్ సోషల్ మీడియాలో వేరీస్ ఇమ్రాన్‌ఖాన్ అన్న హ్యాష్‌ట్యాగ్ వైరల్‌అవుతోంది. నిజానికి ఆడియాలా జైలులో వారానికి ఒకరోజు మాత్రమే ఖైదీలను సందర్శించేందుకు అనుమతిస్తారు. అయితే ఇమ్రాన్‌ను కలిసేందుకు భారీ సంఖ్యలో పిటిఐ కార్యకర్తలు, నాయకులు జైలు ముందుకు రావడంతో జైలు అధికారులు అనుమతించలేదని, పైగా ఇమ్రాన్ జైలులో తనను కలిసేందుకు వచ్చినవారిలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేయాలని, దాడులు చేయాలని ఆందోళనలు కొనసాగించాలని నూరిపోస్తున్నారని అందుకే అనుమతులపైఆంక్షలు ఉన్నాయని జైలు అధికారులు స్పష్టం చేయడాన్ని చూస్తుంటే జైలు జీవితంలో కూడా ఇమ్రాన్‌కు ప్రత్యర్థుల నుంచి ఇబ్బందులు తప్పడంలేదనిపిస్తోంది. పిటిఐ సీనియర్‌నేత జుల్ఫీ బుఖారీ తాను కొన్నివారాలుగా ఆయన్ను కలవలేదని, ఆయన పరిస్థితి రోజు రోజుకూ దిగజారుతోందని ప్రకటించడం పైగా ఇమ్రాన్‌కూడా జైలులో తనకేదయినా ప్రాణహాని జరిగితే అందుకు ఆర్మీచీఫ్ ఆసిమ్‌మునీర్‌దే కీలక పాత్ర అవుతుందని, ఇందుకు షరీఫ్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని కూడా స్పష్టం చేయడం వంటివి పిటిఐలో ఆయన భద్రతపట్ల సవాలక్ష అనుమానాలను రేకెత్తించాయి. ఇమ్రాన్ ఆరోగ్యంపై వస్తున్న సోషల్‌మీడియా పోస్టులన్నీ కూడా భారత్, ఆఫ్ఘనిస్తాన్ నుంచే వస్తున్నాయని విదేశీ సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్ ఖాతాల ద్వారానే తమ నాయకుడి భద్రతపై అనుమానాలు పోస్టు చేసారని, దీనిపై సంకీర్ణ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలంటూ పిటిఐ నాయకులు, ఇమ్రాన్ అక్కచెల్లెళ్లు డిమాండ్ చేసినా పాక్ సర్కారు మాత్రం మౌనముద్రలోనే ఉండిపోయింది. ఫోన్ కాల్స్ లేవని, విజిటర్స్‌ను కలుసుకోనీయడం లేదని, తన తండ్రి ఆరోగ్యం పైనా స్పష్ట మైన సమాచారం లేదన్న వారసుడి ఆందోళనకుకూడా పాక్ సర్కారు నోరుమెదప లేదు. అయితే పంజాబ్ ప్రావిన్స్ ప్రభుత్వం మాత్రంఇమ్రాన్‌ను తరలించడం అవాస్తవమని, ఆయన రాజకీయ సమావేశాలు నిర్వహిస్తున్నారని, ప్రదర్శనలు, అల్లర్లకు సూచనలిస్తున్నారని అటు జైలు పర్యవేక్షకుడు, పాక్ సమాచార మంత్రి అజ్మాబుఖారి చెప్పడాన్ని చూస్తుంటే పాక్ జైలులో నిర్బంధ ఖైదీగా ఇమ్రాన్‌ను కొనసాగించాలన్న లక్ష్యం కనిపిస్తోంది. క్రికెటర్‌గా ప్రపంచ ఖ్యాతిని ఆర్జించిన ఇమ్రాన్‌కు భద్రత కొరవడిందన్న వార్త మాత్రం ఇప్పుడు ముస్లింలీగ్ దేశాల్లోనే కాకుండా ఇతర ప్రపంచ దేశాల్లోను, అందులోను క్రికెట్ ప్రపంచంలో కలకలంరేకెత్తించే అంశమే. మొత్తంగా చూస్తే ఖైదీపేరిట ఇమ్రాన్‌ను మానసిక క్షోభకు గురిచేసి తీవ్ర అనారోగ్యానికి గురి చేయాలనే ఆర్మీ చీఫ్, పాక్ సర్కారులు కుట్రలు చేస్తున్నాయని కుటుంబ సభ్యులు చేస్తున్న ఆరోపణలపై ఇపుడు షరీఫ్ జవాబుదారీ కావాల్సివస్తోంది. ●

# ప్రపంచాన్ని వణికిస్తున్న ప్రకృతి విపత్తులు

**బైరబోయిన వేంకటేశ్వర్లు**

ఈ భూమ్మీద ఉన్న అన్ని జీవులలో మనిషి జన్మ ప్రత్యేకమైనది. ఏ జీవికి లేనట్టుగా ఒక తరం నిర్మించిన వారధిపై మరో తరం జీవనం సాగిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొన్ని వందల కోట్ల ప్రజల అవసరాలను తీర్చడానికి మొదటగా బలి అవుతుంది ప్రకృతే అన్నది మనిషి గమనించాలి. పారిశ్రామిక విప్లవం మొదలవక ముందు భూమి మీద వంట చెరుకుని మండించడం తప్ప కర్బన ఉద్గరాలు వెలువడేవి కావు. పారిశ్రామిక విప్లవ ప్రభావంతో యాంత్రీకరణ పెరిగి ఇంధనంగా శిలాజ ఇంధనాలైన బొగ్గు, చమురు, సహజవాయువు వాడడం మొదలైంది. అప్పటినుండి శిలాజ ఇంధనాలను మండించడం ద్వారా కర్బన ఉద్గారాల వ్యాప్తి పర్యావరణంలోకి విడుదలై విషతుల్యం చేయడం మొదలు పెట్టాయి. తాజా నివేదికల ప్రకారం 2025 సంవత్సరంలో ఇప్పటివరకు ప్రపంచ వ్యాప్తంగా శిలాజ ఇంధనాలను మండించడం ద్వారా 42 బిలియన్ టన్నుల సిఒ2 వాతావరణంలో కలిసింది. అందులో చైనా 32 శాతం ఉద్గారాలను విడుదల చేస్తూ ప్రపంచంలో మొదటి స్థానంలో ఉండగా తరువాతి స్థానాలలో అమెరికా(13శాతం), ఇండియా(8శాతం), యూరప్ దేశాలు(6 శాతం), జపాన్, ఇండోనేషియాలున్నాయి. ఈ ఉద్గారాల వలన భూతాపం పెరిగి వరదలు, కరువు, తుఫానులు, మంచు కరిగి సముద్రమట్టలు పెరగడం వంటి ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయి. గత పక్షం రోజుల క్రితం ఫంగ్ వాంగ్, కల్మాగి అనే టైఫూన్లు ఫిలిప్పైన్స్ దేశానికి అపార నష్టాన్ని చేసాయి. గత నెలలో కరేబియన్ దీవుల్లో సంభవించిన మెలిస్సా హరికేన్ తీరప్రాంతంలోనీ ఇళ్లను, విద్యుత్ లైన్లను, పంటలను, ఫిషింగ్ బోర్డ్స్, పరిశ్రమలను టూరిజం స్పాట్లను సర్వనాశనం చేసింది. ఈ ప్రకృతి విపత్తు చేసిన నష్టం సుమారుగా ఒక జమైకా దీవిలోనే 7 బిలియన్ డాలర్లుగా, మెలిస్సా హరికేన్ చేసిన నష్టం కరేబియన్ దీవుల జి.డి.పిలో 30శాతంగా ఉందని అంచనా వేశారు. ఈ ఒక్క సంఘటన ప్రకృతి విపత్తులు రాబోయే రోజులలో జీవజాలాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో అర్థంచేసుకోవచ్చు. ఇది ఇలాగే కొనసాగితే భూమి మీద మానవాళి ఉనికికే పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. ప్రపంచ దేశాలతో అభివృద్ధిలో పోటీపడుతూ మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనీ లక్ష్యంగా పెట్టు కొన్న మన దేశం, కర్బన ఉద్గారాల వ్యాప్తి చేసి వాతావరణ మార్పులకు కారణమవుతున్న దేశాలలో మూడో స్థానంలోఉంది. దేశంలో ఈ కర్బణ ఉద్గారాలు ఇంధన శాఖ(75శాతం), వ్యవసాయ రంగం(14 శాతం), పారిశ్రామిక రంగం (8శాతం) రవాణా, వ్యర్థాల (3శాతం) నుండి వెలువడుతున్నాయి. దేశంలో వెలువడే ఉద్గరాలలో ఎక్కువ శాతం ఇంధన రంగంనుండే వస్తున్నాయి. జనాభా పరంగా మనదేశం ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది. దేశంలోని 140 కోట్ల ప్రజల విద్యుత్ అవసరాలు తీర్చడానికి, విద్యుత్ ఉత్పత్తికి జెనరేటింగ్ స్టేషన్లు ప్రధానంగా బొగ్గుపై ఆధారపడుతున్నాయి. శిలాజ ఇంధనమైన బొగ్గును మండించడం వల్ల కర్బన ఉద్గరాలు వాతావరణంలో కలుస్తున్నాయి. ప్రధానంగా వేగంగా వృద్ధి చెందుతున్న పట్టణీకరణ, చెట్లను నరకడం, రసాయన ఎరువులు వాడడం, పంట వ్యర్థలను కాల్చడం, వాహనాల నుంచి వెలువడే పొగ, అడవుల నరికివేత, భూమిలో కలవని ప్లాస్టిక్ వ్యర్థాలను వాడడంవల్ల పర్యావరణం సమతుల్యత లోపించి వాతావరణ మార్పులు సంభవిస్తున్నాయి. గ్రీన్‌హౌస్ గ్యాస్ కారణంగా భూతాపం పెరగడం వల్ల మంచు కరగి సముద్ర మట్టాలు పెరగడం, వరదలు, కరువు, తుఫానులు వంటి ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయి. కొవిడ్ కాలం నుండి గమనిస్తే ప్రతి సంవత్సరం అతివృష్టితో దేశమంతా వరదలు సంభవిస్తు వస్తున్నాయి. గడిచిన సంవత్సరం 2024 అత్యంత వేడి సంవత్సరంగా నమోదైంది. పేద ధనిక అని తేడా లేకుండా విచ్చలవిడిగా చేస్తున్న కాలుష్యానికి వాతావరణ మార్పులతో ఋతువుల గమనం



మారి మొదటగా బలవుతుంది రైతులే అని చెప్పాలి. దేశానికి వెన్నుముక రైతని అంటాము కానీ ఆ రైతు వెన్నుముకను విరుస్తున్నాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులు. దేశంలో గత ఐదేళ్లలో ఫని(2020), అంఫాన్ (2021), టౌక్తే(2022), బిపోర్జాయ్(2023), రెమోల్ (2024), మోంత(2025) తుఫానులు సంభవించి అపార ధన, ప్రాణ, పంటనష్టాలను కలిగించాయి. వాతావరణ మార్పులలో నియంత్రణ రాకుంటే 140 కోట్ల ప్రజలకు అన్నం పెడుతున్న వ్యవసాయ రంగం కుంటుపడే అవకాశం ఉంది. అలాగే పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత క్షీణించి జనజీవనం స్తంభించిన సందర్భాలున్నాయి. వారసత్వమే సంపదగా భావించే భారతీయులు భవిష్యత్ తరాలకు మాత్రం కలుషితమైన పర్యావరణాన్ని అందిస్తున్నారు. మనషి సృష్టించే సంపద భవిష్యత్ తరాల జీవన ప్రమాణాలు పెంచేదై ఉండాలి కానీ కనీసం బ్రతకడానికి కావలసిన ప్రాణవాయువును భవిష్యత్ తరాలకు దూరం చేసేలా ఉండకూడదు. పెరుగుతున్న భుతాపాన్ని తగ్గించడానికి, వాతావరణంలో విడుదలయ్యే కర్బన ఉద్గారాల నియంత్రణకు, భూమిని కలుష్యరహితంగా మార్చడానికి ప్రపంచ దేశాలు ఐకమత్యం, దేశాల మధ్య సమన్వయం కోసం దేశాలన్నీ ప్రతి సంవత్సరం కాప్ శిఖరాగ్ర సమావేశాలు నిర్వహిస్తున్నాయి. వీటిలో క్యోటో ప్రోటోకాల్(1997), ప్యారిస్ ఒప్పందం (2015) అత్యంత ప్రాధా న్యత సంతరించుకున్నా సమావేశాలు. ప్యారిస్ ఒప్పందానికి పదేండ్లు గడిచిన సందర్భంగా అమెజాన్ నదిపరివాహక వర్షారణ్య ముఖద్వారం అయినా బ్రెజిల్ దేశంలోని బెలం నగరంలో జరిగిన అంతర్జాతీయ పర్యావరణ శిఖరాగ్ర సదస్సు కాప్-30 ఫలితాలు ఆశించిన స్థాయిలో లేవనే చెప్పాలి. వాతావరణ మార్పులకు కారణమవుతున్న శిలాజ ఇంధనాల వాడకం తగ్గించడానికిధనిక దేశాలు అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలకు ఆర్థిక సహాయం చేయాలనే భావనాతోగత ఏడాది వాతావరణ ఆర్థిక నిధిని ఏర్పాటు చేస్తూ, ధనిక దేశాలన్నీ ఏడాదికి 100బిలియన్ డాలర్లను సమకూర్చే విధంగా నిర్ణయం తీసుకున్నాయి. ప్రస్తుత సమావేశంలో ఆ లక్ష్యాన్ని మూడు రేట్లకు పెంచుతూ 300బిలియన్ డాలర్లుగా నిర్ణయించారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ద్వారా 1.3 ట్రిలియన్ డాలర్లు 2035 వరకు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. పారిశ్రామిక విప్లవానికి ముందు ఉన్నసగటు భూమి ఉష్ణోగ్రతను ఆధారంగా చేసుకొని ప్రస్తుత భూ ఉష్ణో గ్రతను పోల్చి భుతాపన్ని కొలుస్తారు. దీని పరిమితి 2015 ప్యారిస్ ఒప్పందంప్రకారం 1.5దాటకుండా ఉండాలని ప్రపంచ దేశాలునిర్ణయించాయి. దీనినే ఈసమావేశాలలో అన్నిదేశాలు బలపరిచాయి. ప్రస్తుత పరిస్థితుల నుండి తమ ఆశయాల(వాతావరణ మార్పునకు సంబంధించిన) సాధనకు తీసుకున్న జాతీయ నిర్ణీత విధానాల ప్రకటన, ఉష్ణమండల అరణ్యాల పరిరక్షణ, శిలాజ ఇంధనాల వాడకం నుండి దశలవారీగా పరివర్తన, ప్రపంచ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల గుర్తింపువంటి సూక్ష్మ విషయాలకే ఈ సదస్సు పరిమితమైంది. అతిపెద్ద కర్బన ఉద్గార దేశంగా ఉన్న చైనా ఈ సమావేశాల్లో సంయమనం పాటిస్తే రెండవ స్థానంలో ఉన్నఅమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాత్రంప్యారిస్ ఒప్పందం నుండి వైదొలుగుతాం అనేప్రకటన చేస్తూవచ్చాడు. ఉక్రెయిన్ రష్యా యుద్ధాలు, గాజాలోపరిస్థితులు, కొన్ని దేశాలు తమ సౌభ్రాతృత్వం దెబ్బతీసేలా ఉంటే అణుదాడులకు సిద్ధమనే ప్రకటనల నేపథ్యంలో కాప్30సదస్సు కొద్దిపాటి విషయాలకే పరిమితమై విప్లవాత్మక నిర్ణయలేవీతీసుకోలేదు అనడంలో సందేహంలేదు. ధనిక దేశాలసాయం ఎంతవరకు చేస్తాయనేది ప్రశ్నార్థకమే. అభివృద్ధి చెందిన దేశాలే పర్యావరణాన్ని ఎక్కువ విషతుల్యం చేస్తున్నాయి. ఉన్నవాడి విలాసానికి లేనివాడి జీవితం బలిఅన్నట్టు ధనిక దేశాలు శిలాజ ఇంధనాలను వాడుకుంటూ ఆర్థికంగా బలపడుతుంటే వాటి పర్యవసనాలు మాత్రంపేదదేశాలు అనుభవిస్తున్నాయి. మానవాళి అభివృద్ధిపరంగా సౌకర్యాలపరంగా ఎంత పరిగెత్తిన భావి తరాలకు కనీసప్రాణవాయువునియ్యని అభివృద్ధిదండగెఅన్నది తెలుసుకోవాలి. ఇప్పటికైనా అన్ని దేశాలు సమిష్టిగా వాతావరణాన్ని కలుష్యరహితం చేయాడానికి కృషిచేయాలి. ●




దిత్వా తుఫాను ప్రభావంతో శనివారం శ్రీలంకలోని పలు ప్రాంతాలు జలదిగ్బంధానికి గురైన దృశ్యం

# మా కమాండర్ హత్యకు ప్రతీకారం తప్పదు..

## ఇజ్రాయెల్‌కు హెజ్‌బొల్లా చీఫ్ హెచ్చరిక



**బీరూట్, నవంబరు 29:** తమ దళ కమాండర్‌ను చంపినందుకు ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకునే హక్కు తమకు ఉందని హెజ్బొల్లా గ్రూప్ అధినేత నయీమ్ ఖాసెమ్ హెచ్చరించారు. పశ్చిమాసియాలో మరో యుద్ధం వచ్చే అవకాశం ఉందని ఆయన నొక్కిచెప్పారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందనే భయాలు పెరుగుతున్న నేపథ్యంలో ఖాసెమ్ టెలివిజన్‌లో మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఆయుధ కేంద్రాలను వదిలిపెట్టాలనే ఇజ్రాయెల్ డిమాండ్‌ను హెజ్బొల్లా ఇప్పటికే చాలాసార్లు తిరస్కరించింది. ఈనెల 23న బీరుట్ శివారుల్లో జరిగిన దాడిలో హెజ్బొల్లా టాప్ కమాండర్ హైదర్ అలీ తబ్తాబాయ్ మరణించారు. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం తర్వాత హమాస్‌కు మద్దతుగా హెజ్బొల్లా, యెమెన్‌లోని హౌతీలు దాడులు చేసిన విషయం తెలిసిందే. నయీమ్ ఖాసెమ్ మాట్లాడుతూ తమ ప్రతీకార చర్యల సమయాన్ని తామే నిర్ణయిస్తామని చెప్పారు. ఇజ్రాయెల్ విస్తృత వైమానిక దాడులు చేస్తామనే బెదిరింపులకు తాము లొంగబోమనన్న ఆయన కొత్త యుద్ధం వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. 'యుద్ధాన్ని మీరు ఆశిస్తున్నారా అయితే అది ఎప్పుడైనా సాధ్యమే. అవును, ఈ అవకాశం ఉంది, యుద్ధం రాకపోయే అవకాశం కూడా ఉందని ఖాసెమ్ అన్నారు. ఘర్షణలపై తమ వైఖరి గురించి ఖాసెమ్ స్పష్టంగా చెప్పనప్పటికీ లెబనాన్ తన సైన్యం, ప్రజలపై ఆధారపడి ఇజ్రాయెల్‌ను ఎదుర్కోవడానికి ఒక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. పోప్ లియో రాబోయే లెబనాన్ పర్యటన శాంతిని తీసుకురావడంలో, ఇజ్రాయెల్ దురాక్రమణను ముగించడంలో సహాయపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అటు, హెజ్బొల్లా సహా దేశంలోని ఇతర మిలిటెంట్ గ్రూపులను త్వరగా నిరాయుధులను చేయాలని లెబనాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ నుంచి ఒత్తిడి పెరుగుతోంది. ఈ క్రమంలో దేశ దక్షిణ ప్రాంతంలో హెజ్బొల్లా ఆయుధాలను స్వాధీనం చేసుకోవడానికి లెబనాన్ సైన్యం చేస్తున్న ప్రయత్నాలు సరిపోవని ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి అవిచాయ్ అడ్రీ వ్యాఖ్యానించారు. ఖాసెమ్ ప్రసంగం ముగిసిన కాసేపటికే ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. 'హెజ్బొల్లా మోసం చేస్తూ, తమ ఆయుధాలను రహస్యంగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తోంది' అని అడ్రీ ఎక్స్‌లో ఆరోపించారు. అయితే, ఇజ్రాయెల్ తన దాడులు, ఆక్రమణలను కొనసాగిస్తున్నంత కాలం ఆయుధాలను వదులుకోవడానికి తాము సిద్ధంగా లేమని హెజ్బొల్లా స్పష్టం చేసింది.

## 62వ యేట ఆస్ట్రేలియా ప్రధాని వివాహం..



**కాన్‌బెర్రా, నవంబరు 29:** ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ అల్బనీస్ తన ప్రేయసి జోడీ హేడెన్‌ను వివాహం చేసుకున్నారు. 62 ఏళ్ల అల్బనీస్, ఆర్థిక సేవల రంగంలో పనిచేస్తున్న జోడీ హేడెన్‌తో ఒక్కటయ్యారు. ఈ పెళ్లితో ఆయన ఒక అరుదైన రికార్డును కూడా సొంతం చేసుకున్నారు. ఆదేశ చరిత్రలో అధికారంలో ఉండగా వివాహం చేసుకున్న మొట్టమొదటి ప్రధానిగా ఆయన నిలిచారు. కాన్‌బెర్రాలోని ప్రధాని అధికారిక నివాసం ది లాడ్జ్ గార్డెన్‌లో కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య ఈ వివాహ వేడుక నిరాడంబరంగా జరిగింది. పెళ్లి తర్వాత, వధువు చేతిని పట్టుకుని ఉన్న ఒక వీడియోను మ్యారీడ్ అనే ఒకే ఒక్క పదంతో ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మా భవిష్యత్ జీవితాన్ని కలిసి పంచుకోవాలన్న మా ప్రేమను, నిబద్ధతను కుటుంబం, స్నేహితుల ముందు పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ జంట ఒక ప్రకటనలో తెలిపింది. ఈ వేడుకలో అల్బనీస్ పెంపుడు కుక్క టోటో రింగ్ బేరర్‌గా వ్యవహరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 2024 వాలెంటైన్స్ డే రోజున అల్బనీస్ ఆమెకు ప్రపోజ్ చేశారు. అల్బనీస్‌కు 2019లో మొదటి భార్యతో విడాకులు కాగా, వారికి నాథన్ అనే కుమారుడు ఉన్నాడు. అయిదేళ్ల క్రితం మెల్‌బోర్న్‌లో జరిగిన ఒక బిజినెస్ డిన్నర్‌లో అల్బనీస్, హేడెన్‌కు పరిచయం ఏర్పడింది. నూతన దంపతులు సోమవారం నుంచి ఐదు రోజుల పాటు ఆస్ట్రేలియాలోనే హనీమూన్‌కు వెళ్లనున్నారు.

## తండ్రితో గొడవపడి పాక్ సరిహద్దు దాటేసిన భారతీయుడు

### మూడునెలలుగా పాక్ అదుపులోనే ఉన్న పంజాబీ యువకుడు



**గువాహతి, నవంబరు 29:** పాకిస్థాన్‌లోని పంజాబ్ పోలీసులు సరిహద్దులు దాటి వచ్చిన ఒక భారతీయుణ్ణి అదుపులోకి తీసుకున్నారు. పొరపాటున అతడు తమ దేశంలోకి ప్రవేశించాడని తెలిపారు. తండ్రితో జరిగిన వివాదం కారణంగా అతడు ఇంటి నుంచి వెళ్లిపోయి, సరిహద్దు దాటి పాకిస్థాన్‌లోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. ఈ ఘటన మూడు నెలల క్రితం చోటు చేసుకున్నప్పటికీ, ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాక్ భూభాగంలోకి ప్రవేశించిన భారతీయుడిని అరెస్టు చేసినట్లు పాకిస్థాన్ అధికారులు ధృవీకరించారు. అసోంకు చెందిన 31 ఏళ్ల బీజే సింగ్ ఆగస్టు 16న పంజాబ్ సరిహద్దును దాటి తమ దేశంలోకి ప్రవేశించాడని అక్కడి అధికారులు వెల్లడించారు. సరిహద్దు ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో అతడిని అదుపులోకి తీసుకున్నట్లు వారు తెలిపారు. బీజే సింగ్ దాదాపు 100 రోజులుగా తమ ఆధీనంలో ఉన్నాడని వారు పేర్కొన్నారు. విచారణ సందర్భంగా అతడి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండటంతో లాహోర్ నుంచి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాసూర్ పోలీస్ స్టేషన్‌కు అతడిని అప్పగించినట్లు అధికారులు తెలిపారు. కుటుంబ కలహాల కారణంగా తండ్రి బర్షన్ సింగ్‌తో గొడవపడి ఇంటి నుంచి బయటకు వచ్చినట్లు బాధితుడు విచారణలో వెల్లడించినట్లు సమాచారం. అతడు తమ దేశంలోకి అక్రమంగా ప్రవేశించినందుకు అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ఒక డాక్టర్, మూడు పెళ్లిళ్లు: ఢిల్లీ పేలుళ్ల సూత్రధారి షాహీన్ కథ



**న్యూఢిల్లీ, నవంబరు 29:** ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట సమీపంలో ఇటీవల జరిగిన పేలుళ్ల కేసులో ప్రధాన నిందితురాలిగా 46 యేళ్ల మహిళా డాక్టర్ షాహీన్ సయీద్ పేరు బయటకు రావడం సంచలనం సృష్టిస్తోంది. ఒక వైద్యురాలు, రెండు విఫలమైన వివాహాలు, కొత్తగా దొరికిన ప్రేమ.. చివరికి ఆమెను ఉగ్రవాదం వైపు ఎలా నడిపించాయో దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. దర్యాప్తు వర్గాల సమాచారం ప్రకారం ఢిల్లీ పేలుళ్ల కేసులో నిందితుడిగా ఉన్న మరో డాక్టర్ ముజమ్మిల్ షకీల్‌ను షాహీన్ 2023 సెప్టెంబర్‌లో వివాహం చేసుకుంది. ఈ బంధమే ఆమెను ఉగ్రవాద ప్రపంచంలోకి లాగిందని అధికారులు భావిస్తున్నారు. లక్నోలో విద్యావంతుల కుటుంబంలో పుట్టిన షాహీన్, అలహాబాద్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసి ఫార్మకాలజీలో స్పెషలైజేషన్ చేసింది. 2003లో ఆమె నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ జాఫర్ హయత్‌ను వివాహం చేసుకుంది. వారికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయితే 2012లో వారు విడిపోయారు. ఆమె చాలా ప్రేమగల వ్యక్తి. తన పిల్లలన్నా, కుటుంబమన్నా ఎంతో ఇష్టం. అలాంటి వ్యక్తి ఇలాంటి పనుల్లో ఉందని నేను అస్సలు ఊహించలేను అని ఆమె మాజీ భర్త హయత్ ఇంటర్వ్యూలో తెలిపారు. విడాకుల తర్వాత ఒంటరితనానికి గురైన షాహీన్, తన ఉద్యోగాన్ని కూడా మానేశారు. ఆ తర్వాత ఘజియాబాద్‌కు చెందిన ఓ వ్యాపారిని రెండో వివాహం చేసుకున్నా అది కూడా ఎక్కువ కాలం నిలవలేదు. ఈ క్రమంలోనే హర్యానాలోని అల్ ఫలాహ్ యూనివర్సిటీలో తన జూనియర్ అయిన కశ్మీరీ డాక్టర్ ముజమ్మిల్ షకీల్ ఆమె జీవితంలోకి ప్రవేశించాడు. వీరి పరిచయం పెళ్లికి దారి తీసింది. ఈ సమయంలోనే జైషే మహ్మద్ మహిళా విభాగం జమాత్ ఉల్ మోమినాత్ సభ్యులు ఆమెను సంప్రదించి, ఉగ్రవాద భావజాలంవైపు మళ్లించినట్లు ఏజెన్సీలు గుర్తించాయి. పాకిస్థాన్‌లో మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ నేతృత్వంలోని ఈ విభాగానికి ఇండియాలో షాహీన్‌ను హెడ్‌గా నియమించినట్లు ఆరోపణలున్నాయి. ఆమె ప్రమేయంపై కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. నా కుమార్తె ఇలాంటి చర్యలకు పాల్పడిందని నేను నమ్మలేకపోతున్నాను అని ఆమె తండ్రి సయ్యద్ అహ్మద్ అన్సారీ ఆవేదన వ్యక్తం చేసినట్లు ఐఎఎన్ఎస్ పేర్కొంది. ఈ కేసులో షాహీన్, ఆమె భర్త ముజమ్మిల్ షకీల్‌తో పాటు మరో డాక్టర్ అదీల్ అహ్మద్‌ను అధికారులు అరెస్ట్ చేవారు. ఎర్రకోట వద్ద జరిగిన పేలుళ్లలో 15 మంది మృతి చెందిన విషయం తెలిసిందే.

# కేంద్ర మాజీ మంత్రి ప్రకాష్ జైస్వాల్ కన్నుమూత



**కాన్పూర్, నవంబరు 29:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి శ్రీప్రకాశ్ జైస్వాల్ (81) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో తుదిశ్వాస విడిచారు. నగరంలోని సివిల్ లైన్స్ ప్రాంతంలో ఉంటున్న ఆయన ఆరోగ్యం ఒక్కసారిగా విషమించడంతో కుటుంబ సభ్యులు సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి, ఆ తర్వాత రీజెన్సీ ఆసుపత్రిలోని కార్డియాలజీ విభాగానికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. 1944 సెప్టెంబర్ 25న కాన్పూర్‌లో జన్మించిన జైస్వాల్, తన నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో సొంత నగరంతో విడదీయరాని బంధాన్ని కొనసాగించారు. 1989లో కాన్పూర్ మేయర్‌గా ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన ఆయన, ఆ తర్వాత జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. కాన్పూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్‌పై 1999, 2004, 2009 లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు గెలుపొందారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ2 ప్రభుత్వంలో కీలకమైన బొగ్గు శాఖతో పాటు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా కూడా ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. సౌమ్యుడిగా, అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిగా పేరున్న జైస్వాల్‌ను ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ ఓబీసీ నాయకుడుగా గుర్తింపు ఉంది. 2014, 2019 ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఆయన మృతి పారిశ్రామిక ప్రాంతమైన కాన్పూర్‌లో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. రాజకీయాలకు అతీతంగా ఆయనకు మంచి పేరుంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్ సహా పలువురు నేతలు సంతాపం తెలిపారు. జైస్వాల్ భౌతికకాయాన్ని శనివారం ఉదయం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజల సందర్శనార్థం ఉంచి, మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు.



## భారత్‌తో సైనిక సహకార ఒప్పందం ఆమోదించిన రష్యా పార్లమెంట్

**మాస్కో, నవంబరు 29:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు సిద్ధమవుతున్న వేళ మాస్కో ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. భారత్‌తో కుదుర్చుకున్న సైనిక సహకార ఒప్పందాన్ని రష్యా పార్లమెంట్‌లో ఆమోదించింది. పుతిన్ పర్యటనకు కొన్ని రోజుల ముందే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఏడాది ప్రారంభంలో రక్షణ రంగంలో సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో ఇరు దేశాల మధ్య ఈ ఒప్పందం కుదిరింది. మాస్కోలో జరిగిన కార్యక్రమంలో రష్యా రక్షణ మంత్రి అలెగ్జాండర్ ఫోమిన్, ఆ దేశంలో భారత రాయబారి వినయ్ కుమార్‌లు ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఇప్పుడు దీనికి చట్టబద్ధత కల్పిస్తూ రష్యా పార్లమెంట్ ఆమోదముద్ర వేయనుంది. దీంతో ఇరు దేశాల మధ్య సైనిక బంధం మరింత బలోపేతం కానుంది. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు వచ్చేనెల 4, 5 తేదీల్లో పుతిన్ భారత్‌లో పర్యటించనున్నట్లు రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ అధికారికంగా ప్రకటించింది. ఈ పర్యటనలో భాగంగా పుతిన్, ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయన గౌరవార్థం ప్రత్యేక విందు ఏర్పాటు చేయనున్నారు. ఈ భేటీ సందర్భంగా ఇరు దేశాల మధ్య మరిన్ని కీలకఒప్పందాలు జరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# లక్షలాది ప్రాణాలను కాపాడిన 'మీజిల్స్' టీకా

## ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడి



**బెర్న్, నవంబరు 29:** తట్టు (మీజిల్స్)పై పోరాటంలో గణనీయమైన పురోగతి సాధించినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. వ్యాక్సిన్ విస్తృత పంపిణీలో గత 24 యేళ్లలో మీజిల్స్ మరణాల్లో 88 శాతం తగ్గుదల కనిపించిందని తాజా నివేదికలో పేర్కొంది. ఈ టీకా ద్వారా రెండున్నర దశాబ్దాల్లో 59 మిలియన్ చిన్నారుల ప్రాణాలు రక్షించినట్లయ్యిందని తెలిపింది. ప్రజారోగ్య చరిత్రలో అత్యంత విజయవంతమైన కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచిందని డబ్ల్యుహెచ్ఓ తెలిపింది. మీజిల్స్ మరణాల సంఖ్య ఇటీవల భారీగా తగ్గింది. 2000లో 7,77,000 మరణాలు నమోదు కాగా, గతేడాది 95,000 మంది చిన్నారులు చనిపోయారు. ప్రపంచ వ్యాప్తంగా మరణాల సంఖ్య తగ్గుతున్నప్పటికీ కేసులు పెరుగుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. 2000లో 3.8 కోట్ల కేసులు నమోదు కాగా 2024లో 1.1 కోట్ల కేసులు నమోదయ్యాయి. కరోనాకు ముందు యేడాదిలో (2019)తో పోలిస్తే గతేడాది ఈ కేసులు 8 లక్షలు అదనంగా రికార్డయ్యాయి. తూర్పు మధ్యధరాప్రాంతంలో అత్యధికంగా 86 శాతం పెరగగా, యురోపియన్ ప్రాంతంలో 47శాతం, ఆగ్నేయాసియాలో 42 శాతం పెరిగాయి. ఇదే సమయంలో ఆఫ్రికాదేశాల్లోకేసులు (40 శాతం), మరణాలు (50 శాతం) తగ్గడం గమనార్హం. ఇక్కడ విస్తృతంగా వ్యాక్సిన్ పంపిణీ చేయడం వల్లే పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఇటీవల అనేక ప్రాంతాల్లో కేసులు పెరుగుతున్నప్పటికీ, పోషకాహారం, మెరుగైన వైద్యం అందుబాటులో ఉండడంతో మరణాల సంఖ్య తక్కువగానే ఉంటోందని ప్రపంచ ఆరోగ్యసంస్థ పేర్కొంది. 'ప్రపంచంలో వేగంగావ్యాపించే వైరస్ మీజిల్స్. ఇది సరిహద్దులను లెక్కచేయదు. ప్రతి చిన్నారికి వ్యాక్సిన్ అందిస్తే, వ్యాప్తికి అడ్డుకట్ట వేయడంతోపాటు ఎంతోమంది చిన్నారుల ప్రాణాలను కాపాడుకోవచ్చు. తద్వారా అన్ని దేశాల నుంచి ఈ వ్యాధిని తరిమికొట్టవచ్చు' అని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ డా. టెడ్రోస్ అధనోమ్‌పేర్కొన్నారు. డబ్ల్యుహెచ్ఓ నిబంధనల ప్రకారం రెండు డోసుల్లో ఈ టీకా తీసుకుంటే వైరస్ వ్యాప్తిని 95 శాతం అడ్డుకోవచ్చు.



# ఇక గందరగోళం లేదు

## డికెతో 'టిఫిన్' మీటింగ్ తర్వాత సిఎం సిద్దరామయ్య

**బెంగళూరు, నవంబరు 29:** కర్ణాటక సిఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి బేదాభిప్రాయాలు లేవని ఇకముందు కూడా ఉండబోవని స్పష్టం చేశారు. కెసి వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని, కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెర దించేందుకు ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. బిజెపి, జెడిఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డికె ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికలపై దృష్టి సారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పనిచేస్తానని డిప్యూటీ సిఎం డికె శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని హైకమాండ్ ఏం చెప్పినా దానిని అందరం అనుసరిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొంటోందని 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని పేర్కొన్నారు. సిఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. ఇంతకాలం పార్టీ పెద్దలు తనను వేచి ఉండాలని సూచించడంతో తాను ఎదురుచూస్తున్నానని ఇంకొంతకాలం కూడా వేచి ఉండటానికి సిద్ధమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు సిఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదేపదే ఖండిస్తున్నా ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్ధూ, డికె నేడు ఒక్కచోట సమావేశమయ్యారు.

## నేషనల్ హెరాల్డ్‌కేసులో తీర్పు వచ్చే 16కు వాయిదా

**న్యూఢిల్లీ, నవంబరు 29:** కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నిందితులుగా ఉన్న నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ కోర్టు కీలక నిర్ణయాన్ని వాయిదా వేసింది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ప్రాసిక్యూషన్ ఫిర్యాదును (ఛార్జ్‌షీట్) విచారణకు స్వీకరించాలా వద్దా అనే అంశంపై తన నిర్ణయాన్ని వచ్చేనెల16కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి విశాల్ గోగ్నే ఈరోజు తీర్పు వెలువరిస్తారని భావించినప్పటికీ, దానిని వాయిదా వేశారు. గతంలో ఈడీ సమర్పించిన అదనపు ఆధారాలు, పత్రాలను కోర్టు పరిశీలించిన నేపథ్యంలో ఈ నెల 7న తీర్పును రిజర్వ్ చేసింది. లావాదేవీలకు సంబంధించిన పత్రాలు, నిధుల ప్రవాహం, అద్దె రసీదులను మరింత లోతుగా పరిశీలించాల్సి ఉందని కోర్టు భావిస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నేషనల్ హెరాల్డ్ పత్రిక ప్రచురణకర్త అయిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.2,000 కోట్లకు పైగా విలువైన ఆస్తులను కేవలం రూ. 50 లక్షల నామమాత్రపు చెల్లింపుతో కాంగ్రెస్‌నేతలు అక్రమంగా చేజిక్కించుకున్నారని ఈడీ ఆరోపిస్తోంది. యంగ్ ఇండియన్ సంస్థ ద్వారా ఈ కుట్ర జరిగిందని, అందులో సోనియా, రాహుల్ గాంధీలకు మెజారిటీ వాటాలు ఉన్నాయని ఈడీ తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ కేసులో సోనియా, రాహుల్‌తో పాటు కాంగ్రెస్ నేతలు శామ్ పిట్రోడా, సుమన్ దూబే తదితరులను మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద నిందితులుగా చేర్చారు. అయితే, కాంగ్రెస్ నేతలు ఈ ఆరోపణలను కొట్టిపారేశారు. 2012లో బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి చేసిన ఫిర్యాదుతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. డిసెంబర్ 16న కోర్టు వెలువరించబోయే నిర్ణయంతో ఈకేసులో తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయోనన్న ఉత్కంఠ నెలకొంది.


# సంక్షిప్తంగా..

## అల్ ఫలా వర్సిటీలో రూ.18 లక్షలు స్వాధీనం



**న్యూఢిల్లీ, నవంబరు 29:** ఢిల్లీ పేలుడు కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కేసుకు కేంద్రంగా మారిన అల్ ఫలా యూనివర్సిటీలో ఇటీవల అధికారులు సోదాలు చేశారు. కీలక నిందితురాలైన షాహీన్ షహీద్ ఉన్న గదిలో దాదాపు రూ.18 లక్షల నగదు దొరికినట్లు విశ్వసనీయ వర్గాలను పేర్కొంటూ పలు జాతీయ మీడియా సంస్థలు కథనాలు ప్రచురించాయి. ఈ నగదు మొత్తాన్ని వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కార్యకలాపాల కోసం ఉపయోగించేందుకే దాచినట్లు తెలుస్తోందని ఆంగ్ల మీడియా పేర్కొన్నాయి. ప్రస్తుతం ఎన్ఐఎ అధికారులు ఈ నిధుల మూలాల కోసం అన్వేషణ మొదలుపెట్టారు.

## 90 యేళ్ల వయసులో ఎన్నికల్లో పోటీ!



**తిరువనంతపురం, నవంబరు 29:** కేరళలో వచ్చే నెలలో స్థానిక ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో ప్రధాన రాజకీయపార్టీల మధ్య తీవ్రపోటీ నెలకొంది. ఈ క్రమంలో ఓ 90యేళ్ల వృద్ధుడు స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి దిగడం చర్చనీయాంశంగా మారింది. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి అయిన నారాయణ్ నాయర్‌కు 90 యేళ్లు. ఆయన అశమన్నూర్ గ్రామ పంచాయతీ రెండో వార్డు నుంచి ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీకిదిగుతున్నారు. తెల్లచొక్కా, ధోతీ ధరించిన నారాయణ్ వణుకుతున్న స్వరం తోనే ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ప్రధాన రాజకీయపార్టీల అభ్యర్థులు కార్యకర్తలు, మద్దతు దారులతో ప్రచారాలు నిర్వహిస్తుండగా నారాయణ్ ఒంటరిగా ప్రజల నివాసాలకు వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈ వయసులో ఎన్నికల్లో పోటీకి దిగడంపై ఓ విలేకరి ప్రశ్నించగా ఆయన బదులిస్తూ వయసు దేనికీ అడ్డుకాదన్నారు.

## పోలీసులపై పెట్రోలుపోసి నిప్పంటించిన నిరసనకారులు



**చండీగఢ్, నవంబరు 29:** రోడ్‌వేస్ కార్మికుల ఆందోళనలో నిరసనకారులు పోలీసులతో ఘర్షణకు దిగారు. చేతిలోని బాటిల్స్‌లో ఉన్న పెట్రోల్ పోలీసులపై చల్లారు. ఒక పోలీస్ అధికారికి నిప్పంటించడంతో ఆయనకు కాలిన గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ నిరసనకారులపై పోలీసులు కేసు నమోదు చేశారు. పంజాబ్‌లోని సంగ్రూర్‌లో ఈ సంఘటన జరిగింది. స్థానిక కాంట్రాక్ట్ రోడ్‌వేస్ ఉద్యోగులు తమ డిమాండ్ల కోసం నిరసనకు దిగారు. కొందరు బస్సులపైకి ఎక్కి నినాదాలు చేశారు. వారి చేతుల్లో పెట్రోల్ ఉన్న బాటిల్స్ ఉన్నాయి. నిరసనకారులను అదుపులోకి తీసుకునేందుకు పోలీ సులు ప్రయత్నించారు. ఈ సందర్భంగా వారి మధ్య ఘర్షణ జరిగింది.

## ఢిల్లీలో తీవ్రమవుతున్న వాయుకాలుష్యం



**న్యూఢిల్లీ, నవంబరు 29:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. వరుసగా 15వ రోజు కూడా గాలి నాణ్యత 'వెరీ పూర్' కేటగిరీలోనే నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) శనివారం ఉదయం 7 గంటలకు విడుదల చేసిన డేటా ప్రకారం, ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 338గా రికార్డయింది. ముందు రోజు నమోదయిన నమోదైన 385 ఏక్యూఐతో పోలిస్తే ఇది స్వల్పంగా మెరుగుపడినప్పటికీ, పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. నవంబర్ నెలలో దాదాపు ప్రతీరోజూ గాలి నాణ్యత ప్రమాదకర స్థాయిలోనే కొనసాగుతోంది. వాతావరణ పరిస్థితులు కాలుష్య కారకాలు చెదిరిపోవడానికి అనుకూలంగా లేనందున, రానున్న వారంలో కూడా పరిస్థితిలో పెద్దగా మార్పు ఉండకపోవచ్చని వాతావరణ ఏజెన్సీలు అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉండగా, కాగా మరోరెండురోజులు పొగమంచు ఉంటుందని, గరిష్ఠ ఉష్ణోగ్రత 26 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 11 డిగ్రీల సెల్సియస్ వద్ద నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఐఎండీ తెలిపింది.

## ఇండిగో, ఎయిర్‌ఇండియాలకు సౌర రేడియేషన్ ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** దేశంలోని ప్రముఖ విమానయాన సంస్థలు ఇండిగో, ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు తీవ్ర అంతరాయం కలగనుంది. ఈ సంస్థలు వినియోగిస్తున్న ఎయిర్‌బస్ ఎ320 ఫ్యామిలీ విమానాల్లోని ఫ్లైట్ కంట్రోల్ సిస్టమ్‌లో ఒక సాంకేతిక సమస్యను గుర్తించడంతో, దానిని సరిదిద్దేందుకు దేశవ్యాప్తంగా దాదాపు 200 నుంచి 250 విమానాలను తాత్కాలికంగా నిలిపివేయనున్నారు. తీవ్రమైన సౌర రేడియేషన్ కారణంగా ఎ320 విమానాల్లోని ముఖ్యమైన ఫ్లైట్ కంట్రోల్ డేటా దెబ్బతినే ప్రమాదం ఉందని విమానాల తయారీ సంస్థ ఎయిర్‌బస్ వెల్లడించింది. ఈ సమస్యను పరిష్కరించడానికి సాఫ్ట్‌వేర్ మార్పులు లేదా హార్డ్‌వేర్ అమరిక అవసరమని, దీనివల్ల విమాన సర్వీసులపై ప్రభావం పడుతుందని ఎయిర్‌బస్ ఒక ప్రకటనలో తెలిపింది.

# ఉలిక్కిపడ్డ నెల్లూరు - గంజాయి అమ్మకాలను అడ్డుకున్నందుకు హత్య

## - పట్టుకోబోయిన పోలీసుల పై దాడి - గంజాయి మాఫియా కిరాతకం

**నెల్లూరు క్రైం, నవంబర్ 29, ప్రభాతవార్త:** గత రెండు మూడు నెలలుగా ప్రశాంతంగా ఉన్న నెల్లూరు నగరంలో శుక్రవారం సాయంత్రం కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు సమీపంలో జరిగిన హత్య, తదనంతరం నిందితులను పట్టుకు పోయిన పోలీసులపై గంజాయి బ్యాచ్ కత్తితో దాడి, నిందితుల్లో ముఖ్యుడైన వ్యక్తిపై పోలీసుల కాల్పులు.. వెరసి నెల్లూరు నగరం ఒక్కసారిగా ఉలికిపాటుకి గురైంది. జిల్లా ఎస్పీగా అజిత వేజెండ్ల బాధ్యతలు స్వీకరించాక గతంతో పోలిస్తే నెల్లూరులో ప్రశాంత వాతావరణం కనిపించింది. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది తీసుకుంటున్న పటిష్టమైన చర్యల వలన రౌడీయిజం కాస్త తగ్గిందనే చెప్పాలి. అయితే పట్టబగలు శుక్రవారం జరిగిన పెంచల హత్య పోలీసుల పనితీరును మరోసారి ప్రశ్నించేలా చేసింది. నెల్లూరు గ్రామీణ పరిధిలోని హౌసింగ్ బోర్డు ఆర్డిటి కాలనీలో నివాసముండే కె. పెంచలయ్య అనే వ్యక్తిని గంజాయి బ్యాచ్ కిరాతకంగా హత్య చేసింది. తమ కాలనీలో ఎటువంటి డ్రగ్స్ అమ్మకాలు జరగకుండా పెంచలయ్య అడ్డుకుంటూ పోలీసులకు సమాచారం ఇస్తున్నాడని కారణంతో అక్కడ గంజాయి అమ్మకాలు సాగించే ఓ మహిళ, ఓ రాజకీయ నేత ప్లాన్ ప్రకారం తమ అనుచరులైన గంజాయి బ్యాచ్ చేత ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఈ క్రమంలోనే నిందితులు మూతబడిన కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో తలదాచుకున్నారని సమాచారం రావడంతో రూరల్ జి వేణు నేతృత్వంలో సిబ్బంది వారిని పట్టుకునేందుకు అక్కడికి వెళ్లారు. అక్కడ ఆదినారాయణ అనే హెడ్ కానిస్టేబుల్ పై హత్య కేసులో ప్రధాన నిందితుడైన జేమ్స్ కత్తితో దాడి చేశాడు. వెంటనే కానిస్టేబుల్ కేకలతో అప్రమత్తమైన సీఐ ఆత్మరక్షణ కోసం తొలుత గాల్లోకి కాల్పులు జరిపారు. అయినప్పటికీ జేమ్స్ లో మార్పు కనిపించక పోవటంతో కాల్పులు జరపాల్సి వచ్చిందని రూరల్ డిఎస్పీ శ్రీనివాస రావు పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన హెడ్ కానిస్టేబుల్ ఆదినారాయణ, నిందితుడు జేమ్స్ లను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆదినారా యణను పోలీసు ఉన్నతాధికారులు పరామర్శించారు.

# కలువాయి ప్రజల కడుపుకోతకు గురికావద్దు

## తిరుపతిలో కలువాయిని కలపవద్దు - నెల్లూరులోనే ఉంచాలంటు ఆందోళన

## - వేలాది మందితో భారీర్యాలీ

**కలువాయి (నెల్లూరు) నవంబర్ 29 ప్రభాతవార్త** కలువాయిని తిరుపతిలో కలిపి మా బిడ్డల గోష్టకు గురికావద్దంటు మండలకేంద్రమైన కలువాయిలో వేలాది మంది ఆందోళనకు దిగారు. కలువాయి తిరుపతికి 140 కిలోమీటర్లు, అదే నెల్లూరు 69 కిలో మీటర్లు, మేమంతా సోమశిల డ్యామ్‌కింద వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగించే ప్రజలం. అసలు మాకు తిరుపతికి సంబంధం ఏమిటని వారు తీవ్రంగా ప్రశ్నించారు. గత ప్రభుత్వం గూడూరుడివిజన్ తిరుపతిలో కలిపి దిద్దుకోలేని తప్పు చేసింది . అప్పట్లో ప్రతపక్షంలో ఉన్న టిడిపి మా ప్రభుత్వం రాగానే గూడూరును నెల్లూరులో కలుపుతామని మాట ఇచ్చిన చంద్రబాబునాయుడు ఆమాటను మరచిపోయారా అని ప్రజలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా వద్ద.... నెల్లూరు జిల్లానే ముద్దు అంటు కలువాయిలో అన్ని వర్గాల ప్రజలు నిరసన ర్యాలీలతో హోరెత్తించారు. ఆత్మకూరు డివిజన్‌లో ఉన్న కలువాయి మండలాన్ని గూడూరు డివిజన్‌లోకి మారుస్తు ప్రభుత్వం నుండి వెలువడిని గెజిట్ వలన మండలంలోని ప్రజలు తీవ్ర ఆందోళన వెళ్ళ బుచ్చారు. ఈక్రమంలో కలువాయి యువత పిలుపు మేరకు శనివారం కలువాయమ్మ దేవస్థానం నుండి తహసిల్దారు కార్యాలయం వరకు వేలాది మంది పాల్గొని ర్యాలీని నిర్వహించి తహసిల్దారు కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ముందుగా బస్టాండ్ కూడలి నందు మానవ హారం ఏర్పాటు చేసి నిరసన తెలియజేశారు. తిరుపతి వద్దు కలువాయి సేవ్ అనే నినాదంతో గ్రామం మారు మ్రోగింది. ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ప్రజలు మాట్లాడుతు ఆత్మకూరు డివిజన్‌లో ఉన్న కలువాయి మండలాన్ని వదలి 75 కిలోమీటర్ల దూరంలో ఉన్న గూడూరు డివిజన్‌కు రెవిన్యూ డివిజన్‌కు మార్చడం ఎంత వరకు సమంజసమని వారు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. గూడూరు డివిజన్ తిరుపతి జిల్లా అవడం వల్ల రెవిన్యూ డివిజన్‌లో పనులు నిమిత్తం పేద,మధ్య తరగతి వారు తిరుపతి జిల్లాకు 140కిలో మీటర్లు దూరం వెళ్లాలంటే ప్రయాణం ,పరిస్థితుల నిమిత్తం పడే కష్టాలు వర్ణతాతీంగా ఉంటుందని వారు వెళ్ళ బుచ్చారు. అదే విధంగా 69 కిలోమీటర్లు దూరంలో ఉన్న నెల్లూరు అయితే అన్ని విధలా మండల ప్రజలకు




సౌకర్యంగా ఉంటుందని వారు తెలిపారు. రాబోయే రోజులలో అవసరం నిమిత్తం జిల్లా హెడ్‌క్యాటర్ తిరుపతికి వెళ్ళాలంటే ఒక్కరోజు పడుతుందని,అదే నెల్లూరుకి అయితే విద్యాపరంగా,హాస్పటల్స్ పరంగా వ్యాపార పరంగా ప్రయాణ పరంగా ఉండే సౌకర్యాన్ని గుర్తు చేశారు.ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ,పలు కార్యాలయాలకు వెళ్ళి సమస్యలు తెలపాలంటే 140 కిలోమీటర్లు వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నెల్లూరు తో ఎంతో అనుబంధం ఉన్న కలువాయి మండలాన్ని తిరుపతి కలపడం సరికాదని

కలువాయి మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఉద్యమాన్ని మరింత తీవ్ర తరం చేస్తామని అన్నారు.

# ఎఎంఆర్‌పై దాడి.. చెక్ పోస్టు బాక్సుల ధ్వంసం - సిబ్బందిపై దాడులు

**అద్దంకి(బల్లికురవ), నవంబర్ 29, ప్రభాతవార్త** ప్రభుత్వం నుండి సీజనరేజ్ వసూళ్ల హక్కులను సొంతం చేసుకుని నిర్దేశిత ప్రాంతాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి సీనరేజ్ వసూళ్ల చేస్తున్న ఏఎంఆర్ చెకు పోస్టులు, సిబ్బందిపై శనివారం గ్రానైట్ ఫాక్యక్టరీ అసోసియేషన్ అధ్యక్షులు మస్తానయ్య ఆధ్వర్యంలో అక్రమ దందాలు ఎత్తివేయాలంటూ ర్యాలీ నిర్వహిస్తూ దాడులకు పాల్పడ్డారు. ప్రభుత్వం నుండి హక్కులు పొందిన, ఏఎంఆర్ సీనరీ వసూళ్ల అక్రమదందా ఎలా అవుతుంది అంటూ ప్రశ్నిస్తున్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి, పరోక్షంగా హెచ్చరికలు చేశామని సంబరపడుతున్నారు. వేమవరం నాలుగు రోడ్ల కూడలిలోని రెండు చెక్ పోస్ట్ బాక్సులను, సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు. ఏఎంఆర్ ప్రతినిధి అంజయ్యపై పరుష పదజాలం వాడుతూ దూషిస్తూ దాడి చేశారు. చెక్ పోస్టుల ఏర్పాటు సమయంలోను గుర్తు తెలియని వ్యక్తులు బాక్సులను పలు ప్రాంతాలలో ధ్వంసం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో గ్రానైట్, కంకర, ఇసుక, గ్రావెల్ క్వారీల నుండి సీనరీ వసూళ్ల చేసే హక్కులను ఏఎంఆర్ సంస్థ సొంతం చేసుకుంది. ఇందుకుగాను రెండేళ్ల కాలపరిమితిలో రూ.1128 కోట్ల రూపాయలను



ప్రభుత్వానికి ఈ సంస్థ చెల్లించనుంది. ఇందులో భాగంగానే బల్లికురవ, అద్దంకి, మార్టూరు ప్రాంతాలలో 54 చెక్‌పోస్టులను ఏర్పాటు చేసింది. చెక్‌పోస్టులు ఏర్పాటు చేసే సమయంలో గత మాసంలో బల్లికురవ, ధర్మవరం, మార్టూరు, రాజుపాలెం తదితర ప్రాంతాలలో బాక్సులను ధ్వంసం చేశారు. చెక్‌పోస్టుల ఏర్పాటు ద్వారా గ్రానైట్, కంకర, ఇసుక అక్రమంగా తరలించే వ్యాపారులకు తమ ఆటలు సాగవని అర్థం కావడంతో, ఏకంగా సొంత పార్టీ నేతలే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. శనివారం ఒక వైపు పోలీసు పర్యవేక్షణ కొనసాగుతూ ఉండగానే ఏఎంఆర్ సిబ్బందిపై దాడులు కొనసాగాయి. తమపై దాడి వ్యవహారాన్ని, ఏఎంఆర్ ప్రతినిధులు బల్లికురవ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# తిరుమలకొండకు పాత డీజిల్ ,పెట్రోల్ వాహనాలు బ్యాన్?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఆధ్యాత్మిక నగరం...యాత్రాస్థలం తిరుపతిలో రోజురోజుకూ పెరిగినకాలుష్యశాతాన్ని నియంత్రించడంలో భాగంగా పుణ్యక్షేత్రం తిరుమలకు పాత డీజిల్, పెట్రోల్‌తోనడిచే వాహనాలకు త్వరలోనే చరమగీతం పాడాలనే కార్యాచరణ టిటిడి రూపొందిస్తోంది. ఇందుకోసం యాత్రికులు కూడా వీలైనంత వరకు విద్యుత్ వాహనాలను వినియోగించుకునే దిశగా టిటిడి అవగాహన కల్పించనుంది. తిరుపతినుండి తిరుమలకు ఘాట్‌లో నడిచే వాహనాల వల్ల కాలుష్యం పెరిగిపోతోంది. పర్యావరణం కూడా కలుషితమవుతోందని పర్యావరణ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తిరుమలకొండపై వాయు, వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యుత్ వాహనాలవినియోగంపై టిటిడి అధికారులు ఇప్పటికే దృష్టిపెట్టారు.

# పంచాయతీలో వృద్ధుడిపై జగ్గయ్య పేట పోలీసుల వేధింపులు

## వారి కళ్లెదుటనే అపార్ట్‌మెంట్ నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న వృద్ధుడు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఓ వృద్ధుడు సివిల్ పంచాయతీలో పోలీసుల జోక్యం చేసుకుని అత్యంత అసభ్య అశ్లీల పదాలతో దూషించారు.దాంతో తీవ్రంగా మనస్తాపం చేందిన ఆ వృదుద్దు వారి ఎదుటనే అపార్ట్‌మెంట్‌నుంచి దూకి దుర్మర్ణం పాలయ్యారు. పోలీసుల వేధింపులు తాళలేక ఓ వృద్ధుడు ఆత్మహత్యాకు పాల్పడిన ఈ సంఘటన పట్ల దళిత.బహుజన సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాయి.ఆత్మహత్య చేసుకున్న వృద్ధుడు దున్నా వెంకటేశ్వరరావు కుమారుడు చలనచిత్ర రంగంలో పనిచేస్తున్నట్లు సమాచారం.అతనితో కొందరికి లావాదేవిలు ఉన్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలో వెంకటేశ్వరరావు కుమారునితో ఆర్థిక పేచీలు ఉన్న వ్యక్తి జగ్గయ్యపేటలో రాజకీయ పలుకుబడిని వినియోగించి అతన్ని పోలీసు స్టేషన్ పిలిపించారు. సివిల్ సెటిల్ మెంట్ లో తలదూర్చారు.తీవ్రంగా బెదిరించారు.దాంతో అతను మనస్తాపానికి గురయి తండ్రికి విషయం చెప్పాడు.ఈ విషయంపై దున్నా వెంకటేశ్వరరావు పోలీసులను సంప్రదించాడు.సివిల్ పంచాయతీలో వారి జోక్యాన్ని ప్రశ్నించారు.ఈ క్రమంలో అతన్ని నీ అంతు చూస్తామంటూ పోలీసులు బెదిరించంతో పాటు నందిగామలో వృద్ధుడి ఇంటికి వెళ్ళి జగ్గయ్యపేట పీఎస్ కు చెందిన భాను అనే కానిస్టేబుల్ బెదిరింపులకు పాల్పడ్డారు.అంతేకాకుండా తీవ్ర దూషణలు చేసారు. కానిస్టేబుల్ బెదిరింపులతో భయాందోలనకు గురైన వృద్ధుడు వేగంగా పరుగులు తీస్తూ . ఇంటి పై నుండి దూకాడు. తీవ్రగాయాలతో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి అతన్ని కుటుంబ సభ్యులు తరలించారు. చికిత్స పొందుతూ వెంకట రావు మృతి పోలీసుల తీరుపై కుటుంబ సభ్యులఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇంత జరిగిన కానిస్టేబులు డబ్బులు ఏగవేసి.ఆత్మహత్య చేసుకుంటే అతనిపైనే కేసు నమోదు చేస్తారని.తనకు ఏమీ కాదని తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నాడని సమాచారం!

# దుర్గమ్మ ఆలయంలో భవానీ దీక్షల విరమణకు ఏర్పాట్లు :ఇఒ వికె శీనా నాయక్



**ఇంద్రకీలాద్రి, నవంబర్ 29, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 11 నుండి 15 వరకు జరగబోయే భవానీ దీక్ష విరమణ మహోత్సవాలను పకడ్బంధీగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఏర్పాట్లపై ఇఓ తన కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రధాన నిర్ణయాలను, ఏర్పాట్లను వివరిస్తూ దీక్ష విరమణలు జరిగే ఐదు రోజుల్లో 7లక్షల మంది భక్తులు వచ్చే అవకాశముందని ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అగ్నిప్రతిష్టాపన, శతచండీయాగం, గిరి ప్రదక్షణలు తదితర క్రతువులు, 3 హోమగుండాల ఏర్పాటు చేసి ప్రధాన క్రతువులు నిర్వహిస్తామనా న్నరు. ప్రత్యేక క్యూలయిన్లు, వెయిటింగ్ హాల్స్, పార్కింగ్, ప్రసాదం, అన్నదానం పంపిణీలకు కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. భక్తుల భద్రతకు 3వేల మంది పోలీసులతో పటిష్ట ఏర్పాట్లుంటాయన్నారు. ఈ ఐదు రోజులపాటు ఆర్జిత సేవలన్నీ రద్దు చేశామన్నారు. డిసెంబర్4న కలశజ్యోతి ఉత్సవం వైభవంగా నిర్వహిస్తామన్నారు. 30 లక్షల ప్రసాదాలు సిద్ధం చేస్తామన్నారు. బస్టాండ్, రైల్వేస్టేషన్లలో కలిపి 19 ప్రసాదం విక్రయ కేంద్రాలుంటాయన్నారు. కేశఖండన కోసం 950 మంది క్షురకులను నియమించామని దీబీఘాట్ అదనంగా ఏర్పాటు చేస్తామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గురుభవానీలు/ భవానీలకు ప్రత్యేక నమోదు చేస్తామన్నారు. విధుల్లో వుండే సిబ్బందికి, ఇతర శాఖల వారికి ఐడికార్డులు జారీ చేస్తామన్నారు. 9 కిలోమీటర్ల గిరి ప్రదక్షణ మార్గంలో మార్గదర్శన బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. దీక్షలు ప్రారంభానికి ముందుగానే అన్నదానం మెను బోర్డు ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ పనులన్నీ వారం ముందుగా పూర్తి చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్ధం భవానీ దీక్ష 2025 యాప్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు.



# సిఎం సభకు నల్లమాడు ప్రజావేదిక సిద్ధం

పర్యటన ఏర్పాట్లు ఆదివారం సాయంత్రానికి పూర్తి - గోపీనాథ పట్నంలో పెన్షన్లు పంపిణీ

**ఏలూరుప్రభాతవార్త** ఉంగుటూరు మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను శనివారం సాయంత్రం జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, సంబంధిత అధికారులులతో కలసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పరిశీలించారు. ఉంగుటూరు మండలం గొల్లగూడెం హెలిప్యాడ్, నల్లమాడు ప్రజావేదిక మరియు కేదరు సమావేశ సభాస్థలి, గోపినాథపట్నం యన్టీఆర్ బరోసా సామాజిక పింఛన్ల లబ్ధిదారులు గృహాలను, తదితర ప్రాంతాలను పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు డిసెంబరు 01వ తేదీన (సోమవారం) ఉంగుటూరు మండలం పర్యటన ఖరారు అయిన నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లును ఆదివారం సాయంత్రానికి పూర్తిచేస్తామని అన్నారు. ఉంగుటూరు మండలం గొల్లగూడెం హెలిప్యాడ్, నల్లమాడు ప్రజావేదిక మరియు కేదర్ సమావేశ సభాస్థలి, గోపినాథ పట్నం యన్టీఆర్ బరోసా సామాజిక పింఛన్ల పంపిణీ మరియు లబ్ధిదారులు గృహాలు, తదితర ప్రాంతాలను పరిశీలించామని తెలిపారు. ఏక్కడ ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వివిధ శాఖల అధికారులు కేటాయించిన పనులు పూర్తి చెయ్యుటలో నిమగ్నమై ఉన్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆదివారం సాయంత్రానికి పూర్తి చెయ్యాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని అన్నారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన అసాధారణ భద్రతా ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామన్నారు. హెలిప్యాడ్, లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ గృహాలు, ప్రజావేదిక, తదితర ప్రాంతాలు, ముఖ్యమంత్రి పర్యటన ప్రదేశాలకు, కాన్వాయ్ మార్గాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి జల్లెడ పట్టామని అన్నారు. పర్యటనలో ఏటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా సాగేందుకు భద్రతా ఏర్పాట్లును కట్టుదిట్టం చేశామని అన్నారు. పర్యటన పూర్తయ్యేంత వరకు నిరంతరం భద్రతా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. జిల్లా కలెక్టరు వెంట జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, ఏఎస్పీలు నక్కా పూర్ణచంద్రరావు, ఆర్.సుస్మిత, ఏలూరు ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, డిఎస్పీ లు, జిల్లా, మండల వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారుముఖ్యమంత్రి నారా చంద్రబాబున ాయుడు డిసెంబర్, 1వ తేదీన ఏలూరు జిల్లాలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. డిసెంబర్, 1 వ తేదీ ఉదయం 10 . 30 ని.లకు తాడేపల్లి మండలం ఉండవల్లి నుండి హెలికాప్టర్ లో బయలుదేరి, 10. 55 ని.లకు ఉంగుటూరు మండలం గొల్లగూడెం చేరుకొని, ప్రజాప్రనిధులు, అధికారులను కలుసుతారు. 11. 10 ని.లకు గొల్లగూడెం నుండి బయలుదేరి ఉంగుటూరు మండలం గోపీనాథపట్నం చేరుకొని,

లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసి, ఆయా కుటుంబాలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసు కుంటారు. 11. 40 ని.లకు గోపీనాథపట్నం నుండి బయలుదేరి, నల్లమాడ చెరుకుని ప్రజావేదిక బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

# నిద్రిస్తున్న యువకుడి దారుణ హత్య

## పాత కక్షల నేపథ్యంలో ఘాతుకం - తణుకు మండలం పైడిపర్రులో దారుణం - పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు

**తణుకు, ప్రభాత వార్త:** ఇద్దరు స్నేహితుల మధ్య జరిగిన ఘర్షణ చివరికి హత్యకు దారి తీసింది. పాత కక్షలు నేపథ్యంలో జరిగిన ఈ ఘాతుకంలో తణుకు మండలం పైడిపర్రు డ్రైవర్స్ కాలనీకు చెందిన శిరాళం ప్రభాకర్ (28) మృతి చెందాడు. ఈ ఘటన స్థానికంగా సంచలనం రేకెత్తించింది. తణుకు రూరల్ పోలీసులు, స్థానికులు కథనం ప్రకారం... తణుకు మండలం పైడిపర్రు డ్రైవర్స్ కాలనీలో నివాసం ఉంటున్న శిరాళం ప్రభాకర్, కందుల శ్రీను స్నేహితులు కాగా వీరిద్దరు ఇరుగుపొరుగు ఇంట్లో నివాసం ఉంటున్నారు. ప్రభాకర్ డ్రైవర్‌గా పని చేస్తుండగా శ్రీను ఏసీ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. గత కొద్ది రోజులుగా వీరిద్దరి మధ్య మనస్పర్థలు చోటు చేసుకున్నాయి. శ్రీను సమీప బంధువువైన మహిళతో ప్రభాకర్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని భావించి ఇటీవల అతన్ని హెచ్చరించాడు. ఈ క్రమంలో మూడ్రోజుల క్రితం శ్రీను తలపై ప్రభాకర్ బలంగా కొట్టడంతో గాయమైంది. దీన్ని అవమానంగా భావించిన కందుల శ్రీను తన స్నేహితుడైన పైడిపర్రుకు చెందిన కాపకాయల గణేష్‌తో కలిసి ప్రభాకర్‌పై దాడి చేయాలని ప్రణాళిక చేశారు. దీంతో శుక్రవారం రాత్రి వీరిద్దరూ మద్యం తాగి శుక్రవారం అర్ధరాత్రి దాటాక ఇంట్లో నిద్రిస్తున్న శిరాళం ప్రభాకర్‌పై దాడికి పాల్పడ్డారు. తనతో తెచ్చుకున్న చాకుతో ప్రభాకర్‌పై విచక్షణా రహితంగా దాడి చేశారు. కుటుంబ సభ్యులు కేకలు వేయడంతో శ్రీను అక్కడి నుంచి పారిపోయాడు.

గణేష్‌ను స్థానికులు పట్టుకున్నారు. తీవ్రంగా గాయపడిన ప్రభాకర్‌ను చికిత్స నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తణుకులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న తణుకు రూరల్ సీఐ బి.కృష్ణకుమార్, ఎస్సై కె.చంద్రశేఖర్‌లు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. విజయవాడ నుంచి ఫోరెన్సిక్ బృందం ఘటనా స్థలంలో వివరాలు సేకరించారు. మృతుడి తల్లి శిరాళం చిన్నారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు.

# నెప్పల్లి వద్ద రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర సమీపంలో కంకిపాడు మండలంలోని నెప్పల్లి వద్ద శనివారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. కొమటిగుంటలాకు కు చెందిన సందోలు నరశింహులు, ఉయ్యూరు కు చెందిన పచ్చిగళ్ళ దానియేలు కలిసి బైక్ పై కంకిపాడు వైపుకు వస్తున్న సమయంలో బైక్ అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే ఇద్దరు యువకులు మృతి చెందారు. సంఘటనా స్థలాన్ని సీఐ మురళీ కృష్ణ, ఎస్ఐ సందీప్, అదనపు ఎస్ఐ తాతా చార్యులు పరిశీలించారు. కంకిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మిగనూరు రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం

## - క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందివ్వాలని అధికారులకు ఆదేశం

**విజయవాడ,నవంబరు 29,ప్రభాత ̆వార్తప్రతినిధి** :కర్నూలు జిల్లా,ఎమ్మిగ నూరు మండలం కోటేకల్ రెండు కార్లు ఢీకొని జరిగిన ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారరం వ్యక్తం చేశారు. హృదయ విదారక ఘటనపై స్పందించిన సిఎం చంద్రబాబు మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మరో ముగ్గురికి అత్యవసరమైన వైద్య సహాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం ఆదేశించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు,జిల్లా ఎస్పీ,రేంజి ఐజీలు హుటాహుటిన ఘటనాస్థలికి వెళ్ళారు. మృతి చెందిన ఐదుగురు కర్ణాటక లోని కోలార్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు అధికారులు సిఎంకు తెలియచేశారు.

# ఆంధ్ర, కర్ణాటకలను కలిపేలా తుంగభద్ర పై వంతెన, బ్యారేజి నిర్మించేందుకు సహాకరించండి

## - మంత్రి నిమ్మలతో కర్ణాటక మంత్రి బోసురాజు భేటీ



**విజయవాడ,నవంబరు 29,పభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్,కర్ణాటకలను కలిపేలా తుంగభద్ర పై వంతెన,బ్యారేజి నిర్మించేందుకు సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కర్ణాటక కోరింది. ఈ మేరకు తుంగభద్రపై వంతెన,బ్యారేజి నిర్మాణం విషయమై బోసురాజు గతంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు.ఈ క్రమంలో ఆయన విజయవాడకు వచ్చి తనను కలిసినట్లు జలవనరుల శాఖ మం త్రి నిమ్మల రామానాయుడి తెలిపారు. ఆ రాష్ట్ర చిన్న నీటి పారుదల శాఖ మంత్రి ఎస్ఎస్ బోసురాజు విజయవాడలో నిన్నజలవనరుల శాఖ మం త్రి నిమ్మల రామానాయుడితో భేటీ అయ్యామన్నారు. దీనిపై విజ్ఞప్తి చేశారు.ఈ అంశంపైనే అమరావతికి వచ్చారు. కర్ణాటక లోని రాయచూర్ జిల్లా మాని ్వ తాలూకా చిక్కలపర్వి గ్రామం నుంచి ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లా కౌతాళం మండలం కుంబళనూరు వద్ద కలిసేలా ఈ కొత్త బ్యారేజి,వంతెన నిర్మిస్తామని, అనుమతించాలని ఆయన కోరారు. ఇక్కడ నీటి నిల్వ కూడా 0.35 టీఎంసీలు మాత్రమేనని,దాని వల్ల ఆంధ్రప్రదేశ్ నీటి హక్కులకు ఎలాంటి అంతరాయం కల్గదని,రెండు రాష్ట్రాల మధ్య రవాణా మెరుగుపడుతుందని బోసురాజు వివరించారు. దీని నిర్మాణ వ్యయాన్ని తామే భరిస్తామని, అవసరమైతే ఆ బ్యారేజి నిర్వహణ కూడా ఆంధ్రప్రదేశ్‌కు అప్పగిస్తామని చెప్పారు. ఈ విషయంపై తాము ఇంకా అధ్యయనం చేయాల్సి ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. కర్ణాటక ప్రతిపాదనను పరిశీలించి,వివరాలివ్వాలని అక్కడే జలవరనుల శాఖ అధికారులకు సూచించారు. అధికారుల అధ్యయనం తర్వాత స్థానిక ప్రజాప్రతినిథులు,అధికారులతో మాట్లాడి తదుపరి అభిప్రాయం తెలియచేస్తామని మంత్రి రామానాయుడు బోసురాజుకు చెప్పారు.

# మన్యంలో మహిళపై అనుచితంగా ప్రవర్తించిన కేసులో గిరిజనశాఖ మంత్రి కుమారుడిని విచారించాలి : ఐద్వా

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** పార్వతీపురం మన్యంలో ఒంటరి మహిళపై గిరిజనశాఖ మంత్రి పిఎ అనుచితంగా వ్యవహరించడం, దాడి చేయడం, లైంగికంగా వేధించడంపై ఆమె ఫిర్యాదు చేశారని, దీనిలో మంత్రి కుమారుడు పృథ్వీని కూడా విచారించాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె శ్రీదేవి, వి సావిత్రి, అఖిల భారత నాయకులు డి రమాదేవి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మంత్రి పిఎపై కేసు నమోదు చేసినట్లు ఎస్పి ప్రకటించారని, దీనిలో పృథ్వీని విచారించాలని కోరారు. పిఎ సతీష్‌ను తక్షణం కస్టడీలోకి తీసుకోవాలని కోరారు. అధికార పార్టీకి సంబంధించిన మంత్రి, పార్టీ నాయకులు పలుకుబడి కలిగిన నిందితులు ఈ కేసును ప్రభావితం చేసే ప్రమాదం ఉందని తెలిపారు. బాధిత మహిళతో చేసిన వాట్సాప్ చాటింగ్‌లో ఆమెను లంగదీసుకోవడానికి ప్రయత్నించినట్లు స్పష్టమవుతోందని పేర్కొన్నారు. ఇప్పుడు కూడా ఒత్తిడి చేసి బెదిరించి కేసును రాజీపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అందువల్ల బాధిత మహిళపై అనుచిత ఒత్తిడి రాకుండా రక్షణ కల్పించాలని, ప్రధాన నిందితుడిగా ఉన్న పిఎ సతీష్‌ను తక్షణం కస్టడీలోకి తీసుకోవాలన్నారు.

# కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం



**రాపూరు (నెల్లూరు),నవంబరు29ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లతో వేదపండితులు,వేద మంత్రోచ్ఛరణలతో ళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు.స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సినీనటుడు శుభలేఖ సుధాకర్ భేటీ

### ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 29:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రముఖ సినీనటుడు శుభలేఖ సుధాకర్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. వచ్చే నెల 15న రవీంద్రభారతి ఆవరణలో దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయాల్సిందిగా ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. రవీంద్రభారతి ఆవరణలో విగ్రహ ఏర్పాటును అనుమతించినందుకు ఎస్పీ బాలు కుటుంబం తరఫున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రసిద్ధ గాయకుడు బాలసుబ్రహ్మణ్యం తెలుగు, తమిళ, కన్నడ, హిందీ తదితర భాషల్లో సుమారు 40 వేలకుపైగా పాటలు పాడి శ్రోతల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. అంతేకాకుండా పలు తెలుగు, తమిళ చిత్రాల్లో నటించి మెప్పించారు. సినిమాల్లోనే కాకుండా టీవీరంగంలో ఆయన పాడుతా తీయగా, పాడాలని ఉంది వంటి కార్యక్రమాలను నిర్వహించి ఎంతోమంది నూతన గాయనీగాయకులను వెలుగులోకి తెచ్చారు. ఆయన 2020 సెప్టెంబరు 25న కన్నుమూశారు.

## 3.1 కిలోల గంజాయి చాక్లెట్లు స్వాధీనం

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), నవంబరు 29, ప్రభాతవార్త:** గంజాయి చాక్లెట్లను తరలిస్తున్న అంతరాష్ట్ర ముఠా సభ్యులను ఎస్‌టీఎఫ్‌సీ టీమ్ చాకచక్యంగా పట్టుకున్నారు. ఒరిస్సా నుంచి తెలంగాణకు తరలించి భెల్, చందానగర్ పరిసర ప్రాంతాల్లో స్థానికంగా అమ్మకాలు సాగిస్తున్న వారిపై ఎస్టీఎఫ్‌సీ టీమ్ దాడులు నిర్వహించారు.సీఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సా ప్రాంతం నుంచి బిహెచ్‌ఈఎల్ ,చందానగర్‌కు వెళ్లే రహదారిలో ఉన్న వేణుగోపాల స్వామి దేవాలయం గేటు వద్ద ఒక వ్యక్తి గంజాయి,గంజాయి చాక్లెట్లు అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్‌టీఎఫ్‌సీ టీమ్ సీఐ వెంకటేశ్వర్లు సిబ్బంది కలిసి దాడులు జరిపారు. ఈ దాడుల్లో దాదాపు 3.1కేజీల గంజాయి చాక్లెట్లు, 850గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో భాగంగా గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న నరేంద్రకుమార్ పశెట్టిని పట్టుకున్నారు. కాగా నరేంద్రకుమార్ ఒరిస్సాకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఒరిస్సా నుంచి గంజాయి చాక్లెట్లను తీసుకువచ్చి బిహెచ్‌ఈఎల్, చందానగర్ పరిసర ప్రాంతాలల్లో అమ్మకాలు జరుపుతున్నట్లు ఎస్టీఎఫ్‌సీ అధికారులు తెలిపారు. నిందితుడి నుంచి బైక్, సెల్‌ఫోన్, గంజాయి చాక్లెట్లను స్వాదీనం చేసుకుని శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.



## తెలంగాణ విజన్ డాక్యుమెంట్

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే నెలలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా తెలంగాణ విజన్ డాక్యుమెంట్ 2047 కసరత్తు చేయాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు. తెలంగాణ వ్యవసాయ రంగాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేలా 2047 అగ్రిచాప్టర్ నివేదిక ఉండాలన్నారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దే లక్ష్యంతో వ్యవసాయరంగం సరిసమానంగా అభివృద్ధి చెందాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. రైతు కేంద్రీకృత ప్రణాళికలు, రైతు ఆదాయం పెంపు, ఉత్పాదకతలో నాణ్యతా ప్రాముఖ్యత, వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగం వంటి అంశాలను ప్రధానంగా చేర్చాలని సూచించారు. తెలంగాణలో వ్యవసాయ పరిశోధన, విస్తరణ కార్యకలాపాలకు అపార అవకాశాలున్నాయని, వాటిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. పంటల ఉత్పాదకత పెంపు, పంటల వైవిధ్యకరణ, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ప్రణాళిక, నీటి వినియోగ సామర్థ్య పెంపు, ఆధునిక పద్ధతులను విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. అలాగే రైతులు పండించే ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం, విలువ జోడించే అగ్రి-ప్రాసెసింగ్ వ్యవస్థలను విస్తృతంగా అభివృద్ధి చేయడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. తెలంగాణను ప్రపంచస్థాయి విత్తనోత్పత్తి కేంద్రంగా అభివృద్ధి చేయడానికి గ్లోబల్ సీడ్ హబ్‌గా తీర్చిదిద్దాలని, నాణ్యమైన విత్తన ఉత్పత్తులు, సర్టిఫికేషన్ వ్యవస్థలు, ఎగుమతి ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అలాగే హార్టికల్చర్ మెగా క్లస్టర్లు ఏర్పాటు, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను పెంచేందుకు ప్రత్యేక ట్రేడింగ్ వింగ్‌ల ఏర్పాటు, డిజిటల్ వాటర్ ఇంటెలిజెన్స్ డేటా బేస్‌లు, బయో-ఇన్ఫర్మేటిక్స్ సెంటర్లు వంటి ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయాలని ఆయన వివరించారు.

## హైదరాబాద్ పోలీసు విభాగంలో సిఐటి పేరిట మరో దర్యాప్తు సంస్థ?

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** నగర పోలీసు విభాగంలో మరో దర్యాప్తు సంస్థ ఏర్పాటుకు సిటీ కొత్వాల్ సజ్జనార్ సన్నాహాలు చేస్తున్న ట్లు తెలిసింది. కీలక కేసులను విచారించడం తో పాటు ఇందులో దోషులుగా వున్న వారిపై వెంటనే ఛార్జిషీట్లు దాఖలు చేసి, త్వరితగతిన కోర్టుల్లో శిక్షలు పడేలా చేసేందుకు సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిఐటి)ను ఏర్పాటు చేసేందుకు సజ్జన్నార్ సంకల్పించినట్లు సమాచారం. సిటీ పోలీసు విభాగంలో ఇప్పటికే పోలీసు స్టేషన్లలో వుండే విచారణ విభాగాలతో పాటు సెంట్రల్ క్రైం స్టేషన్ (సిసిఎస్) సైబర్ నేరాలపై విచారించేందుకు ప్రత్యేకంగా సైబర్ విభాగం వుంది. దీంతో పాటు సిసిఎస్‌కు అనుబంధంగా గతంలో వున్న నార్కోటిక్ విభాగం పేరుమార్చి నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోగా కొత్తగా ఏర్పాటు చేశారు. ముఖ్యమైన కేసుల్లో శాంతి భద్రతల పోలీసులతో పాటు సిసిఎస్, సైబర్ క్రైం పోలీసులకు సహకరించేందుకు టాస్క్ ఫోర్స్ విభాగం కూడా వుంది. అయితే టాస్క్‌ఫోర్స్ విభాగానికి నేరగాళ్ల పట్టివేత, ప్రాథమిక విచారణ వరకే అధికారం వుంది. కేసుల నమోదు అం తా శాంతి భద్రతల పోలీసులతో పాటు సిసిఎస్, సైబర్ క్రైం పోలీసులకు మాత్రమే వుంది. అయితే అనేక సంచలన కేసులు ఏళ్ల తరబడి విచారణ లో వుండడంతో ఈ పరిస్థితిని నివారించేందుకు సిఐటి ఏర్పాటుకు సజ్జన్నార్ సంకల్పించినట్లు తెలిసింది. దేశంలో ఈ తరహా వ్యవస్థ ఇదే తొలిసా రిగా చెబుతున్నారు. త్వరలోనే సిఐటి ఏర్పాటుకానుందని, దీనికి డిసిపి స్థాయి అధికారి పర్యవేక్షకుడుగా వుంటారని సమాచారం.

# నిబంధనలు పాటించని స్లీపర్‌కోచ్ బస్సులను పక్కన పెట్టండి

### రాష్ట్రాలకు ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆదేశం

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అనేకచోట్ల స్లీపర్ కోచ్ బస్సులు ప్రమాదాల బారిన పడుతున్న నేపథ్యంలో ప్రైవేటు బ స్సుల్లో భద్రతపై జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సి) అన్ని రాష్ట్రాలకు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధం గా వున్న స్లీపర్ కోచ్ బస్సులను పక్కన పెట్టాలని అన్ని రాష్ట్రాలకు ఎన్‌హెచ్‌ఆర్‌సి శనివారం నాడు ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంలో వెంటనే చర్యలు చేపట్టాలని ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆదేశించింది. దూర ప్రాంతాలకు వెళ్లే అనేక మంది కొన్నేళ్లుగా రాత్రి వేళల్లో నిద్రపోయేందుకు వీలుగా స్లీపర్ బస్సుల్లో ప్రయాణిస్తుండడం తెలిసిందే. అయితే వీటిలో చాలా వరకు బస్సులు నిబంధనలకు విరుద్ధంగా వుండడం, కాంట్రాక్ట్ క్యారేజి బస్సులుగా అనుమతులు పొంది స్లీపర్ కోచ్‌లుగా మారుతుం డడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నప్పుడు మృతుల సంఖ్య భారీగా వుంటోంది. ముఖ్యంగా దూర ప్రాంతాలకు వెళుతున్న వారు రాత్రి వేళల్లో గాఢ నిద్రలో వున్న సమయంలో ప్ర మాదాలు జరుగుతున్న వేళ తప్పించుకునేందుకు వీలులేకుండా మృత్యువాత పడుతున్నారు. దేశ వ్యాప్తంగా స్లీపర్ కోచ్ బస్సులు అనేక ప్రమాదాలకు గురై పదుల సంఖ్యలో ప్రయాణీకులు దుర్మరణం చెందారు. గత అక్టోబర్ 24వ తేదీన కర్నూలు జిల్లాలో జరి గిన ఇలాంటి ప్రమాదంలో 19 మంది మరణించడం సంచలనం రేపింది. స్లీపర్ కోచ్ బస్సుల్లో ప్రమాదాలు జరగడానికి గల కారణాలపై నిపుణులు అనేకసార్లు నివేదికలు ఇచ్చారు. చాలా వరకు బస్సుల్లో భద్రతా ప్రమాణాలు పాటించక పోవడం, తనిఖీలు చేపట్టక పోవడం, అత్యవసర ద్వారాలను మూసి వేసి, వాటి దగ్గర సీట్లను ఏర్పాటు చేయడం వల్ల అగ్ని ప్రమాదం సంభవిస్తే మృతుల సంఖ్య భారీగా వుంటుందని నిపుణులు వెల్లడించిన అ ంశాలలో మొదటిది. దీంతో పాటు అగ్ని ప్రమాదాలను నియంత్రించే పరికరాలు చాలా బస్సుల్లో లేకపోవడం, ఇష్టానుసారం బస్సులను మార్పులు చేర్పులు చేస్తుండడం వంటివి అనేకం వున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో స్లీపర్ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణీకుల్లో భయం ఆందోళన నెలకొంది. దీంతో ప్రైవేటు ట్రావెల్స్ సంస్థలపై కొన్ని రోజులుగా రవాణా, పోలీసు విభాగాలు కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇదే విషయమై అందిన ఫిర్యాదులపై జాతీయ మానవ హక్కుల సంఘం విచారించి అన్ని రాష్ట్రాలకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేసింది.

**స్లీపర్ బస్సుల్లో ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయంటే..?**

ప్రస్తుతం దేశ వ్యాప్తంగా తిరుగుతున్న బస్సుల్లో 50 శాతం పైగా స్లీపర్ ఏసీ బస్సులే వున్నాయి. వీటి లోపలి భాగం అంతా ఇరుకుగా వుంటుంది. అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బస్సులో వున్న ప్రయాణీకులు బయటకు వచ్చే అవకాశం తక్కువగా వుంటోంది. ప్రతి బస్సులో కచ్చితంగా అగ్ని ప్రమాదాలను నివారించే రక్షణ వ్యవస్థ వుండాలి. ఇప్పుడు నడుస్తున్న బస్సుల్లో మెజారిటీ వాటిలో ఈ వ్యవస్థ లేదు. ఇక ముందు ఇలా వుండడానికి వీల్లేదు. స్లీపర్ కోచ్ బస్సులు నడిపే ట్రావెల్స్ సంస్థలు బస్సుల కండీషన్‌పై ఇకముందు నిరంతరం తనిఖీలు చేపట్టాలి. అత్యవసర ద్వారం వున్నచోట్ల సీ ట్లను ఏర్పాటు చేయరాదు. అదేవిధంగా సీట్ల కోసం అత్యవసర ద్వారం వద్ద ఎలాంటి ఏర్పాట్లు చేయరాదు. ప్రమాదాలు జరిగినప్పుడు ఇవి ఆటంకంగా మారుతున్నాయి. స్లీపర్ కోచ్ బస్సుల అడుగు భాగంలో సరకు రవాణాకు ఏర్పాట్లు వుంటాయి. ఇందులో చాలా సం దర్భాలలో మండే స్వభావం కలిగిన వస్తువులు తో పాటు సెల్‌ఫోన్లు వంటివి వుంటున్నాయి. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే దీని ప్రభావం బస్సులోని ప్రయాణీకులపై తీవ్రంగా చూపుతు న్నాయి. కర్నూలులో ఇదే తరహాలో బస్సు కింది భాగంలో సెల్‌ఫోన్లు భారీగా వుండడంతో మంటలకు అవన్నీ పేలిపోయి బస్సును మంటలు ఆవ హించాయి. కర్నూలు ప్రమాదంలో 19 మంది మరణించడానికి ఇది ఒక కారణంగా తేలింది.కాగా ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆదేశాలను రాష్ట్రాలు ఏ మేరకు పాటిస్తాయనేది చూడాల్సి వుంది.

## టెట్‌కు 70,851 మంది ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల దరఖాస్తులు

### శనివారం సాయంత్రం వరకు 2,26,956 దరఖాస్తులు

### డిసెంబరు 1 వరకు ఎడిట్ సౌకర్యం

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కి సంబంధించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు భారీగా దరఖాస్తు చేసుకున్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకి సైతం టెట్ తప్పనిసరి చేస్తూ సుప్రీం కోర్టు సెప్టెంబర్ 1న తీర్పు ఇచ్చిన నేపథ్యంలో టెట్-2026కి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయల నుంచి 70,851 దరఖాస్తులు వచ్చినట్టు పాఠశాల విద్య డైరక్టర్, టెట్-2026 ఛైర్‌పర్సన్ నవీన్ నికోలస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారంతో టెట్ దరఖాస్తు గడువు ముగిసింది. శనివారం రాత్రి 12 గంటల లోపు కూడా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. శనివారం సాయంత్రం 6 గంటల వరకు 2,26,956 దరఖాస్తులు వచ్చినట్టు డైరక్టర్ తెలిపారు. అందులో పేపర్-1కి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల నుంచి 26,788 దరఖాస్తులు రాగా.. ఇతరుల నుంచి 55,133 దరఖాస్తులు కలిపి మొత్తం పేపర్-1కి 81,921 దరఖాస్తులు వచ్చాయి. పేపర్-2కి సంబంధించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల నుంచి 44,063 దరఖాస్తులు రాగా.. ఇతరుల నుంచి 1,00,972 దరఖాస్తులతో కలిపి మొత్తంగా పేపర్-2కి 1,45,035 దరఖాస్తులు వచ్చాయి. పేపర్-1, 2కి కలిపి 2,26,956 దరఖాస్తులు వచ్చాయి. టెట్-2026కి దరఖాస్తు చేసుకున్న వారు తమ దరఖాస్తులో తప్పులు ఉంటే ఎడిట్ చేసుకోవడానికి డిసెంబర్ 1 వరకు ఎడిట్ సౌకర్యానికి అవకాశం కల్పించారు.

టెట్-2026 నోటిఫికేషన్ వెలువడిన మొదటి రోజు(నవంబర్14) నుంచే దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. టెట్- 2026 పరీక్షలను జనవరి 3 నుంచి 31 వరకు నిర్వహించనున్నారు. టెట్-2026 ఫలితాలను ఫిబ్రవరి 10 నుంచి 16 మధ్యలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దరఖాస్తుల్లో సాంకేతిక సమస్యలతోపాటు ఇతర ఏవైనా సందేహాలు, సమస్యల నివారణ కోసం అభ్యర్థులు 7093708883/ 7093708884/ 7093958881 / 7093468882/ 7032901383/ 9000756178 హెల్ప్‌లైన్ నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు.



మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్మిక సంఘాల నేతలు

## 4 లేబర్ కోడ్‌లను అమలు చేయొద్దు

### మంత్రి వివేక్‌కు కార్మిక సంఘాల నేతల విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 29, ప్రభాతవార్త:** రా ష్ట్రంలో కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను అమలు చేయరాదని కోరుతూ పలు కార్మిక సంఘాల నేతలు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం మంత్రిని కార్మిక సంఘాల నేతలు నాగన్నగౌడ్, ఎం.డి. యూసఫ్, రెబ్బా రామారావు, పాలడుగు భాస్కర్, జె.వెంకటేశ్, కె.సూర్యం, అనురాధ, భరత్ తదితరులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 29 చట్టాల స్థానంలో 4 కార్మిక వ్యతిరేక కోడ్‌లను తీసుకువచ్చి ఈ నెల 21వ తేదీ నుంచి అమలు చేస్తున్నామని ప్రకటించిందన్నారు. ఈ కోడ్‌లను కేంద్రం 2019, 2020 సంవత్సరాల్లోనే తెచ్చినప్పటికి దేశంలో కార్మికులు నిర్వహిస్తున్న పోరాటాలకు భయపడి అమలుచేయకుండా ఆపడం జరిగిందన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా రాష్ట్రంలో ఈ 4 కోడ్‌లను అమలు చేయరాదని మంత్రిని వారు కోరారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డితో, కార్మిక సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటుచేసి తగు నిర్ణయిం తీసు కుంటామని వారికి హామీ ఇచ్చారు.

## 4 నుంచి హైదరాబాద్‌లో అంతర్జాతీయ లోహ శాస్త్రవేత్తల సమావేశాలు

### ఐఐఎం అధ్యక్షుడు, ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ఆచార్య బిఎస్ మూర్తి వెల్లడి

**హైదరాబాదర్ (నాంపల్లి), నవంబరు 29, ప్రభాతవార్త:** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్ (మెటలర్జీ మెటీరియల్స్ ఇంజనీరింగ్) ఐఐఎం, హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో భారతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ ఐఐటి, హైదరాబాద్, విశాఖపట్నం, పలోంచ, నాగపూర్‌లలోని ఐఐఎం చాప్టర్లు, మెటీరియల్స్ సైన్స్, మెటలర్జికల్ ఇంజినీరింగ్ విభాంగం ఐఐటి హైదరాబాద్ సహకారంతో ఐఐటి హైదరాబాద్ వేదికగా అంతర్జాతీయ లోహ శాస్త్రవేత్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఐఐఎం అధ్యక్షుడు, ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ఆచార్య బి.ఎస్.మూర్తి తెలిపారు. ఈమేరకు శనివారం ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సంస్థ ఉపాధ్యక్షుడు డా. ఎస్.వి.ఎస్.నారాయణమూర్తి, డా. సంజయ్ కుమార్ ఝా, వి.విజయకుమార్ తదితర నిర్వాహక సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. డిసెంబరు 4నుండి 6వ తేదీవరకు మూడురోజులపాటు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్ 79వ సాంకేతిక సమావేశం (ఐఐఎం ఎటిఎం-2025), శక్తి పరివర్తన కోసం అధునాతన పదార్థాలు, క్లిష్టమైన ఖనిజాలపై అంతర్జాతీయ సమావేశం జరగనున్నట్లు పేర్కొన్నారు. ఈ సంధానంగా, దేశం పూర్తి స్వాలంబన దిశగా మన పరిశోధనలు ముందుకు సాగేందుకు ఈ సమావేశం దోహదపడుతుందని మిధాని ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, సంస్థ ఉపాధ్యక్షుడు డా.



అంతర్జాతీయ లోహ శాస్త్రవేత్తల సమావేశ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నారాయణమూర్తి, సంజయ్‌కుమార్, విజయకుమార్, బి.ఎస్.మూర్తి తదితరులు

నారాయణమూర్తి వివరించారు. ఐఐఎం హైదరాబాద్ చాప్టర్ ఛైర్మన్ సంజయ్‌కుమార్ ఝా హైదరాబాద్ నగరంలో లోహశాస్త్ర పరిశ్రమలకు, పరిశోధన సంస్థలకు పుట్టినిల్లుగా అభివర్ణించారు. సమావేశంలో దేశవిదేశాల నుండి 1400 మంది ప్రతినిధులు హాజరవ్వనున్నట్లు తెలిపారు. ఈ సాంకేతిక సమావేశంలో లోహశాస్త్రంలోని వివిధ విభాగాల గురించి కూలం కశంగా చర్చిస్తారని, ఆధునాతన లోహాలు, క్లిష్టమైన ఖనిజాల గురించి పరిశోధనారంగం ప్రముఖులు, శాస్త్ర వేత్తలు, విద్యాసంస్థలు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొంటారని వెల్లడించారు. భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ పిలుపు ఆత్మనిర్భర్ భారత్‌కు అను ఈ మూడు రోజులపాటు జరిగే ఈ సమావేశంలో లోహశాస్త్ర రంగంలో విశేషమైన కృషిచేసిన శాస్త్రవేత్తలకు ప్రతిష్టాకరమైన పురస్కారాలను అందజేస్తామని కన్వీనర్ ఆచార్య భానుశంకరరావు తెలిపారు.

## ట్రేడింగ్ ఫ్రాడ్ వ్యవహారం.. ఇద్దరు సైబర్ నేరగాళ్ల అరెస్టు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అనేక మందిని పెట్టుబడుల పేరిట మోస ం చేసి కోట్లాది రూపాయలను దండుకుని జ ల్సా చేస్తున్న ఇద్దరు సైబర్ నేరగాళ్లను సిటీ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. వీరిపై దేశంలోని పలు ప్రాంతాలలో 12 కేసులుండగా తెలంగాణలో రెండు కేసులున్నాయి. ముంబాయిలోని నవీ ముంబాయికి చెందిన రవి కుమార్ (38) ఓ రియల్టర్. ఇతని స్వస్థలం ఢిల్లీ. కొంతకాలంగా నవీ ముంబాయిలో వుంటూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నాడు. ఇతని స్నేహితుడు నవీ ముంబాయికే చెందిన శివేంద్ర అశోక్ సింగ్ (32) కూడా సైబర్ నేరాలలో ఆరితేరాడు. మొదటి నేరగాడు నేరాలలో ఘనాపాటిగా వుంటే రెండవ వాడు మ్యూల్ ఖాతాలను సమకూర్చుకోవడంలో పేరొందాడు. అ మాయకులను అత్యాశపరులను ఒక పథకం ప్రకారం ఏమా రుస్తూ వారికి మాయమాటలు చెప్పి లక్షలాది రూపాయలను దండుకోవడం వీరి ప్రత్యేక త. ఇందు కోసం పెట్టుబడుల పేరిట వంచిస్తుంటారు. డబుల్, ట్రిబుల్ లాభాలు వస్తాయని నమ్మిస్తారు. ఈ క్రమంలో బాధితుల వర్చువల్ ఖాతా లలో లాభాలు కనిపించేలా చేస్తారు. ఇందులో కొంత మొత్తం విత్ డ్రా చేసుకునే అవకాశం ఇచ్చి మరింత లాగేస్తారు. హైదరాబాద్‌లో 53 ఏళ్ల ఓ వ్యక్తిని వీరిద్దరు ఇదే విధంగా బోల్తా కొట్టించి గత ఆగస్టు నెలలో 12.30 లక్షల రూపాయలను కాజేశారు. దీనిపై బాధితుడి నుంచి అందిన ఫిర్యా దుపై రంగంలో దిగిన సైబర్ క్రైం పోలీసులు ఇద్దరు నేరగాళ్లను అరెస్టు చేసింది. వీరి వద్ద నుంచి నాలుగు ఫోన్లు, మూడు చెక్ బుక్కులను జప్తు చేశారు. ఈ తరహా మోసాలపై అందరు జాగ్రత్తగా వుండాలని సైబర్ క్రైం డిసిపి అరవింద్ బాబు కోరారు.

## బిసి స్టడీ సర్కిళ్ల ద్వారా ఐఇఎల్‌టిఎస్‌కు ఉచిత శిక్షణ

### డిసెంబరు 1 నుంచి 21 వరకు దరఖాస్తుకు అవకాశం

### స్టడీ సర్కిల్స్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ బిసి స్టడీ సర్కిల్స్‌లో ఐఇఎల్‌టిఎస్‌కి ఉచిత శిక్షణా తరగతులను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 12 బీసీ స్టడీ సర్కిల్స్‌లోనూ ఉచిత శిక్షణా తరగతులను అందించనున్నట్లు తెలంగాణ బీసీ ఎంప్లాయిబిలిటీ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రెయినింగ్ సెంటర్ డైరక్టర్ డి శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించే వారికి అంతర్జాతీయ స్కాలర్‌షిప్‌లు పొందేలా బిసి స్టడీ సర్కిల్‌లో శిక్షణను ఇవ్వనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని బీసీ, ఇతర విద్యార్థులకు విదేశాలలోని అత్యున్నత విశ్వ విద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు గల అవకాశాలను, విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసిం చేందుకు ఇవ్వబడుతున్న అంతర్జాతీయ స్కాలర్‌షిప్స్ పొందడం లక్ష్యంగా నిర్మాణాత్మక అవగాహన సెషన్లు, శిక్షణా కార్యక్రమాలను తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ వారు ప్రారంభించడం జరుగుతుందని డైరెక్టర్ పకటనలో తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రంలోని 12 బీసీ స్టడీ సర్కిల్స్ నందు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు గల అవకాశాలను వివరించేందుకు అవగాహన కార్యక్రమాలను, ఐఈఎల్‌టిఎస్ శిక్షణ తరగతులు ప్రారంభించడం జరుగు తుందని వెల్లడించారు. ఐఈఎల్‌టిఎస్ శిక్షణ తరగతులకు హాజరు కావడానికి ఆసక్తి వున్న గ్రాడ్యుయేషన్ (ప్రొఫిషనల్, నాన్ ప్రొఫెషనల్) ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు డిసెంబర్ 1 నుంచి 21 వరకు టిజిబిసిస్టడీ సర్కిల్ వెబ్సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం 040-24071178 ఫోన్‌నంబర్‌లో సంప్రదించి తెలుసుకోవచ్చని బీసీ స్టడీ సర్కిల్స్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ప్రకటనలో

## మరో రూ.6 వేల కోట్లకు బాండ్ల వేలం

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మరో 6 వేల కోట్ల రూపాయల మేర రుణాన్ని సేకరించాలని నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ప్రభుత్వం సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. ఈ నెల 25నే 5 వేల కోట్ల రూపాయలను బాండ్ల విక్రయం ద్వారా సేకరించిగా, తాజాగా మరో 6 వేల కోట్ల రూపాయలకు ఇండెంట్ పెట్టింది. గతంలో అధిక వడ్డీలకు తీసున్న రుణాలకు సంబంధించి కిస్తీలను చెల్లించడం భారంగా తయారయిన నేపథ్యంలో వాటిని తీర్చడానికి తక్కువవడ్డీలకు మళ్లీ రుణాలను తీసుకోవాల్సి వస్తోందని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు.

### 42 శాతం బిసి రిజర్వేషన్ల అమలు కోసం

## యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

### ధర్నాలో పలువురు వక్తల డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), నవంబరు 29, ప్రభాతవార్త:** 42శాతం బీసీ రిజర్వేషన్ల హామీ అమలుకై తెలంగాణ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంకు హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, జస్టిస్ చంద్రకుమార్, బీసీ జేఏసీ నేతలు జాజుల శ్రీనివాస్‌గౌడ్, గుజ్జకృష్ణలు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే సర్పంచ్ ఎన్నికలు ఆపి 42శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తమ స్వవర్గ ప్రయోజనాల పరిరక్షణకై రెండు సంవత్సరాలుగా రిజర్వేషన్లపై ఊరించి, నేడు కేంద్రం మీదకు, కోర్టుల మీదకు తోసి బీసీ వ్యతిరేక వైఖరిని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఇండియా కూటమికి బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ సమావేశాలలో లేవనెత్తే వారని, బీహార్ ఎన్నికలపై ఉన్న ఆసక్తి బీసీ రిజర్వేషన్లపై వారికి లేదని, అందుకే పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వే షన్ల ఊసే ఎత్తలేదని ఆరోపించారు. రాజ్యాంగ సవరణతోనే బీసీ రిజర్వేషన్లు అమలవుతాయని, దీనికై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షంతో ఢిల్లీ వెళ్లి పార్లమెంటులో బిల్లు పెట్టేందుకు కేంద్రంపై వత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. 42శాతం రిజర్వేషన్లు అమలయ్యేవరకు తెలంగాణ ఉద్యమ తరహాలో కులాలకు అతీతంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ యాదవ్, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పర్వత సతీష్‌కుమార్, సీనియర్ నేత ఏ.సంతోష్‌గౌడ్, బి.వై.శ్రీకాంత్, వేముల రామకృష్ణ, సర్దార్ పుట్టం పురుషోత్తం, నాగుల నగేష్, పద్మారావు, సత్య నారాయణ పటేల్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో అభివాదం చేస్తున్న బిసి నేతలు

### బిసి కమిషన్ సిఫార్సుల ప్రకారం

## స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేయాలి

### రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 29, ప్రభాతవార్త:** స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్‌ల అమలులో అక్రమాలు, అవకతవకలు జరిగాయని బిసి కమిషన్ చేసిన సిఫార్సుల ప్రకారం ఎన్నికలను వాయిదా వేయాలని, జిఒ నం. 9 ప్రకా రం రిజర్వేషన్‌లు 42 శాతం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది బిసి నాయకులు, విద్యార్థులు శనివారం బషీర్‌బాగ్‌లో పెద్దఎత్తున బిసిల తిరుగుబాటు ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన రాష్ట్ర బిసి జాక్ కమిటీ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ చౌరస్తా నుంచి ప్రారంభమై బాబూజగ్జీవన్‌రామ్ విగ్ర హం వరకు కొనసాగింది. రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ సాక్షాత్తు రాష్ట్ర బిసి కమిషన్ తప్పు పట్టినప్పటికీ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుకు వెళ్లడం నియం తృత్వ పోకడ, ఫ్యూడల్ భావజాలానికి నిదర్శనమని ఆరోపించారు. అలా కాకుండా మొండి వైఖరితో ఎన్నికలు నిర్వహించాలని చూస్తే తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ కో-ఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ రుషి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజలకు మేలు చేయాల్సి ందిపోయి రహస్య ఏజెండాలతో కిడుచేసే పనులు చేపడుతున్నదని ఆరోపించారు.

# చరిత్ర సృష్టించిన రామగుండం-మణుగూరు రైల్వేలైన్

## రూ. 4,000 కోట్ల ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

## ఫలించిన పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ అవిశ్రాంత పోరాటం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ ఉత్తర ప్రాంత ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రామగుండం-మణుగూరు కొత్త రైల్వేలైన్ నిర్మాణానికి రైల్వే శాఖ నుండి అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఇన్‌ప్రిన్సిపల్ అప్రూవల్' (సూత్రప్రాయ ఆమోదం) లభించింది. పదేళ్లకుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి ఇవ్వడంతో, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో నూతన అధ్యాయం మొదలైనట్ల యింది. ఈ చారిత్రక విజయానికి ప్రధానకారణం పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ చేసిన అలుపెరగని పోరాటమేనని జిల్లా ప్రజలు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెద్దపల్లి ప్రాంతానికి ఈ రైల్వేలైన్ ప్రాముఖ్యత దృష్ట్యా ఎంపి వంశీకృష్ణ కొంతకాలంగా రైల్వే శాఖపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చారు. రైల్వే మంత్రులను, అధికారులను అనేకసార్లు కలిసి ఈ ప్రాజెక్టు అవసరాన్ని, సామాజిక ఆర్థిక ప్రాముఖ్యతను వివరించారు. ఆయన పోరాట ఫలితంగానే రైల్వే సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతున్నా యని, ఈ లైన్ మంజూరు ఆయన కృషికి నిదర్శనమని పెద్దపల్లి ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఇప్పటికే పూర్తిస్థాయిలో సిద్ధమైందని ఎంపి వంశీకృష్ణ వెల్లడించారు. రూ.4,000 కోట్ల భారీవ్యయంతో ఈ కొత్త రైల్వేమార్గాన్ని త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిం చేందుకు రైల్వే శాఖ ముందుకు రావడం ఒక చారిత్రక పరిణామమని ఆయన పేర్కొన్నారు. పదేళ్లలో అభివృద్ధికి దూరమైన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాన్ని తిరిగి పట్టాలెక్కించాలనే లక్ష్యంలో భాగంగానే ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుండి దృష్టి పెట్టాననీ, ఈ ప్రాంత అభివృద్ధిలో రైల్వేలు కీలక పాత్ర పోషిస్తాయని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు. ఈ రామగుండం-మణుగూరు లైన్ కేవలం ప్రయాణికుల కోసమే కాకుండా, ఈ ప్రాంతంలోని పారిశ్రామిక, ఆధ్యాత్మిక రంగానికి జీవనాడిగా మారనుంది.



### సింగరేణికి బొగ్గు రవాణా

సింగరేణి కాలరీస్ సంస్థకు ఈ లైన్ అత్యంత కీలకమైనది. బొగ్గు గనులు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతం నుండి దేశంలోని ఇతర ప్రాంతాలకు బొగ్గును రవాణా చేయడానికి ప్రస్తుతం ఉన్న మార్గాలపై భారం తగ్గుతుంది. ఈ కొత్త లైన్ వల్ల బొగ్గు రవాణా సామర్థ్యం మెరుగుపడి, రవాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. ఇది సింగరేణి ఆర్థిక స్థిరత్వానికి, తద్వారా రాష్ట్ర ఆదాయానికి ఊతం ఇస్తుంది. సింగరేణి కార్మికులకు, ఈ ప్రాంతంలోని వేలాది మంది ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడతాయి. సమీపంలోని పట్టణాలకు, కేంద్రాలకు వేగంగా చేరుకునే అవకాశం లభిస్తుంది.

### ఆధ్యాత్మిక కనెక్టివిటీకి అద్భుతం

సమ్మక్క సారక్క భక్తులకు వరం. దేశంలోనే అతిపెద్ద గిరిజన పండగగా పేరొందిన సమ్మక్క సారక్క జాతరకు ప్రతి రెండేళ్లకు ఒకసారి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఈ రైల్వే లైన్ మంజూరు ఆ వేలాదిమంది ప్రయా ణికులకు గొప్ప అవకాశంగా నిలవనుంది.



# కృష్ణా నదిలో లాహిరి, లాహిరిలో..

## నాగార్జునసాగర్-శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం

### సాయంత్రానికి శ్రీశైలం చేరుకోనున్న లాంచీ..

### దర్శనం అనంతరం మర్నాడు తిరిగి సాగర్‌కు చేరిక

**నాగార్జునసాగర్, నవంబరు 29, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలానికి లాంచీ ప్రయాణం ప్రారంభమైంది. శనివారం ఉదయం తెలంగాణ పర్యాటక శాఖ జీఎం మాన్వి, లాంచీ స్టేషన్ మేనేజర్ హరి జెండా ఊపి పడవ ప్రయా ణాన్ని ప్రారంభించారు కృష్ణా నదిలో జల విహారానికి తెలంగాణ పర్యాటక శాఖ సిద్ధమైంది. ఈ మేరకు ప్రయాణికుల కోసం టూర్ ప్యాకేజీలను అందు బాటులోకి తెచ్చారు. శనివారం నుంచి ఈ యాత్ర ప్రారంభించారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ టూ శ్రీశైలం లాంచ్ ప్రయాణాన్ని ప్రారంభమైంది. సాయంత్రానికి లాంచ్ శ్రీశైలం చేరుకోనుంది. దర్శనం అనంతరం రేపు మళ్లీ లాంచ్ తిరిగి సాగర్ కు చేరుకొనుంది. టూరిస్టులతో పల్గుణ లాంచ్ బయలు దేరింది. కృష్ణమ్మ పరవళ్లు.. మరోవైపు చుట్టూ కొండలు.. ఇంకొంచెం ముందుకు వెళితే నలమల్ల అడవి అందాలు.. ఒకటి కాదు ఎన్నో ప్రకృతి అందాలు. అదే సమయంలో, నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు లాంచ్ చేయవచ్చు. ఇందుకోసం తెలంగాణ టూరిజం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది.నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు టూర్ ప్యాకేజీ అందుబాటులో ఉంటుంది.కృష్ణానదిలో లాంచీ ప్రయాణానికి తెలంగాణ టూరిజం శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. నేటి నుంచి 'నాగార్జునసాగర్ టు శ్రీశైలం' లాంచీ ప్రయాణం ప్రారంభం అయింది. కృష్ణానది ఒడిలో.. నల్లమల్ల కొండల పచ్చని ప్రకృతి మధ్యన సాగే 'నాగార్జునసాగర్ టు శ్రీశైలం' లాంచీ ప్రయాణం కోసం తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసింది. నాగార్జునసాగర్ నుంచి లాంచీలో శ్రీశైలం వెళ్లే ప్రయాణికులకు.. ఒకవైపు వెళ్లేవారికి పెద్దలకు 2,000 రూపాయలు.. పిల్లలకు 1,600 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది.శ్రీశైలం వరకూ....అలాగే సాగర్ నుంచి లాంచీలో శ్రీశైలం వెళ్లి తిరిగి అదే లాంచీలో మరుసటి రోజు సాగర్ రావడానికి పెద్దలకు 3,250 రూపాయలు, పిల్లలకు 2,600 రూపాయలుగా టికెట్లను కేటాయించారు. లాంచీ ప్రయాణంలో మధ్యాహ్నం భోజనం సౌకర్యం లాంచీలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని పర్యాటక రంగ సంస్థ అధికారులు తెలిపారు. కృష్ణా నదిలో ప్రయాణం ఆహ్లాదకరంగా సాగుతుందని తెలిపారు. ఆసక్తి గల ఉన్న వారు ముందుగా పర్యాటక రంగ సంస్థ వెబ్‌సైట్ ద్వారా కానీ, నేరుగా అక్కడకు వచ్చి బుక్ చేసుకోవచ్చని తెలిపారు.

# నాగర్‌కర్నూల్ మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ కలకలం

### నలుగురు మెడికల్ విద్యార్థుల సస్పెన్షన్

### గత ర్యాగింగ్ బాధితుడే నేడు నిందితుడు..

### ఆలస్యంగా వెలుగుచూసిన ర్యాగింగ్ ఘటన




**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 29, ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మరో మారు ర్యాగింగ్ కలకలం రేగింది. ఆలస్యం గా వెలుగు చూసిన ఈ వ్యవహారం వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో సీనియర్ విద్యార్థులు ర్యాగిం గ్‌కు పాల్పడ్డారు. జూనియర్లు ఈ వ్యవహారాన్ని ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకురాగా యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో విచారణ నిర్వహించి నలుగురు విద్యార్థులపై సస్పెన్షన్ వేటు వేసినట్లు ఆలస్యంగా తెలిసింది. ఇదిలా ఉండగా గతంలో ర్యాగింగ్ బాధితుడు ఈ కేసులో నిందితుడిగా ఉన్నట్లు సమాచారం. ర్యాగింగ్‌కు కారణమైన నలుగురు వైద్య విద్యార్థు లను 2 నెలల పాటు అకాడమిక్ ఆక్టివిటీస్ నుంచి సస్పెండ్ చేయ డమే కాకుండా ఏడాది పాటు హాస్టల్లో అనుమ తులు ఇవ్వకుండా చర్యలు తీసుకున్నట్లు తెలి సింది. ర్యాగింగ్ నిరోధించడానికి ఏర్పాటు చేసిన కమిటీ ఉన్న ఇలాంటి ఘటనలు జరగడం అనేక విమర్శలకు తావిస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మరింత విషమించిన ఖలీదాజియా ఆరోగ్యం

### బంగ్లాకు రావాలని ఉన్నా రాలేకపోతున్నా..

### జియా కుమారుడు తారిక్ రెహమాన్



**ఢాకా, నవంబరు 29:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని బిఎన్‌పి చీఫ్ ఖలీదాజియా (80) ఆరోగ్యం విషమించింది. ఆమెకు ఛాతిలో ఇన్ఫెక్షన్, గుండె ఊపిరి తిత్తులకు వ్యాపించిందని ఆసుపత్రిలో ప్రస్తుతం ఐసియులో చికిత్స పొందుతున్నట్లు ఆమె సన్నిహిత సహాయకుడు తెలిపారు. వైద్యులు కూడా ఆమె ఆరోగ్యం విష మంగా ఉందని చెప్పారని బిఎన్‌పి సెక్ర టరీ జనరల్ మీర్జా ఫక్రుల్ ఇస్లాం ఆలంగీర్ వెల్లడించారు. జియా చాలాకాలంగా కాలేయం, మూత్రపిండాల సమస్య లు, మధుమేహం, అర్థరైటిస్ కంటి సంబందిత వ్యాధులతో సహా అనేక ఆరోగ్యసమస్యలతో బాధపడుతున్నారు. ఆమె పెద్దకుమారుడు తారిఖ్ రెహమాన్ బిఎన్‌పి యాక్టింగ్‌ఛైర్మన్‌గా ఉన్నారు. 2008నుంచి లండన్‌లోనే ఉంటున్నారు. షేక్ హసీనా గత ఏడాది ప్రధానిపదవినుంచి ఉద్వాసనకు గురయిన తర్వాత బంగ్లాదేశ్ అధ్యక్షుడు జియాకు ఉన్న జైలుశిక్షను రద్దుచేయడంతో ఏడేళ్ల జైలుజీవితంనుంచి విముక్తిపొందారు. ఇదిలా ఉంటే తారిక్ రహమాన్ తాను బంగ్లాకు వచ్చి బిఎన్‌పి క్రియాశీలక రాజకీయాలు పర్యవేక్షించాల్సి ఉందని అయితే అందుకు పరిస్థితులు అనుకూలంగా లేవని వాపోయారు. తన తల్లి ఆరోగ్యం మెరుగు పడాలని బంగ్లాప్రజలు, పార్టీ నేతలు తమతమ ప్రార్థనల్లో ప్రస్తావించాలని ఆయన కోరారు. రాజకీయ వాతావరణం అనుకూలించిన వెంటనే తాను బంగ్లాదేశ్‌కు వస్తానన్నారు. ఢాకాలోని ఎవర్‌కేర్ ఆసుపత్రిలో ఖలీదా జియా కరోనరీ కేర్‌యూనిట్‌లో కొనసాగుతున్నారు. ఈనెల 23నుంచి కూడా ఖలీదా ఆసుపత్రిలోనే ఉంటున్నారు.మెడికల్‌బోర్డు సూచనలమేరకు ఆమెకు గుండె, ఊపిరితిత్తుల్లో ఉన్న ఇన్ఫెక్షన్ కట్టడిచేసి నిర్మూలించేందుకు కృషిచేస్తున్నట్లు అందుకు స్పెషలిస్టు వైద్యుల బృందం పనిచేస్తోందని ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది.

# ఐ బొమ్మ రవి చంచల్‌గూడ జైలుకు తరలింపు

### ముగిసిన రెండో దఫా కస్టడీ

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అనేక భాషల సినిమాలు, ఓటిటి కంటెంట్లను పైరసీ చేసి, బెట్టింగ్ యాప్‌లతో జతకట్టి కోట్ల రూపాయలు సంపాదించిన పైరసీ నేరగాడు ఐ బొమ్మ యజమాని ఇమ్మంది రవి రెండవ దఫా పోలీసు కస్టడీ శనివారం నాడు ముగిసింది. మొదటి దఫాలో ఐదు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించిన పోలీసులు రెండవ దఫాగా మూడు రోజుల పాటు విచారించారు. ఈ విచా రణ బషీర్‌బాగ్‌లోని సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో జరిగింది. రెండవ దఫాలో మూడు రోజుల పాటు 18 గంటలు రవిని విచారించిన పోలీసులు అ తని నుంచి సినిమాల పైరసీకి సంబంధించి అనేక విషయాలనే రాబట్టారు. రవి నుంచి వివరాలు రాబట్టేందుకు సైబర్ నిపుణులు ఈ విచారణలో పాల్గొన్నారు. మూడు రోజుల విచారణలో రవి తన నేరాన్ని అంగీకరించడంతో పాటు భవిష్యత్తులో తాను ఇలాంటి నేరాలకు పాల్పడనని వెల్లడిం చాడని తెలిసింది. ఓటిటిల్లో వచ్చే అన్ని సినిమాలను తాను పైరసీ చేసినట్లు, వీటి క్వాలిటీ పెంచేందుకు కరేబియన్ దీవుల్లో ప్రత్యేకంగా కొందరు సి బ్బం దిని నియమించుకున్నట్లు రవి చెప్పాడని తెలిసింది. పైరసీ కోసం అడ్వాన్స్‌డ్ టెక్నాలజిని తాను ఎలా వాడుతున్నదీ కూడా రవి వివరిం చాడని సమాచారం.

ఐ బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మగా అతను తెలిపాడు. బప్పం టివి అసలు పేరు బలపంగా అనుకున్నానని, సాంకేతిక సమ స్యల కారణంగా బప్పంగా మార్చినట్లు రవి వెల్లడించాడని తెలిసింది. తాను పుట్టి పెరిగిన వైజాగ్‌లో సినిమాలను బొమ్మగా పిలుస్తారని, అందుకే ఐ బొమ్మ పేరును వెబ్‌సైట్‌కు ఎంపిక చేసినట్లు అతను చెప్పినట్లు తెలిసింది. కాగా రవి ఈ మెయిల్స్ అకౌంట్స్ రిట్రైవ్ చేసిన పోలీసులు ఐ బొమ్మ, బప్పం వెబ్‌సైట్‌లలో వున్న 21 వేల సినిమాలను పోలీసులు జప్తు చేశారు. పైరసీ వెబ్‌సైట్ల నుంచి సినిమాలను రికార్డింగ్ చేసినట్లు పోలీసులు తేల్చారు.


విదేశాల్లో ఆర్థికలావాదేవీల వ్యవహారాన్ని కూడా పోలీసులు రట్టు చేశారు. అతని బ్యాంకు అకౌంట్లలో వున్న కొంతమేర నగదును జప్తు చేశారు. రెండవ దఫా కస్టడీ విచారణ ముగియడంతో రవిని సైబర్ క్రైం పోలీసులు మొదట ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించి, ఆ తరువాత నాం పల్లి కోర్టులో హాజరు పరిచారు. అనంతరం న్యాయమూర్తి ఆదేశాల మేరకు చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు.



# ప్రాథమిక హక్కులకు కేంద్ర బిందువు భారత రాజ్యాంగం

### పాట్నా హైకోర్టు మాజీ ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న రాజ్యాంగ దినోత్సవ ఫోటో ఎగ్జిబిషన్‌ను కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ (కేఎంఈఎస్) అధ్యక్షులు, పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి శనివారం సందర్శించారు. ఆయనతో పాటు సీబీసీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజ్యాంగ దినోత్సవం, వందేమాతరం ఎట్ 150.. సమాచార ప్యానెల్‌లను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థులకు రాజ్యాంగ ఇతివృత్తాలను ఆకర్షణీయంగా, సమాచారం అందించే విధంగా ప్రదర్శించడానికి చేసిన ప్రయత్నాలను జస్టిస్ నరసింహారెడ్డి అభినందించారు. కేశవ్ మెమోరియల్ కాలేజ్ ఆఫ్ లా (కేఎంసీఎల్) విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ.... భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను ప్రధానంగా ప్రస్తావించారు. డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలోని ముసాయిదా కమిటీ చేసిన అద్భుత కృషి ఫలితం భారత రాజ్యాంగమన్నారు.ప్రాథమిక హక్కులను భారత ప్రజాస్వామ్యానికి కేంద్ర బిందువుగా అభివర్ణించారు. పౌరులు తమ ప్రాథమిక విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే ఈ హక్కులు అర్థవంతంగా ఉంటాయన్నారు. ఇండియా ఇప్పుడు దాని శాస్త్రీయ, ఆర్థిక విజయాల కోసం మాత్రమే కాకుండా సహనం, బలమైన కుటుంబ వ్యవస్థలు, యోగా వంటి సామాజిక విలువల కోసం కూడా ప్రపంచ గౌరవాన్ని పొందుతోందన్నారు. ప్రతి పౌరుడినీ సమానంగా చూడాలనీ, సోదర భావంతో పనిచేయాలని జస్టిస్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కేఎంఈఎస్ కార్యదర్శి ఎ.వి. సుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శి బి. శ్రీధర్ రెడ్డి, కేఎంసీఎల్ ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి అక్కపెద్ది పాల్గొన్నారు.




రౌడీల బైండోవర్ కోసం నిర్వహించిన కోర్టులో మాట్లాడుతున్న కొత్వాల్ సజ్జనార్

# రౌడీలపై సిటీకొత్వాల్ సజ్జనార్ కొరడా

### 86 మంది బైండోవర్

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న రౌడీలపై సిటీ కొత్వాల్ సజ్జన్నార్ మరోమారు కొరడా ఝళిపించారు. ఇప్పటికే పలు ప్రాంతాలలో అర్ధరాత్రి వేళ ఆకస్మికంగా పర్యటించి రౌడీల ఇళ్లకు వెళ్లి మరీ వారిని మంద లించిన సజ్జన్నార్ శనివారం నాడు కమాండ్ కంట్రోల్‌లోని తన ఛాంబర్‌లో అదనపు మెజిస్ట్రేట్ హోదాలో ప్రత్యేకంగా కోర్టును నిర్వహించి 86 మం ది రౌడీలను కఠినంగా హెచ్చరించి వారిని బైండోవర్ చేశారు. వీరంతా నగరం లోని దక్షిణ మండలం, పశ్చిమ మండలం, దక్షిణ తూర్పు, దక్షిణ పశ్చిమ మండలాలకు చెందిన పది ముఠాల సభ్యులు. యేడాదిపాటు బుద్ధిగా ఉంటామని బైండోవర్ చేయబడ్డ నేరగాళ్లు సెక్యూరిటీ బాండ్లు రాసి ఇచ్చారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత సెక్షన్ 126 కింద వీరిని బైండోవర్ చేశారు. బాండ్లు రాసిఇచ్చిన వారు తోకజాడిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని సజ్జనార్ హెచ్చరించారు. ఈ విచారణలో స్పెషల్ బ్రాంచి డిసిపి అపూర్వరావు సంబంధిత ఇన్‌స్పెక్టర్లు కూడా పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ ఫేక్ కాల్‌సెంటర్ ముఠా గుట్టురట్టు

### సైబర్ నేరాలకు పాల్పడుతున్న తొమ్మిది మంది అరెస్టు



**హైదరాబాద్ (మాదాపూర్), నవంబరు 29, ప్రభాతవార్త :** ఇంటర్నేషనల్ ఫేక్ కాల్ సెంటర్ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఆస్ట్రేలియా పౌరులను టార్గెట్గా చేసుకొని ఈ ముఠా మోసాలకు పాల్పడుతోంది. ఏకంగా కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకుని మరీ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. నకిలీ కాల్ సెంటర్ ముఠా మోసాలకు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు, ఎస్‌వోటీ పోలీసులు చెక్ పెట్టేశారు. నకిలీ కాల్ సెంటర్‌పై సంయుక్తంగా దాడులు చేసి సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారిని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ సుధీంద్ర మీడియాతో మాట్లాడుతూ నగరంలోని మాదాపూర్‌లో నకిలీ కాల్ సెంటర్‌పై పోలీసులు దాడులు చేసి, సైబర్ నేరాలకు పాల్పడుతున్న 9 మందిని అరెస్ట్ చేశారని తెలిపారు. వీరంతా రిడ్జ్ ఐటీ సొల్యూషన్ పేరుతో కాల్ సెంటర్ నడుపుతూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు.

వారి వద్ద నుండి 12 కంప్యూటర్లు, 21 మొబైల్ ఫోన్లు, టీపీ లింక్ రౌటర్, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గత 2 సంవత్సరాలుగా ఫేక్ కాల్ సెంటర్ నడుపుతూ సైబర్ మోసాలకు పాల్పడుతు న్నారని, 2 ఏళ్ళలో 8 నుంచి 10 కోట్లు ఆస్ట్రేలియా పౌరులు నుంచి దోచుకున్నారని సైబర్ క్రైమ్ డీసీపీ వెల్లడించారు. అరెస్ట్ అయిన వారిలో ఆరుగురు కలకత్తాకు చెందిన వారు ఉన్నారని తెలిపారు. ఆస్ట్రేలియాలో చదువుకునే ఇండియా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్స్ కొనుగోలు చేసి ఇండియా నుంచి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఆస్ట్రేలియా బ్యాంక్ అకౌంట్స్ ద్వారా సైబర్ నేరాలకు పాల్పడటంతో ఇండియాలో ఉన్న నిందితుల్ని గుర్తించడం కష్టంగా మారిందని అన్నారు. ఆస్ట్రేలియా భాషలో మాట్లాడటానికి ప్రత్యేకంగా ఇక్కడ కాల్ సెంటర్‌లో ట్రైనింగ్ ఇస్తున్నారని వివరించారు.

నిందితుల్లో ఎక్కువగా కోల్‌కతాకు చెందిన వారు ఆరుగురు ఉండగా.. ఖమ్మంకు చెందిన గణేష్, కేశవ్ వ్యక్తులు ముందు ఉండి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని విచారణలో బయటపడిందని సైబర్ క్రైమ్ డీసీపీ తెలిపారు.

# జంపింగ్ పాలిటిక్స్‌తో కొంతకాలమే బాగుంటుంది

### గాంధీభవన్‌లో యూత్ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 29:** జంపింగ్ పాలిటిక్స్‌తో (ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి) కొంతకాలమే బాగుంటుందని, కానీ దీర్ఘకాలంలో రాజకీయాల్లో కొనసాగాలనుకుంటే అది సరైన మార్గం కాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్‌లో ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్న చాలామంది నేతలు గతంలో ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్‌లలో పనిచేసినవారేనని ఆయన గుర్తు చేశారు. ఈ సంస్థలలో పని చేస్తే కాంగ్రెస్ పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన సూచించారు.శనివారం గాంధీ భవన్ ప్రాంగణంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, యూత్ నాయకులు క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే గుర్తింపు ఉంటుందని, గ్రామాలలో పనిచేస్తే ప్రజల నాడి తెలుస్తుందని అన్నారు. యూత్ కాంగ్రెస్‌లో పనిచేసిన నాయకులు కార్పొరేషన్ ఛైర్మన్‌లుగా, డీసీసీ అధ్యక్షులుగా ఎదిగారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఇలాంటి అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు. యూత్ కాంగ్రెస్‌కు గొప్ప భవిష్యత్తు ఉందని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ కూడా ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్‌లను ఎంతగానో అభిమానిస్తారని ఆయన తెలిపారు. యువతకు మరింత మంచి అవకాశాలు లభించాలని ఆయన ఆకాంక్షి ంచారు. కష్టపడి పనిచేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని, రాబోయే రోజుల్లో యువతకు ఉన్నత పదవులు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జిలను నియమించిన బిజెపి చీఫ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, నవంబరు 29:** భారతీయ జనతా పార్టీ (బిజెపి) రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచంద్రరావు రాష్ట్రంలోని 38 జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జులను నియమించారు. ఈ మేరకు ఆ జాబితాను శనివారం విడుదల చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జిగా మాజీ ఎమ్మెల్యే అరుణతార, మంచిర్యాల ఇన్‌చార్జిగా కె.ఓదెలు, నిర్మల్‌కు గోపిడి శ్రవంత్‌రెడ్డి, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు కోమల ఆంజనేయులు, నిజామాబాద్‌కు మాధవరం కాంతారావు, కామారెడ్డికి విక్రమ్‌రెడ్డి, కరీంనగర్‌కు బండారి శాంతికుమార్, జగిత్యాలకు గడ్డం శ్రీనివాస్, పెద్దపల్లికి రాజమౌళిగౌడ్, రాజన్న సిరిసిల్లకు గంగడి మోహన్‌రెడ్డి, సంగారెడ్డికి పెదకుల శ్రీనివాస్, మెదక్‌కు బోఖా నరసింహారెడ్డి, సిద్ధిపేటకు జె.సంగప్ప, రంగారెడ్డి అర్బన్‌కు అలె భాస్కర్, రంగారెడ్డి రూరల్‌కు వీరబెల్లి రఘునాథరావు, వికారాబాద్‌కు ఏ.సుధాకర్‌రావు, మేడ్చల్ అర్బన్‌కు సేవెళ్ల మహేందర్, మేడ్చల్ రూరల్‌కు సామ రంగారెడ్డి, నల్గొండకు ఉదయ్ ప్రతాప్, సూర్యాపేటకు డా.తూటుపల్లి రవికుమార్, యాదాద్రి భువనగిరి జిల్లాకు ఎన్.శ్రీవర్ధన్‌రెడ్డిని నియమించారు. అలాగే మహబూబ్‌నగర్ జిల్లా బిజెపి ఇన్‌చార్జిగా రంజిత్ మోహన్, వనపర్తి జిల్లాకు బొక్కా బాల్‌రెడ్డి, నాగర్‌కర్నూలు జిల్లాకు కెవిఎల్ఎన్ రెడ్డి (రాజు), జోగులాంబ గద్వాలకు బాపురెడ్డి, నారాయణ్‌పేట్‌కు మాజీ మేయర్ బండా కార్తీక్‌రెడ్డి, హన్మకొండకు డా.బూర నర్సయ్యగౌడ్, వరంగల్‌కు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు ధషమంత్‌రెడ్డి, జనగాంకు కట్టా సుధాకర్‌రెడ్డి, మహబూబాబాద్‌కు డా.జారుప్లవత్ గోపి (కళ్యాణ్ నాయక్), ములుగుకు డా.కోరాడల నరేష్, ఖమ్మంకు బద్దం మహిపాల్‌రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెంకు డా.విజయ్‌చంద్రారెడ్డి, గోల్కొండ గోషామహల్‌కు యాతిపాటి శ్రీధర్, భాగ్యనగర్ మలక్‌పేట్‌కు జె.రంగారెడ్డి, మహంకాళి సికింద్రాబాద్‌కు నదనం దివాకర్, హైదరాబాద్ సెంట్రల్‌కు వీరెల్లి చంద్రశేఖర్‌లను నియమించినట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# బిసి రిజర్వేషన్ల ప్రక్రియ సక్రమంగా లేదు

### రాష్ట్ర బిసి కమిషన్

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్ల ప్రక్రియ సక్రమంగా లేదని రాష్ట్ర బిసి కమిషన్ అభ్యంతరం వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఖరారు అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం జరిగిందని వెల్లడించింది. తక్షణం ఎన్నికలను నిలిపివేసి, రిజర్వేషన్లను సవరించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి ్మ రంగు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు కల్పించిన రిజర్వేషన్లను సమీక్షించినట్టు వెల్లడించారు. 2019లో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 22.78 శాతం రిజర్వేషన్లు లభించాయని, కానీ ప్రస్తుతం 21.39 శాతమేనని, మొత్తంగా బీసీ కోటాలో గతంతో పోల్చితే 1.39 శాతం తగ్గిందని వివరించారు. రాష్ట్ర జనాభాల బీసీలు 56.33 శాతం ఉన్నట్టు ఇటీవలి ఇంటింటి సర్వేనే తేల్చిందని, అయినా గతంలో కంటే బీసీలకు రిజర్వేషన్లు తగ్గడమేంటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

# గవర్నర్‌ను కలిసిన ట్రైనీ ఐపిఎస్‌లు

### అభినందించిన జిష్ణుదేవ్‌వర్మ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 29:** రాష్ట్ర పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 77వ ఆర్ఆర్ బ్యాచ్‌కుచెందిన ప్రొబెషనరీ ఐపీఎస్లు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రానికి కేటాయించిన నలుగురు ట్రైనీ ఐపీఎస్లు శనివారం రాజ్ భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యారు. ఈ బృందంతో పాటు పోలీస్ అకాడమీ డైరెక్టర్ జనరల్ అభిలాషా బిస్త్ ఉన్నారు. వారి నేతృత్వంలో ఐపీఎస్‌లు శిక్షణలో ఉన్నారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమాలు, ఫీల్డ్ ఎక్స్‌పోజర్ గురించి గవర్నర్‌కు తెలియజేశారు. సమావేశంలో, సేవ బాధ్యతకు అంకితమైన వృత్తిని ఎంచుకున్నందుకు ప్రొబేషనర్లను గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. రాజ్యాంగ విలువలను నిలబెట్టడంలో, ప్రజా భద్రతను నిర్ధారించడంలో ప్రజాస్వామ్యాన్ని ఐలోపేతం చేయడంలో ఇండియన్ పోలీస్ సర్వీస్ కీలక పాత్రను వారికి గవర్నర్ వివరించారు. అంకితభావంతో, విధులను నిర్వర్తిం చాలని వారిని గవర్నర్ ప్రోత్సహించారు.

# అవగాహన లేకుండా మాట్లాడకండి

### ప్రతిపక్షాల విమర్శలకు శ్రీధర్‌బాబు కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 29:** రామగుండం, పాల్వంచ, మక్తల్లలో మూడు కొత్త థర్మల్ పవర్ ప్లాంట్లను నిర్మించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను మంత్రి శ్రీధర్ బాబు ఖండించారు. గ్రిడ్ స్టెబిలిటీ కోసం థర్మల్ ప్రాజెక్టు నిర్మాణం చేస్తున్నామని ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని పారదర్శకంగా నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.

# శనగ రుచులు

తెల్లటి కాబూలీ శనగలు. గోధుమ రంగు దేశీ శనగలు వేటికవే మహా రుచి. నానబెట్టి మొలకలొచ్చాక తిన్నా, ఉడికించి గుగ్గిల్లు తిన్నా మంచి పోషకాహారం. ఇక శనగలతో చేసే వంటలైతే చేసే వంటలైతే వహ్వా అనిపిస్తాయి. వాటిల్లో మీ కోసం కొన్ని..

## ఫలాఫెల్...

కావలసినవి : శనగలు–2 కప్పులు, శనగపిండి లేదా మైదా–2 టేబుల్ స్పూన్లు, ఉల్లి తరుగు–అర కప్పు, వెల్లుల్లి తరుగు–చెంచా, ధనియాల పొడి–2 చెంచాలు, జీలకర్ర చెంచా,



మిరియాల పొడి–చెంచా, కారం–అర చెంచా, ఉప్పు–తగినంత, పచ్చిమిర్చి ముద్ద – అర చెంచా, కొత్తిమీర తరుగు – అర కప్పు,నూనె–వేయించేందుకు సరిపడా.

**తయారీ :** శనగలు కడిగి 12 గంటలు నానబెట్టాలి. వీటికి కాస్త గాలి తగలాలి కనుక మూతపెట్టకుండా శుభ్రమైన వస్త్రాన్ని కప్పాలి. ఆ నీళ్ల తీసేసి కడిగి మిక్సీ జార్‌లోకి తీయాలి. అందులో శనగ లేదా మైదాపిండి, ఉల్లి, వెల్లుల్లి తరుగు, ధనియాల పొడి, జీలకర్ర, మిరియాల పొడి,కారం, ఉప్పు, పచ్చిమిర్చి ముద్ద, కొత్తిమీర తరుగు వేసికాస్త బరకగా ఉండేలా గ్రేండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని నిమ్మకాయంత ఉండలు చేసి కాగుతున్న నూనెతో వేయించుకుంటే సరిపోతుంది. ఇవి కొబ్బరి పచ్చడితో మరింత కమ్మగా ఉంటాయి.

## హమ్మస్ తాహినీ..



కావలసినవి : ఉడికించిన శనగలు–కప్పున్నర, నువ్వులు–ముప్పావు కప్పు, ఆలివ్ నూనె–4 టేబుల్ స్పూన్లు నిమ్మరసం–2 టేబుల్ స్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు–2, ఉప్పు–తగినంత, రెడ్ పెప్పర్ ఫ్లేక్స్–అర చెంచా. కొత్తమీర తరుగు–చారెడు, సన్నగా తరిగిన ఉల్లి, టొమాటో, కీరదోస ముక్కలు–అన్నీ కలిపి అర కప్పు, పిటా బ్రెడ్–150 గ్రాములు.

**తయారీ :** ముందుగా నువ్వులను వేయించాలి. వాటికి రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనె జతచేసి రుబ్బి, తాహినీ తయారుచేసుకోవాలి. పిటా బ్రెడ్‌ను కాస్త వేడి చేయాలి. మిక్సీ జార్‌లో ఉడికించిన శనగలు, కొన్ని నీళ్లు, మిగిలిన ఆలివ్ నూనె, నిమ్మరసం, వెల్లుల్లి రెబ్బలు ఉప్పు, తాహినీ వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రామాన్ని ఒక ప్లేటులోకి తీసి రెడ్ పెప్పర్ ఫ్లేక్స్ కొత్తిమీర తరుగు ఉల్లి టొమాటో, కీరదోస ముక్కలతో గార్నిష్ చేసి. పిటా బ్రెడ్‌తో సర్వ్ చేయాలి.

## చనా పులావ్ ...

కావలసినవి : శనగలు–2 కప్పులు, బాస్మతి బియ్యం–కప్పున్నర, నూనె–2 టేబుల్ స్పూన్లు, నెయ్యి–టేబుల్ స్పూన్, ఉల్లి పాయ–1, పచ్చిమిర్చి–4, వెల్లుల్లి రెబ్బలు–4, అల్లం ముద్ద–చెంచా, దాల్చిన చెక్క–అంగుళం ముక్క, బిర్యానీ ఆకులు–2, మిరియాలు–అర చెంచా, బ్లాక్ కార్డమం–1, లవంగాలు–5, జీలకర్ర–టేబుల్ స్పూన్, ఉప్పు–తగినంత, కొత్తిమీర తరుగు–చారెడు.

**తయారీ :** శనగలు ముందు రోజు రాత్రి కడిగి నానబెట్టాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో నూనె కాగా ఉల్లి తరుగును వేయించాలి. అది కాస్త వేగాక, దాల్చినచెక్క బిర్యానీ ఆకులు, మిరియాలు,బ్లాక్ కార్డమం, లవంగాలు జీలకర్ర, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, వెల్లుల్లి రెబ్బలు, అల్లం ముద్ద వేసి రెండు నిమిషాలు వేగనివ్వాలి. అందులో 8 కప్పుల నీళ్ల శనగలు వేసి కలియతిప్పి.. సెగ పెంచాలి. నీళ్ల మరుగుతున్నప్పుడు కడిగిన బియ్యం, ఉప్పు వేసి మీడియం సెగ మీద ఉడికించాలి. దించే ముందు నెయ్యి కొత్తిమీర వేయాలి. ▫



# సహాయ కోచ్‌గా సేవలందిస్తూ..



కల్యాణి

అప్పటివరకూ గల్లీలో క్రికెట్ ఆడినా.. అందులో భవిషత్తు ఊహించుకోలేదు. కానీ, ఓ పత్రికా ప్రకటన ఆమె ప్రయాణాన్ని మలుపు తప్పింది. లేటు వయసులో సెలెక్షన్స్‌కి వెళ్లి విశాఖ జిల్లా క్రికెట్ జట్టుకి ఎంపికయ్యారు కోసన కల్యాణి. ఇప్పుడు బిసిసిఐ నుంచి ఆంధ్ర క్రికెట్‌కు లెవెల్–1 సహాయ కోచ్‌గా సేవలందిస్తున్నారు. చిన్నప్పటి నుంచీ నాకు ఆటలంటే ఇష్టం. స్కూల్ స్థాయిలో ఎన్నో ప్రైజులూ అందుకున్నా. వీధిలో అన్నయ్య, స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడటం నాకెంతో సరదా! కానీ, అందులోనే ఎదగాలని ప్రత్యేకంగా ఎప్పుడూ అనుకోలేదు. డిగ్రీ చదివేటప్పుడు.. జిల్లా మహిళా క్రికెట్ జట్టుకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు పత్రికల్లో ప్రకటన వచ్చింది. అన్నయ్య దార్ని చూపించి.. రోడ్డు మీద ఆడటం కాదు.. అక్కడ నిరూపించుకో అన్నాడు. అది 2006. అప్పటికి మహిళా క్రికెట్‌కు అంత ఆదరణ లేదు. అయినా హాజరయ్యా. బౌలర్ బంతి వేయగానే గట్టిగా కొట్టా. అది చాలా దూరం వెళ్లి కాలేజీ కిటికీని తాకింది. గ్లాసు పగిలింది. అప్పటి వరకూ ఎవరూ అలా కిటికీ అద్దాల్ని పగలగొట్టలేదన్నారు. శక్తిని ఉపయోగించి కొట్టిన ఆ బంతి దెబ్బకు విశాఖ జిల్లా జట్టులో స్థానం సంపాదించగలిగా. అదీ 19 ఏళ్ల వయసులో చాలా ఆలస్యంగా ఇందులోకి అడుగుపెట్టా. ఆ తర్వాత అనంతపురంలో జరిగిన ఇంటర్ స్టేట్ మీట్‌లో పాల్గొన్నా.

**వివాహామైనా...** అదే సమయంలో నాకు పెళ్లయ్యింది. తర్వాతా నాకు ఆడాలనే ఇష్టం ఉన్నా.. కొద్ది రోజులు క్రికెట్‌ని వదిలేయాల్సి వచ్చింది. ఆపై కొన్నాళ్లకు అండర్–19 స్టేట్ సెలెక్షన్ కోసం విశాఖ నుంచి ప్రాతినిధ్యం వహించాలని పిలుపొచ్చింది. దీంతో ప్రూవ్ చేసుకోవడానికి ఇంట్లోవాళ్లని రెండేళ్ల సమయం అడిగా. వారు ఒప్పుకోవడంతో ఆట మీద దృష్టిసారించా. ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో ఏయూ నుంచి పాల్గొన్న మొదటి మహిళా జట్టులోనూ ఉన్నా. నాకు ఫీల్డింగ్ అంటే ఇష్టం. యువరాజ్‌సింగ్, మహమ్మద్ కైఫ్‌ల ఆటను స్ఫూర్తిగా తీసుకున్నాను.



దాంతో చాలా రోజులు జట్టు సభ్యురాలిగానే మిగిలిపోయా. రాష్ట్రంలో బెస్ట్ ఫీల్డర్‌గా ఉండడంతో బ్యాటింగ్ కు అవకాశం దొరికేది కాదు. ఈ వివక్ష మీద అప్పట్లో సెలక్టర్లని ప్రశ్నించా. 2009–10 సీజన్‌లో ఆంధ్ర క్రికెట్ సీనియర్ల జట్టులో చోటు దక్కించుకున్నా. టీ 20లకూ ఎంపికయ్యా. మొదటిసారి గోవాలో జరిగిన మ్యాచ్‌కు హాజరయ్యా. అయితే, దురదృష్టవ శాత్తు ఆ ముందురోజు గాయం కావడంతో స్టాండ్‌కే పరిమితమవ్వాల్సి వచ్చింది. తర్వాత బాబు పుట్టడం, ఆపై జరిగిన రోడ్డు ప్రమాదంతో ఆటకు దూరమవ్వాల్సి వచ్చింది.

**కోచ్‌గా అవకాశం :** విమెన్ క్రికెట్ మాజీ ప్లేయర్లకు కోచ్‌గా అవకాశం ఇవ్వడంతో నేషనల్ క్రికెట్ అకాడమీ లెవెల్–1 కోచ్‌గా 2023లో ఎంపికయ్యా దానికంటే ముందు ఎసిఎ తరపున వీడీసిఎలో రెండేళ్లపాటు ఉచితంగా పిల్లలకు కోచింగ్ ఇచ్చా. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్‌లో క్రికెట్ కోర్సు చేశా. ఆ సర్టిఫికెట్, క్రీడానుభవం కోచ్‌గా అవకాశం తెచ్చింది. దీంతో బిసిసిఐ తరఫున ఎసిఎ విమెన్ క్రికెట్ కోచ్‌గా పనిచేసే అవకాశం లభించింది. ▫



# దేవుడి వాక్యం బతికిస్తుంది..



'నీ వాక్యము నన్ను బ్రదికించి యున్నది నా బాధలో ఇదే నాకు నెమ్మది కలిగించుచున్నది' (కీర్తన 119: 50), 'నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది' (కీర్తన 119:105). దేవుడి వాక్యం సజీవమైనది. దేవుడు మనతో నిత్యం తన వాక్యం ద్వారానే మాట్లాడతాడు. మనకు ఆధారం కూడా వాక్యమే. మనం ఏదీ చేసినా అదంతా దేవుడి వాక్యాను సారంగా ఉండాలి. ఎందుకంటే వాక్యమంటే దేవుడు దేవుడంటే వాక్యం. ఆదియందు వాక్యం ఉండెను.. వాక్యం దేవుడై యుండెను అని యోహాను 1:1లో సెలవిస్తున్నది. వాక్యం భవిష్యత్తుపై ఆశల్ని చిగురింప చేస్తుంది. నిరాశ, కృంగుబాటులో ఉన్నవారు బైబిల్ చదివినప్పుడు దేవుడు వారికి వాక్యం ద్వారా ఓదార్చు తాడు. అంతే కాదు, ఆ కష్టాల నుంచి బయటికి తీసుకొస్తానని వాగ్దానం చేస్తాడు. అంతే కాదు వాక్యం దేవుడికి మరింత సమీపం లోకి తీసుకొని వస్తుంది. కాబట్టి దేవుడి వాక్యాన్ని చదవడంలో నిర్లక్ష్యం ఉండ కూడదు. ప్రతిరోజూ బైబిల్ చదవాలి, ప్రార్థన చేసుకోవాలి. ఈ రెండు రైలుపట్టాల్లాంటివి.

-పి.వాణిపుష్ప

# బోలెడు లాభాలు..

పొయ్యిమీద అన్నం ఉడుకుతోంది. మూత తీయడానికి సమయానికి హోల్డర్ కానీ, బట్ట కానీ లేదు. గాజు సీసా మూత బిగుసుకు పోయింది. ప్రయత్నిస్తుంటే చేతికి జారిపోతుంది. వెల్లుల్లిపై పొట్టు తియాలి. వీటన్నింటికి వేర్వేరు పరికరాలకోసం వెతక్కండి. సలికాన్ ట్రైవెట్స్ సెట్ ఒకటి ఇంట్లో ఉంటే చాలు. ఇవి వంటింట్లో ఎన్నో



రకాలుగా ఉపయోగపడాయి. వీటిపై ఉండే డిజైన్ తేనెటీగలు పెట్టే హనీ కాంబ్‌లా ఉంటుంది. దీంతో వేడిపాత్రల్ని పట్టుకోవచ్చు. ఇవి వేడికి కరగవు. మూతలు తీయడానికి అనుకూలంగా ఉంటాయి. వెల్లుల్లి పొట్టుని వీటితో నలిపి తీయడం తేలిక. వేర్వేరు రంగుల్లో దొరుకుతాయి కాబట్టి డైనింగ్ టేబుల్‌పైన టీకప్పులు పెట్టుకొనే కోస్టర్లుగా కూడా పనికొస్తాయి. ▫

# ముఖంపై గీతలు



మేకప్ సరిగా వేసు కోకపోతే ముఖంపై గీతలు కనిపిస్తాయి. మేకప్ త్వరగానూ పోతుంది. అలా కాకుండా ఉండాలంటే ఈ చిట్కాలు పాటించమంటున్నారు నిపుణులు. ముందు నిర్జీవంగా మారిన చర్మానికి తగిన తేమ అందించి మేకప్‌కి అనువుగా మార్చుకోవాలి. ఇందుకోసం పావుకప్పు పెసరపిండిలో కాసిని పాలు పోసి ఈ మిశ్రమంతో ముఖాన్ని స్క్రబ్ చేసుకోవాలి. పావుగంటయ్యాక చల్లటి నీళ్లతో ముఖం కడిగి మాయిశ్చరైజర్ రాస్తే సరి. మృతకణాలు తొలగి చర్మం తాజాగా, ఆరోగ్యంగాకనిసిస్తుంది. మేకప్ వేస్తే నిండుగా ఉంటుంది. ముఖంపై ప్యాచులూ, గీతలూ, మచ్చలూ కనిపించకూడదంటే పౌడర్ ఆధారితకీన్స లర్లు, మ్యాటిఫైయింగ్ సౌందర్య ఉత్పత్తులకు దూరంగా ఉండండి. బదులుగా ద్రవరూపంలో ఉన్నవాటిని మాత్రమే వాడండి. కన్సీలర్, ప్రైమర్‌లని వాడేందుకు తడి స్పాంజిని వినియో గించడం వల్ల సరిగ్గా పరచుకుంటాయి. నీటి ఆధారిత మస్కారా, కాజల్ వంటివి వాడటం వల్ల అవి ఎక్కువ సేపు పాడవకుండా ఉంటాయి. ఐషాడో కోసం వీడియం కలర్స్‌నే వాడండి. అవి మీకు కొత్త లుక్‌ని తెచ్చిపెడ తాయి. ▫

# మనసు స్థిరంగా..

మనలో చాలామందికి ఒక్కరే ఉండాలంటే బోరింగ్. చేతిలో ఫోన్.. లేకుంటే ఎవరో ఒకరు తమతో మాట్లాడుతూ ఉండాలనీ, కబుర్లు చెబుతూ ఉండాలనీ అనుకుంటుంటారు. మీరూ అలానే ఆలోచిస్తు న్నారా! ఇంటిపని, ఉద్యోగం.. ఏ పనులైనా సరే పరిపూర్ణంగా చేయాలంటే ఏకాంతం, పనిపై శ్రద్ధ ఉండాలి. ఇక ఈ డిజటల్ యుగంలో మన దృష్టిని మరల్చే సాధనలే ఎక్కువ. మరి వీటన్నింటినీ జయించాలంటే మనసు స్థిరంగా ఉంచుకోవాల్సిందే. యూనివర్సిటీ ఆఫ్ అరిజోనా పరిశోధన ప్రకారం సృజనాత్మకంగా ఆలోచించేవాళ్లు ఒంటరిగా ఉన్నా బోర్‌గా ఫీలవకుండా, తమ ఆలోచనలపైనే దృష్టి పెడతారట. కొత్తగాఏం చేద్దాం అని ఆలోచిస్తుంటారు. అందుకే కొవిడ్ సమయంలో పరిస్థితులు ఎక్కువమందికి ఒత్తిడి కలిగిస్తే.. వీళ్ల మాత్రం ఏ ఇబ్బందీ లేకుండా ఉండగలిగారట. ఈ టెక్ ప్రపంచంలో మనతో మనం సమయం గడపగలిగే, ఆలోచనలపై దృష్టి పెట్టగలిగితే అనుకున్న లక్ష్యాలను తేలిగ్గా సాధించగలం. ▫



# 'అఖండ 2' రుద్ర తాండవ విన్యాసం



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా ఖీఅఖండ 2: తాండవంఖీ. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందించారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. 'అఖండ 2: తాండవం 2డీ, 3డీ రెండు ఫార్మాట్లలో డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. భారీ సంఖ్యలో అభిమానులు హాజరైన ఈ వేడుక అద్భుతంగా జరిగింది.ప్రీరిలీజ్ ఈవెంట్ లో గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం, ఈ వేడుకకు విచ్చేసిన అభిమానులందరికీ ధన్యవాదాలు. ఇన్ని కోట్ల మంది అభిమానుల ప్రేమను పొందడం పూర్వజన్మ సుకృతం. మనది జన్మజన్మల అనుబంధం. మనిషి నిత్యవసర వస్తువులనే సినిమాని కూడా ఎంచుకున్నాడు. డైరెక్టర్ బోయపాటి శ్రీను మాట్లాడుతూ... ఈ వేడుకల్లో పాల్గొన్న పెద్ద వాళ్ళందరికీ, సోదర సమానులైన నందమూరి అభిమానులకు సినీ అభిమానులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. తెలంగాణ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పోలీస్ డిపార్ట్మెంట్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు.

# స్వర్ణోత్సవానికి 'సోగ్గాడు'




నటభూషణ శోభన్ బాబు నటించిన 'సోగ్గాడు' చిత్రం అప్పట్లో బాక్సాఫీస్ కలెక్షన్లను హోరెత్తించి...అనేక రికార్డులను సొంతం చేసుకుంది. పల్లెటూరు నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం తర్వాత 'సోగ్గాడు' శోభన్ బాబు అని పిలవడం మొదలు పెట్టారు. శోభన్ బాబు, జయచిత్ర, జయసుధ నాయకానాయికలుగా కె.బాపయ్య దర్శకత్వంలో సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై డి.రామానాయుడు నిర్మించిన ఈ చిత్రం నాటి ఇంటిల్లిపాదినీ ఆకట్టుకుని అజరామరంగా నిలిచింది. 1975 డిసెంబర్ 19న విడుదలైన ఈ చిత్రం సరిగ్గా ఈ ఏడాది డిసెంబర్ 19 నాటికి 50 ఏళ్ల పూర్తిచేసుకుని స్వర్ణోత్సవం జరుపు కోనున్నది. ఈ నేపథ్యంలో సురేష్ ప్రొడక్షన్స్, అఖిల భారత శోభన్‌బాబు సేవాసమితి సంయుక్తంగా శ్రేయాస్ మీడియా సౌజన్యంతో డిసెంబర్ 19 తేదీన హైదరాబాద్‌లో స్వర్ణోత్సవాల సంబరాలను ఘనంగా నిర్వహించ నున్నాయి. ఈ సందర్భంగా స్వర్ణోత్సవ పోస్టర్‌ను హైదరాబాద్, రామానాయుడు స్టూడియోలో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు విచ్చేశారు.సురేష్ ప్రొడక్షన్స్ అధినేత డి.సురేష్ బాబు మాట్లాడుతూ, ఈ సినిమాలోని కామెడీ ట్రాక్ తనకే కాదు ప్రతీ ఒక్కరినీ అలరించిందని అన్నారు.

# తెర

## సావిత్రి 90వ జయంతి సభ



డిసెంబర్ 6న సావిత్రి 90 వ జయంతి సభ : 'మహానటి' చిత్ర దర్శక నిర్మాతలకు సత్కారం మా మాతృమూర్తి, మహానటి అయిన శ్రీమతి సావిత్రి గారి 90వ జయంతి వేడుకలను హైదరాబాద్ రవీంద్రభారతిలో డిసెంబర్ 1 నుంచి 6 వరకు 'సావిత్రి మహోత్సవ్' పేరిట నిర్వహిస్తున్నాము. ప్రముఖ కళా సంస్థ "సంగమం" ఫౌండేషన్‌తో కలిసి నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో డిసెంబర్ 1 నుంచి 5 వరకు సావిత్రి గారి సినిమాల ప్రదర్శన, పాటల పోటీలు ఉంటాయి. డిసెంబర్ 6న జరిగే సావిత్రి 90 వ జయంతి సభలో 'మహానటి' చిత్ర దర్శక నిర్మాతలైన నాగ్ అశ్విన్, ప్రియాంకాదత్, స్వప్నాదత్ లనూ, 'సావిత్రి క్లాసిక్స్' పుస్తక రచయిత సంజయ్ కిషోర్, ప్రచురణకర్త బొల్లినేని కృష్ణయ్య లనూ ప్రత్యేకంగా సత్కరిస్తున్నాము. మండలి బుద్ధప్రసాద్ గారి అధ్యక్షతన జరిగే ఈ సభకి భారత పూర్వ ఉపరాష్ట్రపతి వర్యులు శ్రీ వెంకయ్య నాయుడు గారు ముఖ్య అతిథిగా, చలన చిత్ర ప్రముఖులు "ఆత్మీయ అతిథులుగా విచ్చేయనున్నారు" అని విజయచాముండేశ్వరి తెలిపారు.

# అర్జునుడి గీతోపదేశం' శరవేగంగా షూటింగ్



రాజు వెడ్స్ రంబాయి ఫేమ్ అఖిల్ రాజ్ హీరోగా సతీష్ గోగాడ దర్శకత్వంలో ఫస్ట్ కట్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్ పై త్రిలోక్ నాథ్ కాళిశెట్టి నిర్మిస్తున్న చిత్రం టైటిల్ 'అర్జునుడి గీతోపదేశం'రాజు వెడ్స్ రంబాయి ఫేమ్ అఖిల్ రాజ్ దివిజ ప్రభాకర్, ఆదిత్య శశికుమార్, సదన్, వసంతిక మచ్చ, హీరో హీరోయిన్స్ గా రూపొందుతున్న చిత్రం అర్జునుడి గీతోపదేశం. వరలక్ష్మి శరత్ కుమార్ ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తున్నారు. సతీష్ గోగాడ ని దర్శకుడిగా పరిచయం చేస్తూ ఫస్ట్ కట్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్ పై త్రిలోక్ నాథ్ కాళిశెట్టి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. 80 షూట్ హైదరాబాద్, రాజమండ్రి, అమలాపురం పరిసర ప్రాంతాల్లో జరిగింది. ఆఖరి షెడ్యూల్ డిసెంబర్ లో మొదలవుతుందని చిత్ర నిర్మాత త్రిలోక్ నాథ్ కాళిశెట్టి తెలిపారు.

# అందరికి నచ్చుతుంది 'పతంగ్'

డిసెంబరు 25న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్రంలోని ఎమోసనల్ డ్రామా అంటూ కొనసాగే ఓ మాసివ్ పాటను చిత్ర సమర్పకుడు సురేష్‌బాబు విడుదల చేశారు. శుక్రవారం జరిగిన ఈ పాత్రికేయుల సమావేశంలో ఈ పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ కొత్తతరం అంతా కలిసి ఈ సినిమా చేశారు. ఎంతో డబ్బు ఖర్చు పెట్టి ఎంతో రిచ్‌గా చేశారు. నాని బండ్రెడ్డి మంచి క్రియేటివిటి ఉన్న పర్సన్. కెమెరా వర్క్ అన్ని బాగున్నాయి. ఈ సినిమా కోసం ఎంతో ఖర్చు పెట్టి క్లైమాక్స్‌ను షూట్ చేశారు. ఓ స్టేడియంను తీసుకుని, పతంగుల పోటీ పెట్టి ఎంతో భారీగా ఆ పతాక సన్నివేశాలు తీశారు. సినిమా తప్పకుండా అందరికి నచ్చుతుంది. తప్పకుండా ఈసినిమా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది అన్నారు. నిర్మాతల్లో ఒకరైన నాని బండ్రెడ్డి మాట్లాడుతూ సినిమాను, నన్ను నమ్మి సురేష్‌బాబు గారు ఈ సినిమాకు సమర్పకునిగా వ్యవహరి స్తున్నారు. ఆయనకు నా కృతజ్ఞతలు. నవ్యమైన కాన్సెప్ట్‌తో చేసిన ఈ సినిమా అందరికి నచ్చుతుందనే నమ్మకం ఉంది అన్నారు.సంగీత దర్శకుడు జోస్ జిమ్మి మాట్లాడుతూ సురేష్ బాబు గారి చేతుల మీదుగా సాంగ్ విడుదల కావడం ఆనందంగా ఉంది. నేను పుట్టింది కేరళలో అయినా పెరిగింది భీమవరంలో. నా పాటలు, సినిమా అందరికి నచ్చుతుం దని నమ్మకం ఉంది.అన్నారు. పూజిత్ మాట్లా డుతూ ఈ సినిమాలో ప్రతి సాంగ్ అందరిలో హుషారు తెప్పించే విధంగా ఉంటుంది. ఈ పాటలు నా మ్యూజికల్ టేస్ట్‌ను మార్చేశాయి. తప్ప కుండా ఇలాంటి ఓ బ్యూటిఫుల్ చిత్రాన్ని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నారు అన్నారు. ప్రణవ్ కౌశిక్ మాట్లాడుతూ మా చిన్న సినిమాను అందరూ సపోర్ట్ చేయాలి. సినిమాపై మంచి నమ్మకం ఉంది. అందరం కొత్త వాళ్లమే. కష్టపడి ఓ మంచి సినిమాను పెద్దగా తీశాం. సురేష్‌బాబు గారు యాడ్ అవ్వడంతో ఈ సినిమా రేంజ్ మారిపోయింది. మా సినిమాపై ఉన్న టెన్షన్ అంతా పోయింది. ఎమోస నల్ డ్రామా అనే సాంగ్ ఎంతో మాసివ్‌గా ఉంటుంది.



# 'డిస్కవర్ ఆంధ్ర' ఈవెంట్‌లో సాయిదుర్గ



ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో నవదీప్ పల్లపోలి, సాయి దుర్గ తేజ్ సారథ్యంలో శ్రీకాంత్ మన్నెపురి 'డిస్కవర్ ఆంధ్ర' డాక్యుమెంటరీని తెర'కెక్కించారు. ఈ ప్రాజెక్ట్‌ని పడాల సురేందర్ రెడ్డి, శ్రావ్య కూనం సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ .. శ్రీకాంత్ కోసం ఇక్కడకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఆంధ్రను ఇంత అద్భుతంగా చూపిస్తున్న శ్రీకాంత్ గారికి థాంక్స్. నవదీప్ మాట్లాడుతూ .. 'శ్రీకాంత్ 2014లో ఈ వైల్డ్ లైఫ్ జర్నీని ప్రారంభించారు. శ్రీకాంత్ తీసిన డాక్యుమెంటరీని నాకు చూపించారు. అదంతా ఏపీలో తీసింది అని చెప్పడంతో షాక్ అయ్యాను.. శ్రీకాంత్ మన్నెపూరి మాట్లాడుతూ ..నేను నా గ్రాడ్యుయేషన్ పూర్తయిన తరువాత వైల్డ్ లైఫ్ గురించి ఎక్కువగా రీసెర్చ్ చేశాను. ప్రతీ ఒక్కరూ ఏదో ఒక ప్లేస్ గురించి చెప్పారు. కానీ మన తెలుగు రాష్ట్రాల గురించి ఎవ్వరూ చెప్పలేదు. కానీ ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌లో వాలంటీర్‌గా చేసిన తరువాత నాకు చాలా విషయాలు తెలిశాయి. మన ఆంధ్రలోనే ఎన్నో అద్భుతాలున్నాయి.



ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో

# బ్లూ కోల్ట్స్‌కు తొలి ఓటమి

## లెబనాన్ 2-0 తేడాతో విజయం

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో లెబనాన్ భారత్‌ను 2-0 తేడాతో ఓడించి బ్లూ కోల్ట్స్‌కు తొలి ఓటమిని ఇచ్చింది.అహ్మదాబాద్‌లోని నిరీతి అరీనాలో జరిగిన గ్రూప్ డి మ్యాచ్‌లో లెబనాన్ చేతిలో ఓటమి చెందిన భారత్ ఎఎఫ్‌సి అండర్ 17 ఆసియా కప్ సౌదీ అరేబియా 2026 క్వాలిఫయర్స్‌లో తొలి ఓటమిని చవిచూసింది. ఆంటోయిన్ అస్సాఫ్ (26వ నిముషం) మరియు పాల్ మాకరోన్ (38) గోల్స్ చేయడంతో లెబనాన్ జట్టుకు అర్హత సాధించిన విజయం లభించింది. ఈ మ్యాచ్‌లో భారత్ ప్రత్యర్థిపై పరాజయం ఉన్నప్పటికీ అర్హత రేసులో సజీవంగా ఉంది. మూడు మ్యాచ్‌ల్లో నాలుగు పాయింట్లతో, బ్లూ కోల్ట్స్ ఆదివారం తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్‌లో గ్రూప్‌లో అగ్రస్థానంలో ఉన్న ఐఆర్ ఇరాన్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా పాలస్తీనాను 3-1 తేడాతో ఓడించిన ఇరాన్ ఏడు పాయింట్లతో గ్రూప్‌లో అగ్రస్థానంలో ఉంది. నాలుగు మ్యాచ్‌ల్లో ఆరు పాయింట్లతో రెండవ స్థానంలో ఉన్న లెబనాన్ పోటీ నుండి నిష్క్రమించింది. పాలస్తీనా, చైనీస్ తైపీ రెండూ నిష్క్రమించాయి. చైనీస్ తైపీపై 3-1 తేడాతో విజయం సాధించిన భారత్ ఉత్సాహంగా పోటీలోకి ప్రవేశించింది. కానీ లెబనాన్ ప్రారంభం నుండే నిరంతర ఒత్తిడిని ప్రయోగించింది 26వ నిమిషంలో ఆంథోనీ చాహిన్ బంతిని బాక్స్‌లోకి స్క్వేర్ చేయడంతో ఓపెనర్ వచ్చాడు. గున్లీబా వాంగ్ఖైరక్పామ్ ద్వారా భారత్ కొద్దిసేపు ప్రయత్నించినా లెబనీస్ గోల్ కీపర్ జాసన్ ఫినియానోస్ అడ్డుకోవడంతో ముగిసింది.



మోడీ ఇంటర్నేషనల్ ఫైనల్లోకి

# ట్రీసా-గాయత్రి జోడీ

## ఉన్నతి, తన్వి ఓటమి

**న్యూఢిల్లీ:** సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ ఫైనల్లోకి ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ ప్రవేశించారు. మహిళల డబుల్స్ విభాగంలో భారత జంట మలేషియాకు చెందిన ఓంగ్ జిన్ యీ-కార్మెన్ టింగ్ లపై వరుస గేమ్‌లలో విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. శనివారం లక్నోలో జరిగిన సూపర్ 300 టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్స్ ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ జంట వరుసగా టైటిళ్ల కోసం ముందుకు సాగడానికి 21-11, 21-15 తేడాతో విజయం సాధించింది. ట్రీసా-గాయత్రి క్రమశిక్షణా ర్యాలీలు మరియు పదునైన ప్లేస్‌మెంట్‌తో ప్రారంభ ఆటను నియంత్రించారు. 8-7 నుండి 11-7తో ప్రవేశించింది. మలేషియన్లు వరుస అనవసర తప్పిదాలతో తడబడ్డారు. రెండవ ఆట మరింత పోటీగా సాగింది. ఆట మధ్య విరామంలో భారత జట్టు 11-10తో ఆధిక్యంలో ఉంది. తరువాత 17-14తో నిర్ణయాత్మక ఆధిపత్యాన్ని సంపాదించింది. మలేషియా తప్పిదం తర్వాత ఐదు మ్యాచ్ పాయింట్లు వచ్చాయి. ఇక భారత సింగిల్స్ సెమీఫైనల్లో ముగిసింది. ఉన్నతి హుడా టర్కీకి చెందిన నెస్లిహాన్ అరిన్ చేతిలో 15-21, 10-21 తేడాతో ఓడిపోగా, మాజీ ప్రపంచ ఛాంపియన్ నోజోమి ఒకుహారాకు షాకిచ్చిన తన్వి శర్మ జపాన్‌కు చెందిన హినా అకేచి చేతిలో 17-21, 16-21 తేడాతో ఓడిపోయింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో హరిహరన్ అంశకరుణన్, ట్రీసా జోడీ 17-21, 19-21తో ఇండోనేషియాకు చెందిన డెజాన్ ఫెర్డినన్‌స్యాబెర్నాడిన్ అనిన్ద్య వర్దనా చేతిలో ఓడి నిష్క్రమించారు.

ప్రపంచ ఛాంపియన్..

# ఆర్చర్ అదితికి టైటిల్



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్ ఆర్చర్ అదితి స్వామి టైటిల్ గెలుచుకుంది. అలాగే ఈతగాడు శ్రీహరి నటరాజ్ తొమ్మిది స్వర్ణాలతో ముగించాడు. ప్రపంచ ఛాంపియన్ ఆర్చర్ అదితి గోపీచంద్ స్వామి, ఈతగాడు శ్రీహరి నటరాజ్ అందరి దృష్టిని ఆకర్షించారు, యువ ఆర్చర్ పోటీలో తన మొదటి స్వర్ణాన్ని సాధించగా, శ్రీహరి ఖేలో ఇండియా యూనివర్శిటీ గేమ్స్ రాజస్థాన్ 2025 పోటీల ఐదవ రోజు తన తొమ్మిదో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇక ఆర్చరీ రేంజ్‌లో జరిగిన కాంపౌండ్ మహిళల వ్యక్తిగత ఈవెంట్‌లో శివాజీ విశ్వవిద్యాలయ ఆర్చర్ స్వర్ణం సాధించడంతో, ఖేలో ఇండియా పోటీలలో అదితి తన అజేయ పరుగును కొనసాగించింది. తాను పాల్గొన్న అన్ని ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లోనూ బంగారు పతకాలు సాధించిన 19 ఏళ్ల అదితి, మహిళల కాంపౌండ్ వ్యక్తిగత ఈవెంట్‌లో స్వర్ణం సాధిం చడం ద్వారా ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌లో అద్భుతమైన అరంగేట్రం చేసింది. వ్యక్తిగత ఫైనల్‌లో, అదితి 147-143 తేడాతో లవ్లీప్రొఫెషనల్ వర్సిటీకిచెందిన తనిపర్తి చికితను ఓడించి పోడియంను అగ్రస్థానంలో నిలిపింది.ఎస్ ఎంఎస్ స్విమ్మింగ్ పూల్‌లో చివరి రోజు ఒలింపియన్ శ్రీహరి స్టార్‌గా నిలిచాడు, 100 మీటర్ల ఫ్రీస్టైల్‌లో 52.30 సెకన్లు మరియు 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ (26.53 సెకన్లు) తో స్వర్ణం గెలుచుకున్నాడు, తరువాత 400 మీటర్ల మెడ్లీ మిక్స్‌డ్ రిలేలో తన సహచరులతో కలిసి తొమ్మిది స్వర్ణాలు, 2 రజత పతకాలతో క్రీడలను ముగించాడు.






# నేడు సౌతాఫ్రికాతో భారత్ వన్డే

## ప్రతీకారం తీర్చుకునేనా?

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్ట్ సిరీస్ ఓటమి తర్వాత, ఈ నెల 30 నుండి నుండి ప్రారంభమయ్యేవన్డే (ఒడిఐ) సిరీస్‌లో ప్రతీకారం తీర్చుకోవడానికి టీం ఇండియా ఇప్పుడు సిద్ధమైంది. పాతిక సంవత్సరాల తర్వాత భారత్‌లోటెస్ట్ సిరీస్‌ను గెలుచుకున్న దక్షిణాఫ్రికా ఈ వన్డే లో కూడా తన ఆధిపత్యాన్ని కొనసాగించాలని ఎదురుచూస్తోంది. ఇప్పటికే దక్షిణాఫ్రికాతో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో టీమిండియా దారుణమైన ఓటమిని చవిచూసింది. కోల్‌కతాలో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా భారత జట్టును 30 పరుగుల తేడాతో ఓడించింది. ఇప్పుడు గౌహతిలో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌ను కూడా దక్షిణాఫ్రికా గెలుచుకుంది. దీంతో భారత గడ్డపై టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించిన దక్షిణాఫ్రికా జట్టు ఇప్పుడువన్డే సిరీస్‌పై దృష్టిసారించింది. ఇదిలా ఉండగా, స్వదేశంలో టెస్ట్ సిరీస్‌ను కోల్పోయిన టీంఇండియా వన్డే సిరీస్‌ను గెలుచుకుని టెస్ట్ సిరీస్ ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తోంది. ఈ జట్టుకు కెఎల్ రాహుల్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు, రిషబ్ పంత్ వికెట్‌కీపర్‌గా చేరతాడు. సీనియర్ స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, యువ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, తిలక్ వర్మలతో కలిసి తిరిగి జట్టులోకి వస్తున్నారు. ఆల్ రౌండర్లు వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా కూడా ఉన్నారు, కుల్దీప్ యాదవ్ స్పిన్ దాడికి నాయకత్వం వహిస్తాడు. ఫాస్ట్ బౌలర్లు అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా పేస్ బౌలర్లను జోడించగా, ధ్రువ్ జురెల్ బ్యాకప్ వికెట్ కీపర్‌గా ఉన్నారు. ఇక ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఈ నెల 30 నుంచి ప్రారంభమవుతుంది. ఇప్పటివరకు భారత్, దక్షిణాఫ్రికా మధ్య 94 వన్డేలు జరిగాయి. వీటిలో టీం ఇండియా 40 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా, దక్షిణాఫ్రికా 51 వన్డేల్లో విజయం సాధించింది. మిగిలిన మూడు మ్యాచ్‌లు ఫలితం లేకుండా ముగిశాయి. ఇక తాజాగా సౌతాఫ్రికా, భారత్ మధ్య జరిగే మొదటి వన్డే ఈ నె 30న రాంచీ లోనూ, రెండవ వన్డే డిసెంబరు 3న రాయ్‌పూర్ లోనూ, మూడో వన్డే డిసెంబరు 6న విశాఖపట్నంలో జరగనున్నాయి.

సుల్తాన్ అజ్లాన్ షా కప్..

# ఫైనల్‌కు భారత్

## 14-3తో కెనడా చిత్తు

**న్యూఢిల్లీ:** సుల్తాన్ అజ్లాన్ షా కప్ ఫైనల్‌కు చేరుకుని కెనడాను 14-3 తేడాతో భారత్ ఓడించింది. కెనడాపై ఆధిపత్య దూకుడు ప్రదర్శన ఇచ్చిన భారత్‌పూల్‌లో అగ్రస్థానంలో నిలిచింది. శనివారం ఇపోలో కెనడాపై ఘన విజయం సాధించి భారత పురుషుల హాకీ జట్టు ఫైనల్‌కు చేరుకుంది. ఈ ఫలితంతో భారత్ పూల్ స్టాండింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. ఆట ప్రారంభం నుంచి 4 నిమిషంలోనే నీలకంఠ శర్మ ద్వారా భారత్ గోల్ చేయగా, 6 నిమిషాల తర్వాత రాజిందర్ సింగ్ ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. 11వ నిమిషంలో బ్రెండన్ గురాలియుక్ పెనాల్టీ కార్నర్ ద్వారా కెనడా గోల్ చేసింది. భారత్ జుగ్‌రాజ్ సింగ్, అమిత్ రోహిదాస్ వరుసగా గోల్స్ చేసి మొదటి క్వార్టర్‌ను 4-1 ఆధిక్యంతో ముగించారు. 24వ నిమిషంలో రాజిందర్ తన రెండవ గోల్‌ను జోడించాడు. ఆ తర్వాత దిల్‌ప్రీత్ సింగ్, జుగ్‌రాజ్ గోల్స్ చేశారు. వారు హాఫ్ టైం ముందు ఆధిక్యాన్ని 7-1కి పెంచారు. కెనడా వ్యూహాత్మక సర్దుబాట్లు చేసుకుని (35) పెనాల్టీ స్ట్రోక్‌ను అందుకుంది. దానిని మాథ్యూ సర్మెంటో గోల్‌గా మార్చాడు. జుగ్‌రాజ్ (39) తన హ్యాట్రిక్‌ను పూర్తి చేశాడు. సెల్వం కార్తీ నాలుగు నిమిషాల తర్వాత మరో గోల్ జోడించి ఆధిక్యాన్ని 9-2కి పెంచాడు. చివరి క్వార్టర్‌లో వరుసగా గోల్స్ వచ్చాయి. 46వనిమిషంలో రోహిదాస్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చగా, ఆ తర్వాత జుగ్‌రాజ్ తన నాలుగో స్ట్రోక్‌ను గోల్‌గా మార్చాడు. భారతదేశం మ్యా చ్‌ను అద్భుతంగా ముగించింది. 56వ నిమిషంలో సంజయ్ పెనాల్టీ స్ట్రోక్‌ను గోల్‌గా మార్చగా, చివరి క్షణాల్లో అభిషేక్ రెండు గోల్స్ చేసి సమగ్ర విజయాన్ని నమోదు చేశాడు.

# నింగిని తాకుతున్న పసిడి వెండి ధరలు



**ముంబయి, నవంబరు 29:** బంగారం, వెండి ధరలు పగ్గాలు లేకుండా పెరిగిపోతున్నాయి. ఈరోజు పసిడి, వెండి ధరలు ఊహించని రీతిలో పెరిగిపోయి ఆల్‌టైమ్ గరిష్ఠాలకు చేరువయ్యాయి. ఈ ధరల పెరుగుదలతో సామాన్యులకు బంగారం, వెండి మరింత భారంగా మారనుంది. అమెరికా సెంట్రల్ బ్యాంకు ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లు సవరిస్తుందన్న అంచనాలు పెరగడంతో ఆ ప్రభావం పసిడి, వెండి మార్కెట్లపై భారీ స్థాయిలో చూపించింది. హైదరాబాద్ మార్కెట్‌లో ఈ ఉదయం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,360 పెరిగింది. దీంతో దాని ధర రూ.1,29,820కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.1,250 పెరిగి, దాని తుది ధర రూ.1,19,000గా నమోదైంది. బంగారం ధరలను మించి వెండి ధర కొనుగోలుదారులను ఆందోళనకు గురిచేస్తోంది. హైదరాబాద్‌లో కిలో వెండిపై ఒక్కరోజే ఏకంగా రూ.9,000 పెరిగింది. ఈ భారీ పెరుగుదలతో కిలో వెండి ధర రూ.1.92 లక్షలకు చేరింది. ప్రస్తుత ధరల సరళిని బట్టి చూస్తే, త్వరలోనే కిలో వెండి ధర రూ.2 లక్షల మార్కును కూడా దాటే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. పండుగలు, శుభకార్యాలకు కొనుగోళ్లు చేయాలనుకునే మధ్యతరగతి వర్గాల్లో ఈ పరిణామం ఆందోళన కలిగిస్తోంది. గడిచిన వారం రోజుల్లో 24 క్యారట్స్ 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.1324 పెరిగింది. దాంతో శనివారం 10 గ్రాముల 24 క్యారట్ బంగారం రేటు రూ.1,30లక్షలకి చేరింది. సోమవారం మార్కెట్ ముగిసే సమయానికి రూ.1,25,342 గా ఉన్న బంగారం ధర, శనివారం మార్కెట్ ముగిసే సమయానికి రూ.1,26,666కి పెరిగింది. ది ఇండియా బులియన్ అండ్ జ్యుయెలర్స్ అసోషియేషన్ నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వచ్చే నెల జరిగే సమావేశంలో వడ్డీ రేట్లలో కోత విధించనుందనే అంచనాల నేపథ్యంలో బంగారం ధరలు బాగా పెరుగుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. డిసెంబర్ ద్రవ్యపరపతి సమీక్షలో అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లలో 350 నుంచి 375 బేసిస్ పాయింట్ల కోత విధించనున్నట్లు తెలిపింది.

కమ్యూనికేషన్‌యాప్స్‌కు ఇక సిమ్‌బైండింగ్

# తప్పనిసరి!


**న్యూఢిల్లీ, నవంబరు 29:** వాట్సాప్; టెలిగ్రామ్, అరట్టై వంటి కమ్యూనికేషన్‌యాప్‌లు వినియోగించాలంటే ఆఫోన్‌లో ఉన్న సిమ్ తప్పనిసరి అని కేంద్రం కీలక ఆదేశాలు జారీచేసింది. సిమ్ బైండింగ్ తప్పనిసరి అని వెల్లడించింది. డాట్ సూచనల ప్రకారం టెలికమ్యూనికేషన్ సైబర్‌సెక్యూరిటీ సవరణ నిబంధనలు, 2025లో భాగంగాయాప్ ఆధారిత కమ్యూనికేషన్ సేవలు అందించే యాప్ సర్వీసులు తాజాగా విడుదలచేసిన డాట్ ఆదేశాలు పాటించాలనిసూచించింది. 90 రోజుల్లోపు ఈ నిబంధనలు అమలుచేయాలని వెల్లడించింది. కమ్యూనికేషన్ యాప్స్‌ను టెలికమ్యూనికేషన్ ఐడెంటిఫైయర్ యూజర్ ఎంటిటీస్ (టిఐయుఇస్)గా చెపుతుంటారు. యూజర్ ఏ సిమ్‌తో అయితే ఖాతా రిజిస్టరుచేసారో, ఆ సిమ్ మాత్రమే ఆఫోన్‌లో ఉంటేనే యాప్‌పనిచేస్తుంది. సిమ్ తీసేసేనత లేదా ఫోన్ మార్చితే యాప్ ఆటోమేటిక్‌గా లాగౌట్ అవుతుంది. ఒకవేళయూజర్ వెబ్‌బ్రౌజర్‌లో ఈ సేవలు ఉపయోగిస్తే ఈ ప్లాట్‌ఫామ్ ప్రతి ఆరుగంటలకు లాగౌట్ కావాలి. మళ్లీసేవలు పొందాలంటేక్యూఆర్ కోడ్‌ద్వారా లాగిన్ కావాలిస ఉంటుంది. కమ్యూనికేషన్స్ యాప్స్ దుర్వినియోగం కాకుండా నిత్యం సిమ్‌కార్డుతో అనుసంధానం అయ్యేలా అమలుచేయడమే ఈ నిబంధన లక్ష్యమని డాట్ వెల్లడించింది. ఇప్పటివరకూ యాప్ ఇన్‌స్టలేషన్‌లోనే సిమ్‌కార్డు ధృవీకరిస్తున్నారు. ఆ డివైజ్‌నుంచి సిమ్‌కార్డు తీసివేసినా,డీయాక్టివేట్‌చేసినా సేవలు కొనసాగుతున్నాయి. ఇతరదేశాల్లో ఉండే సైబర్‌నేరగాళ్లు ఈ యాప్స్ వినియోగించడం సాధ్యం అవుతోంది. సిమ్‌బైండింగ్ నబంధనలవల్ల మోసపూరిత లావాదేవీలు తగ్గుతాయని సైబర్ నిపుణులు చెపుతున్నారు. వీటిని వాట్సాప్, టెలిగ్రామ్‌వంటిసంస్థలు ఎలా అమలుచేస్తాయో చూడాలి.

ఒకటోతేదీ నుంచి అమలులోకి వస్తున్న

# కొత్త నిబంధనలు..





**న్యూఢిల్లీ, నవంబరు 29:** ప్రతినెలా ముగుస్తుందనేసరికి ప్రభుత్వపరంగా వచ్చేమార్పులు దర్శనమిస్తాయి. నవంబరు నెలాఖరుతో అనేక ముఖ్యమైన పనులకు గడువులు కూడా సమీపిస్తున్నాయి. 30వ తేదీ లోపే వాటినిపూర్తి చేయడం చాలా ముఖ్యం. కొత్త నెల ప్రారంభం కాగానే నియమ నిబంధనలు మారుతూ ఉంటాయి. డిసెంబర్ 1 నుంచి అమలులోకి వచ్చే ఆర్థిక నిబంధనల ప్రధాన మార్పులు కూడా ఉన్నాయి. నేషనల్ పెన్షన్ సిస్టమ్ నుంచి యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్(యుపిఎస్)లోకి మారేందుకు గడువు ఆదివారంతోముగియనుంది. ఈ గడువును మొదట సెప్టెంబర్ 30గా నిర్ణయించారు. కానీ తరువాత నవంబర్ 30 వరకు పొడిగించారు. గడువు తేదీలోపే ఏ స్కీమ్‌లో చేరాలనుకుంటున్నామో అప్లయ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇంకో ఒక రోజే గడువు ఉంది. జాతీయ పెన్షన్ వ్యవస్థ నుండి మారాలనుకునే వారు సీఆర్‌ఏ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు పూర్తి చేయాలి. లేదా గడువుకు ముందే సంబంధిత నోడల్ అధికారులకు అవసరమైన పత్రాలను సమర్పించాలి. పెన్షనర్లందరూ ఈనెల 30వ తేదీలోపు తమ వార్షిక లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలి. పెన్షనర్ బతికే ఉన్నారో లేదో ప్రభుత్వం ధృవీకరించుకునేందుకు ఈ సర్టిఫికేట్ వీలు కల్పిస్తుంది. చాలా మంది ఇప్పుడు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ఉపయోగిస్తున్నారు. దీనిని బ్యాంకులు, పోస్టాఫీసుల ద్వారా కూడా సమర్పించవచ్చు. సకాలంలో ధృవీకరణ పత్రం సమర్పించకపోతే మళ్లీ సర్టిఫికేట్ సమర్పించే వరకు పెన్షన్ నిలిచిపోతుంది. నవంబర్ 30 తేదీ నాటికి పన్ను చెల్లింపుదారులు టీడీఎస్ వివరాలను దాఖలు చేయాలి. ఇందులో అక్టోబర్‌లో చేసినఐటీఆర్ స్టేట్‌మెంట్‌లు,సెక్షన్ 194ఐఎ, సెక్షన్ 194ఐబి, సెక్షన్ 194ఎం, సెక్షన్ 194ఎస్‌వంటివి ఇందులో ఉన్నాయి. సెక్షన్ 92ఇ కింద ట్రాన్స్‌ఫర్ ధరల రిపోర్టులను దాఖలు చేయాల్సిన కంపెనీలు కూడా నవంబర్ 30వ తేదీ నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలి. నవంబర్ 30వ తేదీ నాటికి ఫారమ్ 3దినితితిను సమర్పించాలి. ఈ గడువులను దాటితే ఆదాయపు పన్ను శాఖ నుండి జరిమానాలు లేదానోటీసులు రావచ్చు.ఇక వచ్చేనెలలో చమురు కంపెనీలు కొత్త ఎల్పీజీ సిలిండర్ ధరలను విడుదల చేస్తాయి. ఇంటర్నేషనల్ మార్కెట్ డాలర్ రేట్ల ఆధారంగా ధరలు నెలవారీగా సవరిస్తారు. గత ఏడాదిలో కమర్షియల్ సిలిండర్ ధరలు కొద్దిగా తగ్గాయి. డిసెంబర్ 1న దేశీయ గ్యాస్ చౌకగా మారుతుందా లేదా ఖరీదైనదిగా మారుతుందా అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రతి నెలా మొదటి తేదీన ఎటిఎఫ్ (ఏవియేషన్ టర్బైన్ ఇంధనం) ధర కూడా సవరిస్తుంటుంది. అలానే వచ్చే నెలలో కూడా ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలు మారుతాయి. ఈ ఇంధన ధరల పెంపు లేదా తగ్గింపు విమానయాన సంస్థల ఖర్చులపై ప్రభావితం చేస్తుంది. దాంతో విమాన ఛార్జీలు పెరగవచ్చు లేదా తగ్గవచ్చు. ఇది చౌకగా మారితే ప్రయాణికులకు కొంత ఉపశమనం లభించవచ్చు.




# మీషో సహా మార్కెట్లకు వస్తున్న 11 ఐపిఒలు!

**న్యూఢిల్లీ,నవంబరు 29:** ప్రైమరీ మార్కెట్‌లో డిసెంబరు తొలి వారంలోనే భారీ సంఖ్యలో ఐపిఒలు సందడిచేయనున్నాయి. మీషో, ఎక్వాస్, విద్యావైర్స్ వంటి మూడు మెయిన్‌బోర్డు ఊపిఒలుతోపాటు మొత్తం 11 కంపెనీలు ఇష్యూకు వస్తున్నాయి. వీటిలో మీషో అత్యధికంగా రూ.5421 కోట్లు సమీకరించనున్నది. ఇవికాకుండా ఎస్‌ఎంఇ కేటగిరీలో ఆరుసంస్థలు లిస్టింగ్‌కు రానున్నాయి. మీషో ఐపిఒ ప్రముఖ ఈకామర్స్‌సంస్థ మీషో పబ్లిక్ ఇష్యూ వచ్చేనెల 3న ప్రారంభం అయి ఐదున ముగిస్తారు. 12న షేర్లు లిస్ట్ అవుతాయి. ధరలను రూ.105 నుంచి 111 గా నిర్ణయించింది. ఒక్కోలాట్‌సైజ్ 135 షేర్లు. ఐపిఒలో భాగంగా రూ.4250 కోట్లు విలువైన షేర్లు కంపెనీ తాజా ఇష్యూతో జారీచేస్తుంటే రూ.1171 కోట్లు విలువైన 10.55 కోట్లషేర్లు ఆఫర్‌ఫర్‌సేల్‌లో విక్రయిస్తారు. ఏక్వస్ ఐపిఒలో తొలి ఆఫర్ మూడున ప్రారంభించి ఐదున ముగుస్తుంది. ఐపిఒలో రూ.670 కోట్ల విలువైన తాజా షేర్లు, ఆఫర్‌ఫర్‌సేల్‌లో 2.03 కోట్లషేర్లను విక్రయిస్తుంది. ధరల శ్రేణి రూ.118 నుంచి రూ.124వరకూ ప్రకటించింది. విద్యావైర్స్ సంస్థ రూ.300 కోట్లు సమీకరిస్తోంది. వచ్చేనెల మూడునుంచి ప్రారంభం అయి ఐదుతో ముగుస్తుంద.ఇ ధరలు రూ.48నుంచి 52గా నిర్ణయించారు. రిటైల్ ఇన్వెస్టర్లకు లాట్‌సైజు 288గా నిర్ణయించారు. ఇక ఎస్‌ఎంఇ కేటగిరీలో ఆస్ట్రాన్ మల్టీగ్రెయిన్, ఇన్‌విక్టా డయోగ్నోస్టిక్స్, స్పెబ్ అడ్హెసివ్; క్లియర్ సెక్యూర్డ్ సర్వీసెస్; రావెల్‌కేర్, హెల్లోజీ హాలిడేస్, నియోకెమ్ బయో సొల్యూషన్స్, లగ్జరీ టైమ్స్‌సంస్థలు ఐపిఒలతో మార్కెట్లను ముంచెత్తుతున్నాయి. ఐపిఒల్లో కొనుగోళ్లు ఒకటిన ప్రారంభించి మూడున ముగించనున్నారు. ఇదే కేటగిరీలో ఎస్‌ఎస్‌ఎండి ఆగ్రోటెక్ రెండోతేదీ, మదర్ న్యూట్రిఫుడ్స్, కెకెసిల్క్ మిల్స్ మూడోతేదీ, ఎగ్జాటో టెక్నాలజీస్, లాజిసియల్‌సొల్యూషన్స్,పర్పుల్‌వేవ్ ఇన్ఫోకామ్ వచ్చేనెల ఐదు తేదీల్లో పబ్లిక్ ఇష్యూలు వస్తున్నాయి. బిఎస్‌ఇ, ఎస్‌ఎంఇ ఎక్చేంజిలో వచ్చేవారి లిస్ట్ అవుతాయి.




# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుపై ఆర్బీఐ రూ.91 లక్షల జరిమానా

**ముంబయి, నవంబరు 29:** దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) తీవ్రస్థాయిలో చర్యలు తీసుకుంది. ఏకంగా రూ. 91 లక్షల జరిమానా విధించింది. బ్యాంకులో అనేక నియంత్రణ, చట్టబద్ధమైన నియమాల ఉల్లంఘన కారణంగా ఆర్బీఐ ఈ జరిమానా విధించింది. నో యువర్ కస్టమర్ (కెవైసి), అడ్వాన్సులపై వడ్డీ రేటు, అవుట్‌సోర్సింగ్ మార్గదర్శకాల వంటి ముఖ్యమైన ప్రక్రియలలో లోపాలు గుర్తించినట్లు ఆర్బీఐ చెబుతోంది. వడ్డీ రేటు మార్గదర్శకాలను పాటించడంలో బ్యాంక్ విఫలమైనందుకు, ఆర్థిక సేవల అవుట్‌సోర్సింగ్‌లో రిస్క్ మేనేజ్‌మెంట్ నియమాలు, కెవైసి సమ్మతి కోసం ఈ జరిమానా విధించినట్లు ఆర్బీఐ తెలిపింది. ఈ జరిమానా తన కస్టమర్ సేవలపై ప్రభావం చూపదని బ్యాంక్ పేర్కొంది. ఆర్బీఐ ప్రకారం, చాలా సందర్భాలలో బ్యాంకులో కెవైసి పనిని అవుట్‌సోర్స్ చేశారు. నిబంధనల ప్రకారం కెవైసివంటి సున్నితమైన, కీలకమైన పనులకు బ్యాంకు అంతిమ బాధ్యతను కలిగి ఉంటుంది. కానీ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ దానిని బయటి ఏజెంట్లకు అవుట్‌సోర్స్ చేసింది. ఆర్బీఐ చట్టబద్ధమైన పర్యవేక్షణ మూల్యాంకన తనిఖీ తర్వాత తీసుంది. అంతేకాకుండా,ఆర్బీఐ దర్యాప్తులో బ్యాంక్ ఒకే రుణ వర్గంలో బహుళ ప్రమాణాలను వర్తింపజేసిందని, ఇది నియంత్రణ మార్గదర్శకాలను ఉల్లంఘించిందని వెల్లడైంది. వారాంతంలో హెచ్‌డిఎఫ్‌షి బ్యాంక్ షేర్లు 0.28శాతం తగ్గి 1,006.70 వద్ద ముగిశాయి. గత సంవత్సరంలో, ఈ స్టాక్ 12.28శాతం లాభపడింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.